జి.వి.రెడ్డి అండ్ కో (రిజి)
H.O. గోపాలపురం.. తూ.గో. జిల్లా.
బొంగ్లి వగైరా దీర్ఘచర్మవ్యాధులకు ★ ప్రత్యేక చికిత్స ★
250 శాస్త్రీయ ఆయుర్వేద ఔషధములు లభించును
కేటలాగు - సలహాలకు నేడే వ్రాయండి
మెయిన్ రోడ్. హనుమకొండ.

ఆంధ్రపత్రిక

కంచి
ధర్మవరం
బెంగుళూరు
బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మి జనరల్ స్టోర్స్ గవర్నరుపేట విజయవాడ.

Regd No. M 5745 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 164

ఆదివారం 15-9-1963 ★★★ THE ANDHRA PATRIKA (WEEKLY EDITION) MADRAS 10 పుటలు 13 నయాపైసలు

ఈసారి కాంగ్రెస్ అధ్యక్షపదవికి శ్రీకామరాజ్?

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి పేరు సూచిస్తున్నట్లు అభిజ్ఞవర్గాల ప్రకటన

పొదుపు డిపాజిట్లు

పథకం రద్దుకావాలని అభ్యర్థన

విజయవాడ, సెప్టెంబర్ 14: కమ్యూనిస్టు పార్టీకి అనుబంధమైన స్థానిక ట్రేడ్ యూనియన్ల వారు విశాఖపట్నం ధరలకు, పన్నుల విధింపుకు, నిర్బంధ పొదుపు పథకానికి నిరసనగా నిన్న సాయంత్రం యిక్కడ బ్రహ్మాండమైన వూరేగింపు జరిపారు. నిర్బంధ డిపాజిట్ పథకాన్ని ఉపసంహరించుకోవాలి, పన్నులను తగ్గించాలి, భూమిశిస్తును తగ్గించాలి. అవసరవస్తువుల ధరలను తగ్గించాలి అని నినాదాలు చేస్తూ, ఈ నినాదాలు వ్రాయబడిన అట్టలతో పట్టణములోని ప్రధాన వీధులగుండా వూరేగింపు జరిపారు. రాత్రి అప్పారీ పార్కువద్ద బహిరంగసభ జరిగినది. ప్రజలు ముఖ్యంగా తక్కువ ఆదాయవర్గంవారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వక్తలు వివరించారు. పన్నులను తగ్గించవలసిందిగాను, నిర్బంధ డిపాజిట్ పథకంను పూర్తిగా ఉపసంహరించుకోవాలసిందిగాను ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

లారీతో బస్సు ఢీ

గుంటూరు, సెప్టెంబరు 14: ఇటీవల గుంటూరుమండలంలోని గోళుకుపేట ఆర్. టి. బస్సు సర్వీసు నరసాయపాలెం సమీపంలో ఒక లారీతో ఢీకొన్న వరిలంగా బస్సుడ్రైవరు వెంటనే మరణించాడు. బస్సు ప్రయాణికులలో ఇద్దరికి కొంచెం దెబ్బలు తగిలాయి. తాలూకా పోలీసు ఇన్స్పెక్టరు శ్రీ కె. వెంకటేశ్వరరావు దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి.)

పాటిల్ మొరార్జీలపేర్లు కూడా ఆలోచనలో ఉన్నట్లు వార్త

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:

కాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీ కామరాజ్ వుండాలని, అప్పుడే కాంగ్రెస్ పునరుజ్జీవనానికి ఆయన వేసిన పథకం సుష్టుగా అమలుజరుగుతుందని, దేశీయాంగ మంత్రిపదవికి రాజీనామా ఇచ్చిన శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఈ సూచన చేస్తున్నారని అఖిలభారత కాంగ్రెస్ సంఘానికి సన్నిహితులైనవారు చెబుతున్నారు.

శ్రీ కామరాజ్ పేరును కాంగ్రెస్ అధ్యక్షపదవికి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి సూచిస్తున్నట్లు చెప్పబడుతున్నందువల్ల ఈ సూచనకు ఇక్కడి రాజకీయవర్గాలవారు అత్యధికమైన ప్రాధాన్యాన్ని ఇస్తున్నారు.

ఇందుచేతనే గాక ఇప్పుడు అతిముఖ్యమైన పదవికి శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ మొరార్జీ దేశాయ్‌లుగూడా పోటీచెయ్యాలన్న దృష్టిలో వున్నట్లు, అందువల్ల ఇంతవరకు కాంగ్రెస్ అధ్యక్షపదవికి దాదాపు ఆరితా భాయం అనుకున్న శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఈసూచన అత్యంత ప్రాముఖ్యాన్ని గడించుకోవడమేగాక, కాంగ్రెస్‌వర్గాలలో జరాన్ని పంపాడుచుకోగలదని కూడా అభిజ్ఞులు భావిస్తున్నారు.

గాడ్గిల్ కొత్తపథకం

ఇది ఇట్లా వుండగా కాంగ్రెస్‌సంస్థ పునరుద్ధరణకు శ్రీ ఎస్. వి. గాడ్గిల్ ఇంకో పథకాన్ని తయారుచేసి, దానిని ప్రధానమంత్రికి, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యకు అందజేశారని, ఆ ఇద్దరు నాయకులకు శ్రీ గాడ్గిల్ పథకం బాగా నచ్చిందని తెలియవస్తున్నది.

శ్రీ గాడ్గిల్ పథకం ప్రకారం సర్వ కాంగ్రెస్ సంఘాలు ప్రజలు చెప్పుకునే కష్టనిష్ఠురాలను అన్నింటిని ఓదార్చు చెయ్యాలి. ముఖ్యంగా సామాన్య జనము, రైతులు, కార్మికులు, మధ్య తరగతి ప్రజలు, ఇంకా ఇతర వర్గాలవారు చెప్పుకునే ఫిర్యాదులను—ఈ కాంగ్రెస్ సంఘాలు పరిశీలించి, వానిలో యదార్థమైనవాటిని తేల్చి, జిల్లా అధికారులనుండి, అని నిర్దుష్టాటు చేయబడేట్లు చేస్తూవుండాలి.

ఏ సందర్భంలోనైనా రోడ్డులకు పోవలసిన అవసరంవస్తే, అందుకు అవసరమైన సహాయాన్ని ప్రజలకు కాంగ్రెస్ సమకూర్చాలి. మంత్రులలో సంబంధంవున్న పనులైతే, కాంగ్రెస్ సంఘాలు మంత్రులకు వ్రాయుడమో, లేక, రష్ట్రీ కాంగ్రెస్‌సంఘాలకు నివేదించి వారిచేత వ్రాయించడమో చెయ్యాలి.

ప్రజలయొక్క కష్టనిష్ఠురాలను లాలగించేందుకు ఇతరపార్టీలు ఉద్యమాలను ప్రారంభించినట్లయితే, కాంగ్రెస్ సంఘాలు ఆ ఉద్యమాలకు దూరంగా ఉండరాదని కాంగ్రెస్‌వారు గూడా ఆ ఉద్యమాలలో చేరి పని చెయ్యాలని, ఆ ఉద్యమాలు ఏ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రారంభం అయినాయో, ఆ సమస్యలను జాగ్రత్తగా అర్థంచేసుకొని, ఆ ఉద్యమాలు నిర్మాణాత్మకమైన మార్గాలలో నడుపబడేట్లు చూడాలని, ఆ ఉద్యమాలను ఆ సమస్యలు బుజువుగా, సమరసంగా పరిష్కారం కాగల మార్గాలను అనుసరించాలని గూడా ఈ పథకంలో శ్రీ ఎస్. వి. గాడ్గిల్ సూచించినట్లు తెలుస్తున్నది.

రైల్వేశాఖ ఖర్చులలో తీవ్రమయినలోపాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13: రైల్వేలకు 1951–58 మధ్య కాలంలో కలపవస్తువులు చేయడంలో జరిగిన తీవ్రమయిన అవకతవకలపై ఒకటి పబ్లిక్ అకౌంట్స్ కమిటీ 13 వ రిపోర్టులో బయటపడింది. ఈ నివేదికను లోక్‌సభకు నేడు ఛైయిర్మన్ శ్రీ మహావీర్‌త్యాగి సమర్పించారు.

కలప సప్లయి చేసిన సంస్థకు రు. 27 లక్షల 4 వేల అనవసరంగా చెల్లించడం జరిగిందని, లోగ్ రైల్వే రసీదులు ఆధారంగాను, తనిఖీచేయబడని కలప పంపబడడంవల్లను, ఈ చెల్లింపు జరిగిందని తెలిసింది. సప్లయిలను కనుగొని, ప్రత్యేక పోలీసువ్యవస్థకు నివేదించడానికి డైరెక్టరు—జనరల్‌కు మూడేండ్లు పట్టడం పట్ల కమిటీ అందోళన వెల్లడించింది. కనుగొలు సంస్థ జాగ్రత్తగాను, త్వరలోను, లావాదేవీలను పట్టిల్లోని అక్రమాలను కనుపెట్టేట్లు ప్రభుత్వం కట్టుపహించాలని విచారిక సూచించింది.

అవకతవకలు చాలా వున్నందున, సప్లయిలు పెద్ద మొత్తంలో వున్నకొద్దీ, రైల్వేపాలకవర్గానికి, కొనుగోలు సంస్థకు బాధ్యతలు బాధ్యతలు వేరుగా నిర్వహించే నిమిత్తం ఉన్నతాధికారులచే సంయుక్త దర్యాప్తు జరిపించాలని కోరికది.

రైల్వేలకు, కంట్రాక్టర్లకు వచ్చిన తగవులలో చాలాభాగం మధ్యవర్తులు కంట్రాక్టర్లకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం మూలాన రైల్వేలకు నమర్థతతో వివరించబడక పోవడమో, లేక కంట్రాక్టర్లకు క్లెయిమ్ లను రైల్వేలు ముందుగా శ్రద్ధతో విచారించకపోవడమో జరిగివుండాలని కమిటీ అభిప్రాయపడింది. శతాబ్ద రైల్వేలో జరిగిన అక్రమాలు మూలంగా రు 169 వేలు నష్టమైందని, పదేళ్ళకాలంలో ఒక కంపెనీకి "దొంగ బేరాలు" ఇచ్చి ఈ డబ్బంతా గుమాస్తా కాజేశాడని, అతనిని సస్పెండుచేసి ప్రాసిక్యూట్ చేస్తున్నారని కమిటీ తెలిపింది. పైనుంచి అజమాయిషీ, గట్టి పరిశీలనలేని పేర్కొన్నది.

"కాశ్మీర్ చర్చకు రాదు; వచ్చినా భారత్ సిద్ధమే"

విలేఖరుల గోష్ఠిలో విజయలక్ష్మి పండిట్ వివరణ

న్యూయార్కు, సెప్టెంబర్ 14:

కాశ్మీర్ సమస్య ఈసారి సమితిలో చర్చకు వస్తుందని తాము అనుకోవటంలేదని, ఒకవేళ అది చర్చకు వచ్చేపక్షంలో అందుకు భారతదేశం పూర్తిగా సన్నద్ధమైవున్నదని శ్రీమతి విజయలక్ష్మీపండిట్ నిన్న ఇచ్చిన పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ విశదంచేశారు.

"పాకిస్తాన్ కోరిక కోర్కెలను చలాపరకు తీర్చడానికి మేము ప్రయత్నిస్తూ వచ్చాము. ఆ దేశం కోరుతున్న రాహితీలో ఒకదాని తర్వాత ఒకదాని చలాపరకు అమోదించారు. అదేవిధంగా కాశ్మీర్ సమస్య పరిష్కారాన్ని కోరి చేశాము. అయితే ఇప్పుడు పరిస్థితి పరిస్థితిలోకి వచ్చింది. ఇంకా ఎక్కువ రాహితీలను మేము ఇవ్వడం సాధ్యంకాదు" అనిగూడా ఆమె స్పష్టం చేశారు.

సమితిలో కమ్యూనిస్టు చైనాకు స్థానం ఇవ్వడాన్ని గురించి మాట్లాడుతూ, "ఆ దేశంతో మాకు తగాదా వున్నప్పటికీ, సమితిలో ఆదేశం వుండటం అవసరమనే మేము భావిస్తున్నాము" అని శ్రీమతి పండిట్ అన్నారు. రెండు చైనాల సద్దాంతాన్ని భారతదేశం అమోదించజాలదని చెప్పారు.

సమితి ఈ సమావేశం అణ్వస్త్రపరీక్షా పరిమితినిషేధ సమాధానాన్ని అమోదించగలదని, ఆఫ్రికాఖండాన్ని అందోళనపరుస్తున్న సమస్యలకు పరిష్కారాలను కుదర్చగలదని ఆమె నమ్మినట్లు గూడాఅమెతెలియజేశారు.

విదేశాలలో మంత్రిమండలిలో జరిగిన మార్పులను గురించిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ శ్రీమతి విజయలక్ష్మి ఇట్లా అన్నారు: "మంత్రిమండలిలోనుండి అగ్రనాయకులైన వారు బయటికివచ్చి ప్రజలలో పని చేయడానికి, సంస్థను పటిష్టంచేయడానికి సిద్ధం అవుతున్నారు. భారతదేశంయొక్క శక్తి సామర్థ్యాలూ, చైతన్యశక్తి ఇందువల్ల వ్యక్తం అవుతున్నాయి. నాయకత్వం ఎంత పరాయణభావంలో వున్నదీగూడా ఇందువల్ల తెలుస్తున్నది. ఇట్లా ఏమ పార్టీనుంచి వచ్చిన నూచనను అందుకొని వచ్చికంగా అగ్రనాయకులు ప్రభుత్వంలోని బయటికివచ్చి, ప్రజలలో పనిచేయడానికి బయలుదేరుతున్న పద్ధతి ఇంకో విదేశంలోను కన్పించదు.

"అయితే అమెరికా పత్రికలు ఈ విషయంపై కొన్ని వ్యాఖ్యలు వ్రాశాయి. ప్రభుత్వాన్ని "నమవక్ష" పైఖరులకు వని హీనం చేయడంకోసం ఈ పథకం అమలు జరుగుతున్నట్లు ఇక్కడవారు కొందరు భావిస్తున్నారు. ఇక్కడ ఒక్కటే విషయం చెప్పవలసివుంది. ఈఉద్యమాన్ని గాని, మహాత్మాగాంధి, అఖిలభారత కాంగ్రెస్ తాత్విక దృష్టినిగాని అమెరికన్ అర్థం చేసుకోవడం కష్టమైన విషయం.

"మంత్రి మండలిలోంచి ఇద్దరు "వామపక్షీయులు" ముందుగా నిష్క్రమించారు. ఆకారణంచేత భారత ప్రభుత్వం 'దక్షిణ పక్షం వైపుకు మొగ్గిపట్లు భావించవలసి వుంటుంది. ఇక్కడ నాఅభిప్రాయం ఒకటి చెబుతాను. మాప్రభుత్వం పరి ఇంతగా వామపక్షవైఖరులను అవలంబించడం మంచిది. ఇది నాస్వంత అభిప్రాయం."

తర్వాత శ్రీమతి విజయలక్ష్మి పండిట్ భారత పరిపాలనలో చైనాసేనల సమీకరణాన్ని గురించి చైనా దండయాత్రలను ఏదుర్కొనడానికి సంసిద్ధంకావలసివున్న అవసరాన్నిగూర్చి మాట్లాడారు. దక్షిణ వియత్నాం బౌద్ధుల అవస్థలపట్ల సానుభూతిని ప్రకటించారు.

సెప్టెంబరు 20 వ తేదీన సమితిలో కెనెడీ ప్రసంగం

న్యూయార్క్, సెప్టెంబరు 14: అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ సెప్టెంబరు 20 న సమితిలో ప్రసంగిస్తారు. లోగా అమెరికా సెనెట్ మాస్కో సంధిని అమోదించగలదని ఆశిస్తున్నారు.

మలేషియా అవతరణకు మార్గం సుగమం

తుది వివాదం పరిష్కారమైనట్లు శాండీస్ వెల్లడి

క్వాలాలంపూర్, సెప్టెంబరు 14: సెప్టెంబర్ 16 సోమవారంనాడు ప్రారంభోత్సవం జరుగనున్న మలేషియాన్ యూనియన్ పరిష్కారం కావలసివున్న తుది వివాదం వేడు పరిష్కారం కావటంతో, కొత్త జాతి ఆవిర్భవించనున్న తరుణంలో మలేషియాలో ప్రవేశ వేసిన చలాపరకు సమసిపోయినట్లేనని బ్రిటిష్ వలస శాఖమంత్రి శ్రీ డంకన్ శాండీస్ పేర్కొన్నారు.

మనమిప్పుడు నిపాదిగా సేదీ తీర్చుకొనే పైవారం పీర్చాల్సిన విందులు వినోదాలలో పాల్గొనటానికి సన్నద్ధం కావచ్చునని ఆయన అన్నారు.

మలేషియా సమాఖ్యలోని సారవాక్ లాలి గవర్నరుగా టయాక్ వ్యక్తిని కాకుండా మరే వ్యక్తిని ఎన్నిక చేసే అంశంపై యిప్పుడే తుది పరిష్కారం కుదిరింది.

మలేషియా సమాఖ్య అవతరణ సందర్భంలో ఏర్పడినవిక్కట్టలనుపరిష్కరించటానికి గాను గతమాసం యిక్కడికి వచ్చిన శ్రీ శాండీస్ బోర్నియో రష్ట్రాల పర్యటన నిమిత్తం బ్రిటిలెటన్‌కు బయలుదేరి వెళ్ళారు. తన యీ పర్యటనకు రాజకీయ ప్రాముఖ్యం ఏదీ లేదన్నారు.

యూనియన్ జాక్ చింపివేత: మలేషియా వ్యతిరేకుల చర్య

జకార్తా, సెప్టెంబరు 13: తూర్పు జావాలో సురబయాపట్టణం బ్రిటిష్ కాన్సులేట్ భవనంపై ప్రదర్శించబడిన యూనియన్ జాక్—బ్రిటిష్ పతాకాన్ని—మలేషియా వ్యతిరేక ప్రదర్శకులు చించివేసినట్లు ఇండొనేషియా వార్తాసంస్థ 'అంటారా' వేడుకలు బ్రిటిష్ కాన్సులేట్‌కు ఈ నిరసన తెలియజేశారు.

ఇండొనేషియాకు సంజాయిషీ తాఖీదు

జకార్తా, సెప్టెంబరు 13: సురబయాలోని బ్రిటిష్ కాన్సులేట్‌పైన బ్రిటిష్ పతాకను మలేషియా వ్యతిరేక ప్రదర్శకులు చించివేసిన సంఘటనను గురించి యిక్కడి బ్రిటిష్ 'రాయబార కార్యాలయం ఇండొనేషియా ప్రభుత్వాన్ని సంజాయిషీ కోరింది.

పార్లమెంటు సభ్యుడైన మలేక్ సమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు దాంగే, జాతీయ కార్యవర్గంసభ్యులు, పార్టీ కేంద్ర కార్యదర్శులూ వుండి దారితీశారు. వారంతా మెడలో ఎర్రటి దుమాళ్ళు, చేతులకు ఎర్రటి పట్టీలు వేసుకొన్నారు. వారు వెనుక 'పార్లమెంటుకు ప్రజల మహాజరు' అని రెండువైపులా వ్రాయబడిన రెండు ఎండ్లబండ్లు నడిచాయి. ఈ యాత్ర అగ్రభాగం పార్లమెంటు భవనం వద్దకు చేరేదుకు 2 గంటలసేపు పట్టింది. దాని చివరిభాగం అప్పటికి ఇంకా బయలుదేరిన చోటనేవుంది. ప్రదర్శకులపట్ల తరఫున ఇంతపెద్ద 'ప్రదర్శనం' ఎన్నడూ జరగలేదని తెలిసినవారి అభిప్రాయం. చాలామంది స్త్రీలు కూడా యాత్రలో పాల్గొన్నారు.

యాత్రలోనివారంతా గమ్యస్థానం చేరుతుండగా ఎక్కడివారు అక్కడ దొరికిన చోట నల్లా కూర్చున్నారు. రోడ్లపై రాకపోకలు నిలిచిపోయాయి. దాంగే ప్రభృతులు ఉపన్యసించారు. ఎంతోమంది ఈ యాత్రనూ, సభనూ ఫోటోలుతీశారు. ఫిల్ముకూడాతీశారు.

మహావిజ్ఞాపనా సమర్పణ

దీనికి ముందు వేటి ఉభయసభల పార్లమెంటులో కమ్యూనిస్టువర్గం నాయకుడు ఎ. కె. గోపాలన్ కోటీ రెండులక్షల యాభైవేల సైనికులుకుమంది చేపట్టాల్సిన నిశానీలూ చేసిన మహాజ్ఞాపనాన్ని పార్లమెంటుకు సమర్పించారు. ఆ సమయంలో ప్రజాసోషలిస్టు పార్టీ. వి. కామత్ 'పన్నకారులు దరఖాస్తు దారులు ఎయారా?' అని యద్దేవా చేశారు.

రష్ట్రపతి 'ఎస్టేటు' వెనుకవున్న రోడ్డుపై ఎర్రజెండాలు ప్రదర్శించబడటం, దానిని చైనా రాయబారి కార్యాలయోద్యోగులు ఫోటోలుతీయటం గురించి కమ్యూనిస్టేతర ప్రదర్శకూపక్షంవారు ప్రధానిని గురించి గుచి ప్రశ్నించారు.

ఈ విషయమై ఉద్యోగులు చేసిన వారం ఒక ప్రకటన చేస్తామని ప్రధాని అన్నారు.

యాత్రానంతర సభలో ఉపన్యసిస్తూ కమ్యూనిస్టు నాయకుడు దా గోకోలు ప్రధానమంత్రి మండలినుంచి మొరార్జి దేశాయ్ ఎస్. కె. పాటిల్ రాజీనామా చేయడం సంతోషం ప్రకటించారు. తమ కోరికది జరిగిందన్నారు.

సార్వత్రిక సమ్మెలూ అంతర్యాగాలే వస్తారు. 'మీరు చెప్పినట్లు సమర్థిస్తున్నారు కాదు, అయినా కాంగ్రెస్‌నూ ఎట్లా వేరు చేస్తా'రని అడుగగా, చెప్పినా 'మావద్దకి అనుగుణంగా తన విధానాన్ని మార్చుకుంటారని మాకు నమ్మకమే', అని ఆయన జవాబుచెప్పారు.

చెప్పినా తన విధానాన్ని మార్చుకోనప్పటికీ సార్వత్రిక సమ్మె సంభవమేనని కూడా ఆయనన్నారు.

ఈ 'ప్రదర్శనా'కి కమ్యూనిస్టులు కనీసం పదిలక్షల రూపాయలైనా ఖర్చుపెట్టివుంటారని అనవచ్చు. ఇందులో పాల్గొన్నవారు అంతా కమ్యూనిస్టులూ, వారి సామభూతివరులేనని అనేందుకు ఆధారమేమీలేదు. ధరలు పెరిగిపోవటం, దుస్పరిపాలన, అనీతి, పగ్గాలలో అసంతృప్తి చెందివున్నవారు చాలమంది ఇందులో పాల్గొని వుంటారు.

అదనంగా 8 హోంగార్డు దళాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 14: ఆంధ్ర పదేశ్ ప్రభుత్వము జంటనగరాల్లో అదనముగా ఎనిమిది హోంగార్డుదళాల ఏర్పాటును మంజూరు చేశారు. ప్రస్తుతము నాలుగు దళాలు శిక్షణ పొందుతున్నాయి.

డాంగే ప్రసంగం

శ్రీ డాంగే ఆ సభలో మాట్లాడుతూ ఇంకా ఇట్లా అన్నారు: ఈ దేశాన్ని చైనాగానీ, పాకిస్తాన్‌గానీ, ఆ మాటకువస్తే మదేశమైనా సరే ఎత్తివస్తే కమ్యూనిస్టులు మాత్రుదేశరక్షణకు ముందుకువచ్చి శత్రువులను దునుమాడుతారు.

విదేశ దండయాత్రనుంచి స్వదేశాన్ని సంరక్షించుకోవటానికి సంసిద్ధులుకానివారుకమ్యూనిస్టులూ కాలేరు, అంతర్జాతీయవాదులూ కాజాలరు.

ప్రస్తుత ప్రభుత్వానికి మనం ప్రతికూలం కావచ్చు. అందుమాత్రాన మనం చైనావక్షం వహించినట్లుకాదు. ఎప్పుడో ఒకప్పుడు మనం ఈ ప్రభుత్వాన్ని మార్చవచ్చు. కాని పని పరిపాలించమని చైనా వారిని ఆహ్వానిస్తామనేదికల్ల. చైనా కొలంబో ప్రతిపాదనలను అంగీకరించి మనదేశంతో రాజీకి రావాలనే కమ్యూనిస్టుపార్టీ కోరుతోంది.

శ్రీ డాంగే ఈ ప్రసంగంలో ప్రభుత్వ పన్నుల విధానాన్ని నిర్బంధ డిపాజిటు పథకాన్నీ, స్వర్ణనియంత్రణ విధానాన్నీ విమర్శించారు. దేశాభివృద్ధికి ప్రణాళికబద్ధమైన కృషిసీ, విదేశాంగ విధానంలో పీ రాజ్ కూటమిలోనూ చేరాలనే వైఖరినీ సమర్థించారు.

స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత దేశం చాలా ప్రగతిని సాధించినటంలో అమమావమేమీ లేదు. పారిశ్రామిక వ్యాపారాభివృద్ధి పెరిగింది. పూర్వంకంటే ఎంతో ఎక్కువమంది బాలబాలికలు పాఠశాలకు పోతున్నారు. కాని లక్షిక వ్యత్యాసాలుమాత్రం అధికం అవుతున్నాయి. ప్రస్తుత లక్షిక విధానాలను మార్చుకోవాలని ప్రభుత్వానికి చెప్పేందుకే ఇన్నాళ్ళ మనం ఇన్నిదేళ్ళు వచ్చింది. ప్రభుత్వం ఆ పని చేయకపోతే మనం ప్రభుత్వాన్నే మార్చివేయాలి. చైనా దండయాత్ర దర్యాదేశంలో అభివృద్ధి నిరోధకాలు తలెత్తాయి. వాటిని అరికట్టి అంతరాయాలు తొలగించటానికి మనం సర్వథా సంసిద్ధులమవుతాము. కమ్యూనిస్టుపార్టీ తనలక్ష్యాలు సాధించుకునేందుకు కట్టుబడ్డమైన మార్గాలనే అనుసరిస్తుందని గట్టిగా చెబుతున్నాను అని శ్రీ డాంగే అన్నారు.

బొకారోకు సహాయం అభ్యర్థన విరమణ: అమెరికా ఆమోదం

వాషింగ్టన్, సెప్టెంబర్ 14:

బొకారో ఉక్కు కర్మాగారానికి ఆర్థికసహాయానికై పెట్టుకొన్న అభ్యర్థనను ఉపసంహరించుకోనేందుకు భారత్ చేసిన నిర్ణయంపట్ల అమెరికా ప్రభుత్వం సుముఖత వ్యక్తంచేసినట్లు విదేశాంగశాఖ ప్రతినిధి శ్రీ రిచర్డ్ ఫిలిప్స్ నిన్న నిక్కడి విలేఖరుల గోష్ఠిలో పేర్కొన్నారు.

భారత్ నిర్ణయం నిన్నటే అమెరికా ప్రభుత్వానికి అందజేయబడిందని ఆయన తెలియజేశారు.

భారత్ నిర్ణయాన్ని అమోదించినంత మాత్రాన ఆర్థిక పాలక రంగంలో పెట్టుకొన్న అభ్యర్థనను చేయడానికి భారతకు సహాయపడడంలో అమెరికా ఆసక్తి కించిత్ అయినా తగ్గదని ఆయన విశద పరిచారు.

ఆర్థికాభివృద్ధి కార్యక్రమంలో భారత ప్రభుత్వంతో సన్నిహితంగా అమెరికా ప్రభుత్వం ఇ ముందు కూడా పనిచెయ్యగలదని ఆయన విశదం చేశారు.

శ్రీశైల జీర్ణోద్ధరణ

హైదరాబాద్, సెప్టెంబరు 14: శ్రీశైల దేవాయ జీర్ణోద్ధరణ సంఘ సమావేశము శ్రీశైలంలో సెప్టెంబరు 29 న జరుగుతుందని ఉద్ధరణ సంఘం కార్యదర్శి శ్రీ పైడి లక్ష్మయ్య తెలియజేస్తున్నారు. ఇంతవరకు జరిగిన సమీక్షా పనులు అన్నీ సమీక్షిస్తారు. కార్యవర్గాన్ని కూడా ఎన్నుకుంటారు. పని పనులకు నిర్ణయానికి కార్యవర్గానికి సలహాలిచ్చేందుకు రష్ట్రప్రభుత్వం ఒక ప్రణాళిక సంఘాన్నికూడా నియమించింది.

గవర్నర్‌కు దరఖాస్తు

భువనేశ్వర్, సెప్టెంబర్ 14: ఒరిస్సా ఉప ముఖ్యమంత్రి శ్రీ బిరెన్ మిత్రా ను శాసనసభ సభ్యుడుగా వుండటానికి అనర్హుడుగా చేయవలసిందిగా కోరుతూ శ్రీ నరసింగ్ చరణ్ లవే ఒరిస్సా గవర్నర్ ముందు ఒక దరఖాస్తును దాఖలు చేశారు. శ్రీ నరసింగ్ చరణ్ కటక్ నియోజకవర్గానికి చెందిన ఓటరు.

లోంగ్వావద్ద నాగజాతి విద్రోహుల హత్యాకాండ

నలుగురి మృతి: భాభాసాంగ్‌లో లొంగుబాటు

కోహిమా, సెప్టెంబర్ 14: క్రిందటి తొమ్మిదవ తేదీన లోంగ్వా సమీపంలో నాగజాతి విద్రోహులు పొదచాటున దాగివుండి ఒక్కుమ్మడిగా రహదారి రక్షకభృందంపై పడి నలుగురిని చంపివేసినట్లు మాకాక్ చుంగ్ నుంచి చేరిన వార్తబట్టి తెలుస్తున్నది.

గ్రామ పునర్నిర్మాణ కార్యక్రమానికి అవరోధాలు కలిగించే ఉద్దేశంతో నాగజాతి విద్రోహులు ప్రజలను భయపెట్టడం వంటి కార్యక్రమాలు కూడా ఉపక్రమించినట్లు వార్త అందింది.

ఖాకెసాంగ్‌లో సంఘటన

కోహిమా, సెప్టెంబర్ 14: గత రెండు రోజులలోను కోహిమాలోని ఖాకెసాంగ్ ప్రాంతంలో 15 మంది నాగజాతి విద్రోహులు అధికారులకు లొంగి పోవడమేగాక ఒక మరతుపాకితో సహా ఏడు ఆయుధాలను అప్పజెప్పారు.

కేంద్రరిజర్వు పోలీసుబలం ఎత్తుగడల వలన ఇంతటి పెద్దపెట్టున లొంగుబాటు జరిగిందని తెలుస్తున్నది.



స్వాతంత్ర్యానికి ఆపద వాటిల్లినది, మీ సర్వశక్తులూ దానిని కాపాడండి — జవహర్‌లాల్ నెహ్రూ
ప్రణాళికద్వారా శక్తి
స్వయంశక్తి, ఆత్మవిశ్వాసము దేశానికి వెన్నెముక వంటివి
దేశాన్ని అన్ని విధములా శక్తివంతంగా చేసుకొన్నప్పుడే దీనిని సాధించగలుగుతాము. రక్షణాత్మక సరాలను అనువుగా రూపొందించబడిన పంచవర్ష ప్రణాళిక మనకు మార్గదర్శి వంటిది. మరింత వేగముగాను, సమర్థతతోను, కృతనిశ్చయముతోను పనిచేసి ప్రణాళిక విజయానికి తోడ్పడండి.
శక్తిద్వారా భద్రత
DA 63/F5

* వర్గ ప్రకటనలు *

కావలెను

వంకు 125రూ॥ నుండి 220రూ॥ జీతము గల టెలిఫోను ఆపరేటర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, టైరైటర్ ఆపరేటర్లుగను, సిగ్నలర్లుగాగను, ఆఫీస్టెంటు స్టేషనుమాస్టర్లుగను, PUC, S.S.L.C; H. S. C; and Matric Pass or fail (boys & girls) శిక్షణ పొందుటకు కావలెను. 50N.P., లు M.O. పంపిన ప్రాస్పెక్టస్ పంపబడును. Principal, B. T. & T. T. College, 6/17 Line, Brodipet, Guntur-2.

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమైన డిజైనులతో మా ఆఫ్‌సెట్ కేలండర్లకు ఆర్డరు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. మంచి కమీషన్ యివ్వబడును. వెలలు 50% తగ్గించబడినవి. వ్రాయండి. Ajanta Art Calendar Mfg. Co. Post Box No. 255, Madras-1.

మా 1964 క్యాలెండర్లకు అనుభవము గల ఏజంట్లు కావలెను. చాల వౌకర్యమైన రేట్లు, అందమైన డిజైన్లు, వివరాలకు వ్రాయండి. Sivakasi Calendar Co., P. B. 1775, Madras-1.

పుస్తకములు

తెలుగు, హిందీ స్వయంశిక్ష; ఇతరుల సహాయం లేకనే హిందీ చదువును, వ్రాయును, మాట్లాడును, అతిసులభంగా నేర్చుకొనవచ్చు. వెల రూ. 4-50. పోస్టుఖర్చులు 0-85. అగర్వాల్ & కో., పి.బి. 1859, మద్రాసు-1.

టైఫాయిడ్ వ్యాక్సినేషన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా-సెంట్రల్ స్టోన్, బొంబాయి

శ్రీ పి. వెంకటేశ్వరులు పేర యూనిట్ ట్రస్టియంటల్‌వల్ల జారీచేయబడిన పట్టా నెం. 1922060 పొగొట్టబడిన దాని స్థానంలో పట్టా జారీచేయుటకు నిశ్చయించి తగుమేర అర్జీ వున్నదెడల ఈ లేదీ నుండి ఒకవారంలోపుగా తెల్పుకోవలయును.

సి. ఆర్. శేషన్,
7-9-63 | డివిజనల్ మేనేజర్.

టెండరు నోటీసు

తాడేపల్లిగూడెం మ్యునిసిపాలిటీ

క్రింద పేర్కొనబడిన పనులకు టెండర్లు కమిషనర్‌గారికి తేది 23-9-63 సా॥ 4 గంటలకుగాని లేక అంతకు ముందుగాని పంపవలెను. టెండరు షరతులను ఆఫీసువనిగంటలలో పొందవచ్చును. ఎర్నెస్టు డిపాజిట్టు సొమ్ము రు. 30/-

(సం) పి. బాలకృష్ణరావు,
మునిసిపల్ కమిషనర్,
తాడేపల్లిగూడెం.

టెండరు నోటీసు

ప్రొద్దుటూరు మునిసిపాలిటీ

1963-64 సం॥ మునకుగాను ప్రొద్దుటూరు మునిసిపాలిటీకి, ఈ క్రింద కనుపరచిన పనులు మరియు గానియెడలకుగాను సీలువేసిన టెండర్లు 23-9-63 వ తేదీలోగా కమీషనరు జారీ చేయుటకు పంపుకొనవలెను.

వివరములానియమసినవి: కాస్మాట్లీ, కాస్ట్రీట్లు, మీటరులు, మేస్త్రీలకు కావలసిన వస్తువులు.

కుట్టుకూలి: ఒక్కొక్క డ్రాజరుకు, ఒక్కొక్కటి, పూర్తి షర్టుకు, ఆఫ్ షర్టుకు ప్రత్యేకము, దారము జేబులకు, గుండ్లతోసహా (ఎంత అనేదానిని గలిగినదికూడా తెలియజేయవలెను.)

(సం) బిపిన్ చంద్ర,
7-9-63. కమిషనర్, ప్రొద్దుటూరు.

టెండరు నోటీసు

గుంటూరు జిల్లా పరిషత్ అధ్యక్షుడు మాతెన్న, సెదపూడియందు నడుపబడుచున్న ఇండస్ట్రియల్ స్కూల్సుకు 1963-64 సంవత్సరమునకు కావలసిన చేనుకలప, మెషినరీ వగైరా సరఫరాలకు సీలువేసిన టెండర్లు గుంటూరు జిల్లాపరిషత్ కార్యదర్శిగారికి తేది 27-9-63 వ పగలు 5 గంటలవరకు తీసికొనబడును.

టెండరు షెడ్యూల్సు, షరతులు వగైరాలు రు. 10-20 ఆఫీసైసలు చెల్లించిన వారికి తి 26-9-63 వ తేదీవరకు జిల్లా పరిషత్తు ఆఫీసునందు యివ్వబడును.

(సం) బి. లక్ష్మీనారాయణ,
కార్యదర్శి,
గుంటూరుజిల్లా పరిషత్తు కార్యాలయము,
11-9-63 | గుంటూరు.

అమ్మకము

మంచి స్థితిలోని ఫెర్గూసన్ ట్రాక్టర్-28 అమ్మబడును. ఒకేసారంతదారుకు 10000 లేక దగ్గరి ధరకు ఇవ్వబడును. వివరాలకు బాక్స్ నెం. 11, నాగపట్నం, మద్రాసు రాష్ట్రం.

ఇల్లు అమ్మకము

కాకినాడ, రామారావుపేట, సాంబమూర్తి వీధిలో "లక్ష్మీనారాయణ నిలయం" అనేమేడ, క్రింద మీద మొత్తం 12 గదులుగలది, 1500 చతురపుగజముల స్థలంలో అమ్మబడును. కావలసినవారు యీ దిగువ చిరునామా వారితో సంప్రదించవలెను. పొన్నలగెడ్డ లక్ష్మీనారాయణమూర్తి, వంటిమామిడి, పయా ఎ. లక్ష్మణరావు, తూర్పుగోదావరి జిల్లా.

వైద్యము

నత్తియుందా? డా. సూరల్‌కర్ "ఆంటిస్టుటర్‌సెల్" వాడి చక్కగా మాటాడండి. అనేకులు లాభపడ్డారు. Ramakant Bros. 480 Shanwarpeth, Poona-2. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

రెడ్ శాండల్ అమ్మకం నోటీసు

టా॥ 30-97 పా॥ నాణ్యం, టా॥ 129-415 పా॥ ముఖ్య రెడ్-శాండల్ కంపనురాజంపేటలో 4-10-63 తేది మ॥ 2 గంటలకు జిల్లా అటవీశాఖాధికారి బహిరంగవేలంలో విక్రయిస్తారు. వేలములో పాల్గొనదలచినవారు ఎర్నెస్టు సొమ్ము రు. 1000/- ధరావతు చేయాలి. అమ్మకం గురించిన ఇతర వివరములు షరతులు జిల్లా అటవీశాఖాధికారి నుంచి లేదా దానికి సంబంధించిన రేంజి ఆఫీసరునుంచిగాని పొందవచ్చును.

అటవీ శాఖాధికారి,
దక్షిణ కడప.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

కొత్తగూడెము థర్మల్ స్కీము

టెండరు నోటీసు నెం. 33/SE/KTS/ తేది 7-9-63

ఈ క్రింద వివరించిన పనులకు సూపరింటెండింగు ఇంజినీరు కొత్తగూడెము థర్మల్ స్కీము, కొత్తగూడెము, ఖమ్మము జిల్లావారిచే, వారి ఆఫీసునందు 4-10-63 తేదీ సాయంత్రము 3 గంటలవరకు సీలువేసిన టెండర్లు అందుకొనబడును.

పని పేరు	టెండరు సెట్టు ఖరీదు	ఎర్నెస్టు సొమ్ము డిపాజిట్టు	పని పూర్తి కావలసిన కాలము
	రు.	రు.	
(1) కొత్తగూడెము తాలూకా పాండురో 2 ఇ క్వార్టర్సు నివాస భవనములు 9 బ్లాకులు కట్టుట	10-20	7,000	6 నెలలు
(2) కొత్తగూడెం తాలూకా, పాండురో 2 ఎఫ్ క్వార్టర్సు నివాస భవనములు 20 బ్లాకులు కట్టుట	10-20	13,000	6 నెలలు
(3) కొత్తగూడెం తాలూకా, పాండురో ఎస్, ఇ' నివాసభవనము ఒకటి కట్టుట	5-10	1,000	5 నెలలు
(4) కొత్తగూడెం తాలూకా, పాండురో కన్ సర్వెంటు నివాసభవనము ఒకటి కట్టుట	5-10	1,250	6 నెలలు
(5) కొత్తగూడెము తాలూకా, పాండురో హాస్టెలు (ఒక్కొక్కటి 10 కెంబర్లు గలవి) 8 బ్లాకులు కట్టుట	5-10	8,000	6 నెలలు

2. కంట్రాక్టు ఫారము: ఎస్. ఎస్.

3. పనిదినములో పనిచేయుటలో 20-9-63 తేదీ నుండి 3-10-63 తేదీ వరకు వివరములుగల టెండరు స్పెసిఫికేషను, టెండరుఫారములు పనిచేయునట్లు సూపరింటెండింగు ఇంజినీరు, కొత్తగూడెము, థర్మల్ స్కీము, కొత్తగూడెం వారి ఆఫీసునుండి పొందవచ్చు.

4. టెండరు ఎర్నెస్టు సొమ్మునకు సూపరింటెండింగు ఇంజినీర్, కొత్తగూడెం థర్మల్ స్కీము, హైదరాబాద్ కొత్తగూడెము నందలి హైదరాబాద్ స్టేటు బ్యాంకుమీద, యే షెడ్యూల్డు బ్యాంకునుండి గాని, క్రాస్‌చేసిన డిమాండ్ డ్రాఫ్ట్ పంపి టెండరును జతపర్చి పంపవలెను.

5. టెండర్లు 4-10-63 తేదీన సా॥ 4 గంటలకు యీ క్రింది సంతకముదారు సమక్షమే గాని, లేక వారిచే నియమించబడిన వారిచేగాని, అచ్చటనే హాజరుకాగోరు టెండరర్లు లేక వారి అధికారులుగలిగి ప్రతినిధులు సమక్షమున తెరువబడును.

కొత్తగూడెం, థర్మల్ స్కీము,
కొత్తగూడెం, (ఆంధ్రప్రదేశ్)
సి. రామచంద్రరావు,
సూపరింటెండింగు ఇంజినీరు.

టెండరు నోటీసు

పేరూరు పంచాయితీ

తూర్పుగోదావరిజిల్లా, పేరూరు పంచాయితీలో లైటింగు సామానులు మరియు సిమెంటు లైటుస్థంభములు సప్లయి కొరకు 20-9-63 సం॥ రం తేదీ 4 గంటలవరకు యీ దిగువ సంతకముచేసిన వారివేగాని, వారి అధికారముపొందిన మరియొకరిచేగాని పేరూరు పంచాయితీ ఆఫీసునందు సీలువేయబడిన టెండర్లు దీసుకొనబడును. టెండరుదార్లు సమక్షమున సదరు టెండర్లు తెరువబడును. డిపాజిట్టు లేని టెండర్లు నిరాకరింపబడును. టెండర్లు, షరతులు తదితర వివరములు ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకోవచ్చును.

(సం) ఎస్. ప్రభాకరరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
పేరూరు పంచాయితీ.

టెండరు నోటీసు

గుంటూరు జిల్లా పరిషత్ అధ్యక్షుడు మాతెన్న, సెదపూడియందు నడుపబడుచున్న ఇండస్ట్రియల్ స్కూల్సుకు 1963-64 సంవత్సరమునకు కావలసిన చేనుకలప, మెషినరీ వగైరా సరఫరాలకు సీలువేసిన టెండర్లు గుంటూరు జిల్లాపరిషత్ కార్యదర్శిగారికి తేది 27-9-63 వ పగలు 5 గంటలవరకు తీసికొనబడును.

టెండరు షెడ్యూల్సు, షరతులు వగైరాలు రు. 10-20 ఆఫీసైసలు చెల్లించిన వారికి తి 26-9-63 వ తేదీవరకు జిల్లా పరిషత్తు ఆఫీసునందు యివ్వబడును.

(సం) బి. లక్ష్మీనారాయణ,
కార్యదర్శి,
గుంటూరుజిల్లా పరిషత్తు కార్యాలయము,
11-9-63 | గుంటూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

అటవీ స్థాపన శాఖ

ధర్మాదాయ సంస్థలు-విశాఖపట్నంజిల్లా-భీమిలిపట్నం తాలూకా-భీమిలిపట్నం టౌను నందలి శ్రీ గంధా రామస్వామి సత్రము-అక్రమపరిపాలన - ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతము) హిందూమత, ధర్మాదాయసంస్థల చట్టము 1951-పాడిగింపు-ఆఖరు ప్రకటన జారీ—

హోమ్ (ఎండోమెంట్స్-I) డిపార్టుమెంటు G. O. Ms. No. 566/19-3-63.

మరల చదువబడినది:

G. O. Ms. No 2085 హోమ్/17-10-61

(2) సదరు సత్రం రాజా సాహెబ్‌వారి దివాన్‌యొక్క Lr. Rc./2081/1959/25-2-1962

(3) కమిషనర్ H. R. & C.E. (A) Deptt. Lr. No. A1/12795/57/41/2-9-1962

(4) బోర్డు ఆఫ్ రెవెన్యూ Lr. No. Dis/C4/6861/62/17-10-62

ఆర్డరు

ప్రభుత్వమువారు తమ G.O.Ms.No. 2085 హోమ్ తేది 17-10-1961 గల ఉత్తరవుద్వారా 1951, ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతము) హిందూమత, ధర్మాదాయ సంస్థల చట్టములోని సెక్షన్ 3 సబ్‌సెక్షన్ (1) ప్రకారము ప్రకటనచేసి, సదరు ప్రకటనలో విశాఖపట్నంజిల్లా, భీమిలిపట్నం తాలూకా, భీమిలిపట్నంపరలి "శ్రీ గంధా రామస్వామి సత్రము" అని పిలువబడే ధర్మాదాయ సంస్థకు సదరు చట్టమును, చట్టము ననుసరించి చేసిన నిబంధనలను వర్తింపచేయనుద్దేశ్యము కలిగి యున్నామని తెలియపరుస్తూ, ఈ విషయమునందు ఆసక్తిగల వ్యక్తులందరి నుండి, సై చట్టము, చట్టము ననుసరించి చేయబడిన నిబంధనలు సై సంస్థకు యెందుకు వర్తింపచేయరాదో తెలుపుకొనవలసినదిగా కోరియుండిరి. ప్రథమ నోటీసు జారీకి ఆక్షేపణ తెల్పుచూ నివాసగరం రాజా సాహెబ్ గారి దివాన్ ఒక ఆక్షేపణ పత్రము దాఖలుచేసినారు.

(2) ప్రభుత్వమువారు, హైదరాబాదు నందలి హిందూమత, ధర్మాదాయ సంస్థల (పరిపాలన) శాఖవారిలోను, రిసీవ్యూబోర్డు వారితోను సంప్రతించి సై ఆక్షేపణ పత్రమును జాగ్రత్తగా పరిశీలించిరి. సదరు సత్రము ఉపయోగింపబడుట లేదనియు, మిక్కిలి అసహ్యకరముగా వుంచబడియున్నదనియు ఆక్షేపణదారు అంగీకరించియున్నారు. ప్రథమ నోటీసు కేసునలో తెలిపిన లోపములను సరిచేయబడునని ఆతడు యెట్టి సూచనలు చేయలేదు. కాబట్టి ఆక్షేపణదారు వాదం వాస్తవమైనదిగాదనియు, విచారణకు నిల్వవనియు ప్రభుత్వమువారు భావించియున్నారు. ధర్మాదాయసంస్థ ఇంతకాలము నడపబడక, దాని సక్రమనిర్వహణకు మేనేజిమెంటు యేమాత్రము ఖర్చుచేయలేదు. ట్రస్టు అధినస్థితి మేనేజిమెంటు అడ్డి మూసకేటు.

(3) కాబట్టి సదరు ధర్మాదాయ సంస్థ సక్రమముగా నిర్వహింపబడుటకుగాను లేదని ప్రభుత్వమువారికి నమ్మకము కలిగినది. అందువలన సదరు ధర్మాదాయసంస్థ సక్రమ నిర్వహణ నిమిత్తము, 1951, ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతము) హిందూమత, ధర్మాదాయ సంస్థల చట్టమును, మరియు సదరు చట్టము ననుసరించి చేయబడిన నిబంధనలను సదరు సంస్థకు వర్తింపచేయుట అవసరమని ప్రభుత్వమువారు భావించియున్నారు. సదరు అభిప్రాయము ననుసరించి సై చట్టముయొక్క నిబంధనలన్నియు మరియు సదరు చట్టము ననుసరించి చేయబడిన నిబంధనలన్నియు విశాఖపట్నము జిల్లా - భీమిలిపట్నం తాలూకా - భీమిలి పట్నం టౌనునందలి "శ్రీ గంధా రామస్వామి సత్రము" అని పిలువబడే ధర్మాదాయ సంస్థకు వర్తింపచేయవలసినదిగా ఉత్తర్వులు జారీచేస్తున్నారు.

(4) ఈ ఉత్తర్వులకు జతపర్చియున్న నోటిఫికేషన్ ఆంధ్రప్రదేశ్ గెజిటునందు ప్రకటింపబడును.

(ఆంధ్రప్రదేశ్ గవర్నరువారి ఆర్డరుప్రకారము, వారి పేరుతో)

దిల్‌సుఖ్‌రామ్,
ప్రభుత్వ డిప్యూటీ శకటరీ,

అనుబంధ నోటిఫికేషన్

ఈ క్రింద షెడ్యూలులో వివరించిన ప్రకారము విశాఖపట్నంజిల్లా, భీమిలిపట్నం తాలూకా, భీమిలిపట్నం టౌనునందలి శ్రీ గంధా రామస్వామి సత్రము అని పిలువబడే ధర్మాదాయ సంస్థ పరిపాలనయందు లోపములున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారికి విన్నపములు వచ్చినందునను,

సదరు ధర్మాదాయ సంస్థ సక్రమముగా నిర్వహింపబడుట లేదని నమ్ముటకు ప్రభుత్వమునకు తగిన కారణములు పున్నందునను,

1951, హిందూమత, ధర్మాదాయసంస్థల చట్టము (అక్టు XIX ఆఫ్ 1951) సెక్షన్ 3, సబ్‌సెక్షన్ (1) యొక్క నిబంధన ననుసరించి, యిదివరకే ఒకనోటీసు ప్రకటింపబడి యున్నందునను

సదరు నోటీసును ననుసరించి, అందుకొనబడిన ఆక్షేపణలు, ప్రభుత్వమువారు ఆలోచించి, సదరు ఆక్షేపణలు యేవియు న్యాయసమ్మతమగునని రీర్మానమునకు వచ్చియున్నందునను,

సదరు ధర్మాదాయసంస్థ సక్రమనిర్వహణ విషయమై, సై నడపబడిన చట్టమునూ, సదరు చట్టము ననుసరించి చేయబడిన నిబంధనలనూ యీ సంస్థకు వర్తింపచేయుట అవసరమని ప్రభుత్వమువారు భావించియున్నందునను,

అందుచేత, ఇప్పుడు, సై చట్టముయొక్క సెక్షన్ 3, సబ్‌సెక్షన్ (1) ననుసరించి పొందిన అధికారములు వినియోగించుచూ, ఆంధ్రప్రదేశ్ గవర్నరు సదరు చట్టముయొక్క నిబంధనలన్నియు, మరియు సదరు చట్టము ననుసరించి చేయబడిన ఇతర నిబంధనలన్నియు, యీ ధర్మాదాయ సంస్థకు యీ నోటీసుద్వారా వర్తింపచేయుచున్నారు.

షెడ్యూలు

1. మేనేజిమెంటు సక్రమ భవనమును 15 సంవత్సరములకు పూర్తిగానుండియే విధిలాపస్థలోనుంచి, తమ విధి నిర్వహణలో మిక్కిలి అసంతృప్తముచూపిన దోషములకు గురియైరి. అందువలన భీమిలిపట్నము, శ్రీ నరసింహస్వామి భక్తులు, యాత్రికులకు నివాస వసతి కల్పించుటకు యీ భవనమునుపూర్తిగా నిరుపయోగము చేసిరి.

2. సై ధర్మాదాయ సంస్థయొక్క యేకైక కంఠ్యముకు విభాగముకలిగించిన నేరమునకు మేనేజిమెంటువారు గురియై, 15 సంవత్సరములకు ముందునుండే ఎండోమెంటు పనిచేయకుండునట్లు చేసిరి.

3. ఎండోమెంటుకు చెందిన కొన్ని రికార్డులు, డబుమెంట్లు దాచియుంచబడినట్లు తెలియుచున్నది.

4. ఎండోమెంటుకు చేరుగా సక్రమమైన లెక్కలు యేవియు ప్రసరియుంచలేదు.

కావలెను

టెక్నిషియన్ అపరేటర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, ఆఫీస్టెంటు స్టేషన్ మాస్టర్లుగను, టైరైటర్ ఆపరేటర్లుగను స్టెనో టైపిస్టులుగను, నిమిత్తం P.U.C., H.S.C. S.S.L.C. Matric Pass or Fail విద్యార్థినీవిద్యార్థులు కావలెను. దరఖాస్తు ఫారములకు, పూర్తి వివరములకు రు. 1/- M. O. పంపవలెను.

T. Appa Rao, U.T.T. College, Nandyal, Kurnool Dt.

కావలెను

ది తాండవ కో-ఆపరేటివు ఆగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్, తుని (పండరా ఫ్యాక్టరీ)రో పనిచేయుటకు దిగువ నమోదు చేసిన వుద్యోగములకు దరఖాస్తులు 20-9-63 తేది లోపుగా కోరబడుచున్నవి. ఆయానృత్తులలో అధమము 5 సంవత్సరములు అనుభవము కలిగియున్నవారు మాత్రమే దరఖాస్తులు పంపవలెను. దరఖాస్తులతో సర్టిఫికేట్లు కాపీలు పంపుచూ కనీసవేతనము ఎంత కావలసినది తెలియపర్చవలెను.

1. జ్ఞానుసూపర్‌వైజరు
2. సర్ఫేస్‌మేట్
3. ఇవాపరేటర్‌మేట్
4. ఆఫీస్టెంటు పోస్టుమన్.

(సం) S.Rch. సీతారామమూర్తిరాజు
తుని
తి. 7-9-63 } బహద్దూర్ శకటరీ

ప్రకటన

బాయిలర్లు-1950 సం. పు భారత బాయిలర్ల చట్టంక్రింద బాయిలర్లకు అనుమతి-రాష్ట్ర బాయిలర్ల చీఫ్ ఇనస్పెక్టరు, ఇనస్పెక్టరు అధికారులతో సంప్రతింపులు వాటికి సంబంధించినది.

1. కొంతమంది వ్యక్తులు భారతదేశంలో వెంకాల్సే నిమిత్తం నివేదికలో ఓయారయిన బాయిలర్లను దిగుమతి చేయుకొనడానికి గాను ఆయా ఫ్యాక్టరీలు చెరిన బాయిలర్ల చీఫ్ ఇనస్పెక్టరుతో సంప్రదించకుండానే, ఆర్డరు లను చేసినట్లు నమ్మి, అత్యధికంగా యీ బాయిలర్లను కొనుగోలు చేయుటలో ఆలస్యం జరగడంగానీ, 1950 సం. భారత బాయిలర్ల రెగ్యులేషన్ చట్టంలో నిర్దేశించిన స్థాయి మేరకు ఉండని కారణంగా పూర్తి బాయిలర్లు గానీ దానికి సంబంధించిన కొన్ని పరికరాలను పూర్తిగా గానీ, పాక్షికంగా గానీ నిరాకరించడం జరుగుతున్నట్లున్నూ కేంద్ర బాయిలర్ల బోర్డుకు తెలియవచ్చింది.

ఈ విధమైన పాలక బాధకరాలను భవిష్యత్తులో తొలగించడానికి వీలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొనదలచుకొన్న వారందరు (పబ్లిక్, ప్రయివేటు రంగాలు రెండింటికి సంబంధించిన వారంతా) విదేశ బాయిలర్లకు ఆర్డర్లు యివ్వడానికి ముందుగా తమ బాయిలర్లకు సంబంధించిన నమూనా, పరికరాలు, నిర్మాణ విధానము మొదలయిన సాధ్యమైనన్ని ఎక్కువ వివరాలను ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన 'హైదరాబాదులోని బాయిలర్ల చీఫ్ ఇనస్పెక్టరు'తో సంప్రదించ వలసిందిగా ఆయా కొనుగోలుదార్లకు తెలియజేయడ మౌతున్నది.

2. 1923 సం. పు భారత బాయిలర్ల చట్టం ప్రకారం (1923 సం.పు V) భారత దేశంలో రిజిస్టరు చేయుంచదలచిన బాయిలర్లు 1950 సం. పు భారత బాయిలర్ల రిజిస్ట్రేషను చట్టంలో ఉపహరించబడినట్టు నిర్మాణ విధానం, డిజైను పరికరాలు మొదలయిన సిద్ధాంతాలకు సంబంధించిన నియమావళిని అనుసరించి వుండాలని యిందుమూలంగా దీనికి సంబంధించిన వారందరికీ తెలియచేయ బడుతున్నది. 1950 సం.పు భారత బాయిలర్ల చట్టం ప్రకారం అన్ని బాయిలర్లూ తప్పక అధికారుల పర్యవేక్షణలో వెంకాల్చబడాలి. చట్టం 2 ప్రకారం గుర్తించబడిన అర్హతగల తప్పక అధికారులిస్తు 1950 సం. పు భారత బాయిలర్ల చట్టంలో సూచిక 'సి'లో వివరించబడినది.

3. కొత్త బాయిలర్లను దిగుమతి చేసుకొని భారతదేశంలో వెంకాల్చడం చేసే వారందరూ బాయిలర్లు రిజిస్ట్రేషను కొరకై సంపే దరఖాస్తు పత్రం, అవసరమైన రుసుముతో పాటు యీ దిగువ పేర్కొన్న డాక్యుమెంట్లను ముందుగా పంపించవలసి ఉంటుంది.

(1) బాయిలరు పరికరాలను తయారుచేయడం జరిగినదని, తమ పర్యవేక్షణలో వెంకాల్చబడ గలదని తప్పక అధికారినుండి ఫారం II లో పొందిన సర్టిఫికెట్టు.

(2) బాయిలరును తయారుచేసిన వారివద్ద నుండిగాని, లేదా బాధ్యతగల వారి ప్రతినిధివద్ద నుండిగాని లభించిన, పరిశోధనకు సంబంధించి ఫారం III లో సంకలం చేసిన ఒకసర్టిఫికెట్టు.

(3) కొలతలలో గీయబడిన నమూనా.

(4) ఫారం IVలో ఉక్కు ఉత్పత్తిదారుని వద్దనుండి ఒకసర్టిఫికెట్టు, స్టీటు, ఇనుప్పు, బాయిలరు తయారు చేసిన వారివద్దనుండి ఒక సర్టిఫికెట్టు.

సం. టి. ఇ. సీతారామయ్య,
బాయిలర్ల చీఫ్ ఇనస్పెక్టరు, ఆంధ్రప్రదేశ్,
హైదరాబాదు.

గుంటూరులో టేబుల్ టెన్నిస్ పోటీలు

గుంటూరు, సెప్టెంబర్ 12: శ్యామ సుందర్ స్మారక బహుమతి వార్షిక టేబుల్ టెన్నిస్ పోటీలను శ్రీ ఎస్. వి. ఎల్. నరసింహారావు మంత్రులు నేడు ప్రారంభోత్సవం జరిపారు. యూత్‌క్లబ్ దీనిని నిర్వహిస్తున్నది. ప్రారంభోత్సవములకు దర్బార్ సుశీలాదేవి అధ్యక్షత వహించారు.

ఆంధ్రదేశం నుండి సుమారు 150 మంది క్రీడాకారులు పోటీలలో పాల్గొంటున్నారు.

శ్రీ నరసింహారావు తమ ప్రసంగంలో ఆరోగ్య రక్షణాభివృద్ధిగురించి, ఆటల ప్రాశస్త్యాన్ని వివరించారు.

మద్రాసు, సెప్టెంబర్ 13: ఎస్.యు.సి. రజిలోర్సు ఫుట్‌బాల్ టోర్నమెంటులో నేడు బెంగుళూరుటీము మద్రాసు ఇంజినీరింగ్ గ్రూపు, మద్రాసు మ్యాక్సిమ్స్ క్లబ్‌ను 3-1 గోలులో ఓడించి ఫైనలులో అడుగు పెట్టింది.

సినీనటులకు అవార్డులు

మద్రాసు, సెప్టెంబర్ 14: విజయా గార్డెన్స్‌లో రేపు సాయంత్రం ఫిలిం ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన నటీనటులకు అవార్డుల సమర్పణ జరుగుతుంది. గవర్నర్ శ్రీ విష్ణురాం మేధి పీటిని అందజేస్తారు.

అధికమానము దేవప్రార్థనలు శ్రేయస్సు

శ్రీ బృహత్త్రోత్తర తారకం

అభీష్టసిద్ధులు కామ్యపారాయణులు శ్రుతి స్మృతిపురాణోక్తములు, దేవతలుబుషులుకుదివ్య జ్ఞానులునుప్రశంసించినదివ్యదివ్యస్తోత్రములు. గణేశ5, కుజ68, సిద్ధు 70, శ్రీరామ24, శర్వ 20, శ్రీదేవి 27, బుధగురు 36, నేదాంత 11. మొత్తం264. మేలుజాతి560 పేజీలు. కొద్ది ప్రతులున్నవి. రు7-15 అంచారం పోస్టు ఫ్రీ.

M, G, SUBBARAYA SASTRY & SONS., 18, Krishna Agraharam, MADRAS-1

కామధేను, మైలాపూరు, మద్రాసు-4.
15-9-63 ఆదివారం ఉ. 10 గంటలకు

'శభాష్ రాముడు'

(తెలుగు)

ఎన్.టి. రామారావు, లేట్ ఆర్. నాగేశ్వరరావు, దేవిక, రేలంగి, గిరిజ మొదలగు

శ్రీ కచ్చాలేశ్వర గానసభ (రిజి)

మద్రాసు - 1.

15-9-63 ఆదివారం సా॥ 6-30 కి మద్రాసు రాజా అన్నామలై హాలులో

యామిని కృష్ణమూర్తి

చే శాస్త్రీయ భరతనాట్యము & కూచిపూడి నృత్యములు ప్రదర్శింపబడును.

టిక్కెట్టు: రు. 10, 5, 3 & 2.

మీ 9 గంటలనుండి టికెట్లు అమ్మబడును.

కావలెను

హోస్టెల్ సూపరింటెండెంట్ కులకర్ణీయమ్ సర్కిల్ నుండి అర్జీలు పొందుటకు దరఖాస్తులు కోరడమైనది. వివరాలకు: C/o బాక్సు నెంబరు 2434, ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

టెండరు నోటీసు

ఆంధ్ర యూనివర్శిటీ, వాల్తేరు

No. AA6/7239/60/2-9-63

సిద్ధార్థ హాస్టలునకు వెనుకవైపున వున్న హెచ్. టి. మీటరింగ్ క్యూబికేషన్ చుట్టును ప్రహరీగోడ నిర్మాణానికి సీలువేసిన టెండర్లను రిజిస్ట్రారు, ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు వారిచే 17-9-63 తేది సా॥ 4 గంటల వరకు అందుకొనబడును. ఇందుకు సంబంధించిన షెడ్యూళ్ళు, స్పెసిఫికేషన్లకై వాటి ఖరీదుకింద రు. 2/- చెల్లించి దరఖాస్తు చేసి రిజిస్ట్రారువారినుండి పొందవచ్చును.

(ఎ. ఎస్. సీతారామయ్య)
అసిస్టెంట్ రిజిస్ట్రారు (అకౌంట్స్),
యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు.

ఆగ్నేయ రైల్వే

టెండరు నోటీసు

NO. NK/1/63 D/ 7-9-63

"ఆగ్నేయ రైల్వేలోని హౌరా-నాగపూరు మెయిన్‌లైనునందు VIIA సెక్షన్‌లో 280-80 మైలునుండి 282-30 మైలువరకు గల ఖుర్దారోడ్ స్టేషన్‌యార్డు అప్రోచ్ నందు నుట్టపని మరియు అనుబంధ పనులైన యిరవై పనులు చేయుటకు" అనుభవసమర్థులైన కంట్రాక్టర్లనుండి నిర్ణీత టెండరు ఫారములలో సీలు చేసిన టెండర్లను ఇంజినీరు-ఇన్-చీఫ్ ఆగ్నేయ రైల్వే, వాల్తేరు ఎల్. ఎస్. వారిచే కోరబడుచున్నవి. టెండరుకు ఎర్నెస్టు సొమ్ము రు. 20,000/-

టెండర్లు 4-10-1963 తేదీ మ॥ 3 గంటలవరకు అందుకొనబడును. అదేరోజు యీ క్రింది సంతకముదారు ఆఫీసులో సా॥ 3-30 గంటలకు టెండర్లు తెరువబడును.

పైన పనులకు చెందిన టెండరు ఫారములు కంట్రాక్టు షరతులు వగైరాలతో-యీ క్రింది సంతకముదారు ఆఫీసునుండి 3-10-1963 తేదీ వరకు, ఆఫీసు పని దినములలో యేనాటైనను, పెట్టు ఒకటికి రు. 5/-- (అయిదు రూపాయలు మాత్రము) కొనుగు చెల్లించి, పొందవచ్చును. ఈ సొమ్ము తిరుగురాదు. దీనికి చీఫ్ ఇంజినీరు ఆగ్నేయరైల్వే, నాగపూరు, కంటోన్మెంట్-43 నాటికాని, లేక డివిజనల్ సేలాన్జర్, ఆగ్నేయ రైల్వే, వాల్తేరు వారికి పంపుచేయనందునగాని లేక యీ రైల్వేమీద యేస్టేషన్ మాస్టరు నకునాని, స్వయముగా లేక మనియార్డరు ద్వారా చెల్లించి పొందిన రశీదును యీ క్రింది సంతకముదారుకు చూపుచున్న టెండరు దారుమాత్రమే కొనగలరు.

ఇంజినీరు-ఇన్ చీఫ్
ఆగ్నేయరైల్వే, వాల్తేరు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

సోమవారం, సెప్టెంబర్ 16

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6-30 సుప్రభాతం కార్యక్రమ నిరణ 6-45 భక్తిరంజని శంకరపల్లికీ సేవా కీర్తనలు 6-55 సూక్తి ముక్తావళి 7-15 సి. ఎస్. అనంతరావు: వీణ 8-15 దేశభక్తి పాటలు ఎస్. బి. మూర్తి, సిహెచ్. భాస్కరరావు 8-30 శంకరరావు: సితార్ 9-00 ప్రసారసమాప్తి.

మ. 11-40 (విజయవాడనుండి రిలే) 12-10 బి పాట 12-30 కర్నాటక కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 1-00 శంకరరావు: సితార్ 1-20 లలిత సంగీతం 1-40 హిం. వా. 2-00 బి పాట 2-10 ఉ. వా. 2-20 బి పాట 2-30 ప్రసార సమాప్తి.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6-15 ప్రస్తుతాంశం 6-20 కదంబ కార్యక్రమము 7-15 ఖ్వామీ గీత్ 7-30 బి. పాట 8-55 నేటి ముఖ్యాంశం 9-15 ఉ. వా. 9-30 శంకరరావు: సితార్ 9-45 రసమయి (విజయవాడనుండి రిలే) 10-00 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 10-35 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (బి)

కిడప

(252.1 మీ.)

(89. 42 మీ.)

ఉ. 6-30 ఎ పాట 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీ.)

8-00 ఎ పాట 9-00 ప్రసారసమాప్తి.

(42.02 మీ)

మ. 11-40 ఎ పాట

రు 3½ కోట్ల ఋణం

ఆంధ్రప్రదేశ్ ఎలెక్ట్రిసిటీ బోర్డు ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 13: వచ్చే ఐదు సంవత్సరాల అనంతరము 4¾% వడ్డీతో సమాన వాయిదాలు తీర్చే షరతుతో రు 3½ లు అప్పు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఎలెక్ట్రిసిటీబోర్డు తీర్మానించింది. ఈ ఋణ ప్రతాలను రు 99.50 లకు జారీచేస్తారు.

ఋణస్వీకారము 26 వ తేదీన ప్రారంభమై అక్టోబరు 1 వ తేదీ అంతకుముందుగా ముగుస్తుంది. చందాలను ఆంధ్రప్రదేశ్‌లో స్టేటుబ్యాంకు ఆఫ్ హైదరాబాద్ శాఖలోను బ్యాంకుబ్రాంచీలు వున్న చోట చోటాయి, మద్రాస్‌లోను, ఢిల్లీ, కలకత్తా స్టేట్ బ్యాంకులలోను, హైదరాబాద్ స్టేటుబ్యాంకు బ్రాంచీలు లేనిచోట ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఖజానాలలోను స్వీకరిస్తారు.

ఈ బాండ్ల జారీ, నిర్వహణ కార్యమును స్టేటుబ్యాంకు ఆఫ్ హైదరాబాద్ నిర్వహిస్తుంది. రిజిస్టర్డు హోల్డరు అల్లరుకు వడ్డీని పంపుతారు. అసలు ఫౌండాల సమయంలో బాండ్లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము జారీ వూర్తిహామీ వుంది. 1963 మార్చి 31 వ తేదీన ఆస్తిపాలు రు 78 కోట్లు వరకు వుంది.

రు 1600 ల కోర్టుఫీజు స్టాంపులు అదృశ్యం

వెల్లూరు, సెప్టెంబర్ 12: కొవ్వూరు గ్రామానికి అన్నారెడ్డిపాలెం వాస్తవ్యుడైన ఒకరివద్ద వుండిన రు 100 ల (నిజము) కోర్టుఫీజు స్టాంపులు 16, 30 వంద రూపాయలవిలువ గల స్టాంపులు తెయిటట్లు తెలుస్తున్నది.

(స్వ. వి.)

ఆచార్య పింగళి లక్ష్మీకాంతం
గారి కృతులు

గౌతమ వ్యాసములు ... రు. 3-00
గౌతమ నిఘంటువు (English-Telugu Dictionary) రు. 7-50
వా రేడియో ప్రసంగములు రు. 3-00
మధుర వండితరాజము రు. 2-00

—: వీటులకు :—
యమ్. యస్. ఆర్. మూర్తి అండ్ కంపెనీ. విశాఖపట్నం—2.

నారసింహ లేహ్యం
మేహము, విక్కాక, విస్రుత్వ హరించి వీర్యవృద్ధిని, బలమును, రక్త వృద్ధి నికలిగించును. 20 రుచులు కట్టి రు. 3-50. రెంటికి పోస్టేజి ప్రత్యేకం.
రోజాపుష్ప లేహ్యం అజీర్ణం, గర్భవాతం, కులబద్ధకం, హరించి చక్కగా విరేచనమును, జీర్ణశక్తి నికలిగించును. 15 రు. డబ్బీరు 1-25; బ్యాట్లాగు ఉచితం. పి. సి. ఎ. అండ్ కో., ఆయుర్వేద నివాసం, పెరిడేపి, నెల్లూరుజిల్లా.

4¾% ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు బాండ్స్ 1975

రు. 350 లక్షలకు

(వడ్డీ చెల్లింపును, అసలు చెల్లింపును ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుచే హామీ యివ్వబడింది)

ఇండియన్ ట్రస్టు అక్టు క్రింద ఈ బాండ్లు ట్రస్టీ సెక్యూరిటీలు. ఇన్‌స్యూరెన్సు అక్టు, బ్యాంకింగ్ కంపెనీస్ అక్టు నిమిత్తం ఇవి అప్పుడు సెక్యూరిటీలు కూడ అయివున్నవి.

జారీ చేయు ధర నూటికి 99.50

26-9-1975 నాటికి సరికిసరి తీర్చివేయబడును.

చందాలు వగదునా గాని, చెక్కుల ద్వారా గాని, 26—9—63 నుంచి తీసుకొనబడును. చందాల జాబితాలు మొత్తం సుమారు రు. 350 లక్షలకు చందాలు చేరిన వెంటనేగాని, ఎటులైనను 1-10-63 తేదీనాడు వ్యాపారం ముగింపు వేళ మించకుండా గాని, ముగింపబడును.

రసీదులు (1) ఆంధ్రప్రదేశ్ స్టేట్‌లో వున్న చోట్లను, బొంబాయి, మద్రాసులోను, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచీలలోను, (బి) ఢిల్లీ, కలకత్తా, బెంగుళూరులోను, ఆంధ్రప్రదేశ్ స్టేటులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచీలు లేని ప్రదేశములోను, వున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలోను, (సి) ఆంధ్రప్రదేశ్ స్టేటులో (ఏ) అండ్ (బి) లయిటములు లేని చోట్ల గల గవర్నమెంటు సబ్ ట్రెజరీలలోను తీసుకొనబడును.

ఇన్యూ షరతులను తెలుపు పాటిషేసను రసీదు, దరఖాస్తు ఫారములు, పైన తెలిసిన అన్ని లిస్టింగు ఆఫీసులలోను, ఆంధ్రప్రదేశ్ స్టేట్‌లోని అన్ని ట్రెజరీలలోను, సబ్ ట్రెజరీలలోను, స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు వారి అన్ని ఆఫీసులలోను దొరకును.

కాంగ్రెసులో అనర్థాలకు ప్రధాన కారణాలు

ఉపసంఘ నివేదిక సిఫార్సులకు ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ఆమోదం

హైదరాబాద్, సెప్టెంబరు 13. "సరియైన అజమాయిషీ లేనందునను, కార్యక్రమాలు అమలు జరుపవలసినవారిలో సిద్ధాంతరీత్యా సమ్మతము లేనందునను ప్రస్తుతము కార్యక్రమములు సరిగా అమలు జరుగుటలేదు. కాంగ్రెసువాదిని శిక్షించవలసి వచ్చినప్పుడు ఏదో ఒక ముఠా పక్షాన్ని పుచ్చుకొని దానికి ముఠాతత్వము అంటగట్టుతోంది. అందువలన ఆ వ్యవహారము మూలబడుతోంది. నాయకులలో అనిశ్చయమువలన కాంగ్రెసులో అవిధేయత పెచ్చు పెరుగుతోంది" అని ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గము కాంగ్రెసు పునరుద్ధరణ గూర్చి అఖిల భారత కాంగ్రెసు సంఘానికి పంపిన సమాధానములో తెలియజేశారు.

సమావేశానికి శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి నిన్న సాయంత్రం సమావేశానికి హాజరయ్యారు. శ్రీ పెమ్మరాజు వెంకటరావు, వల్లూరి బసవరాజు, కసు బ్రహ్మానందరెడ్డి, చెన్నారెడ్డి, జె. చొక్కారావు, సిద్దారెడ్డి సభ్యులుగావున్న ఉపసంఘం ఇచ్చిన నివేదికను స్వల్ప మార్పులతో కార్యవర్గము ఆమోదించింది.

కాంగ్రెసుకు పట్టిన అనర్థాలను పేర్కొంటూ కాంగ్రెసులో మేధావంతులగ్గిపోట్లు సమర్థతకు బదులు వ్యక్తిపూజ ఎక్కువ అయిందనీ నివేదికలో తెలియజేయబడింది.

కాంగ్రెసును పటిష్టముగావుంచే నిమిత్తము పార్టీ నిర్మాణమునకు ఈ క్రింది సూచనలు చేశారు:

"ప్రజలతో అనుబంధము పెంపొందుటకు ప్రాథమిక సభ్యత్వము వుండాలి. గ్రామ కాంగ్రెసుసంఘం ఏర్పడటానికి నూటికి 10 మందిని కాంగ్రెసు సభ్యులుగా చేర్చాలి. ప్రాథమిక సభ్యత్వము 5% తక్కువగావున్నచోట ఆడ్ సంఘమును ఏర్పాటు చేయవచ్చు.

పార్టీకి ప్రాణప్రదమైనవారు క్రియాశీలక లేదా సమర్థ సభ్యులే. వారి కృషి నిజమైన సహకారముపైన పార్టీ లక్ష్యసిద్ధి ఆధారపడివుంది. సమర్థ సభ్యులు సంవత్సరానికి రు 12 లు లేదా అంత విలువగల నూలు ఇవ్వాలి. కనీస విద్యార్హతలను నిర్ణయించాలి. ప్రతిసమర్థ సభ్యుడు రాజకీయ శిబిరములో శిక్షణపొందినట్లు సర్టిఫికెటు పొందివుండాలి. స్వయంగా 100 మంది ప్రాథమిక సభ్యులను చేర్పించాలి.

సమర్థ సభ్యులు, సాధారణ సభ్యుల అజమాయిషీకి ఒక స్క్రూటినీసంఘం వుండాలి. శాసనసభకు, పార్లమెంటుకు అభ్యర్థులను సిఫార్సుచేసే నిమిత్తము పి. సి. సి. అధ్యక్షుడు, ముఖ్యమంత్రి, ఓటు బదలాయింపు ఎన్నిక పద్ధతిని పి. సి. సి. సర్వసభ్య సమావేశము ఎన్నుకునే 5 గురు సభ్యులతో ప్రదేశ్ ఎన్నికల సంఘం ఏర్పడుతుంది.

కార్యక్రమమును పది విభాగాలుగా విభజించి నిర్వహించుటకు వీలుగా కాంగ్రెసు కార్యాలయాలను పునర్వ్యవస్థీకరించాలి.

ప్రదేశ్ కాంగ్రెసు వారపత్రిక లేదా బులిటెన్‌ను ప్రచురించాలి.

చవాన్ ప్రకటనపై రాజ్యసభ చర్చ

వచ్చేవారంలో జరుగుతుందని సిన్హా వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13: సీఫ్ దర్యాప్తు, భారత రక్షణ సంసిద్ధతలను గురించి రక్షణమంత్రి చేసినప్రకటనపై రాజ్యసభ వచ్చేవారం చర్చిస్తుందని లేదీయించా నిర్ణయంకాలేదని నేడు పార్లమెంటు వ్యవహారాలమంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా రాజ్యసభలో వెల్లడిచేశారు.

శ్రీ ఏ. డి. మణి, శ్రీ ఏ. బి. వాజ్‌పేయీలు ప్రతిపాదించిన తీర్మానంపై చర్చ జరుగుతుంది.

సమావేశాన్ని సెప్టెంబరు 21 వరకు పొడిగించినట్లు సభాపతి తెల్పారు.

భారత రక్షణ నిబంధనలక్రింద వ్యక్తులు అరెస్టును వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టు తీర్పు యిచ్చినప్పటికీ ప్రభుత్వం వ్యక్తులను ఇంకా అరెస్టుచేస్తూనే ఉన్నదంటూ శ్రీ భూపేష్‌గుప్తా ప్రతిపాదించిన తీర్మానంపై సభ సెప్టెంబరు 19 వ తేదీన చర్చిస్తుంది.

వచ్చేవారం రాజ్యసభ కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్, విశ్వవిద్యాలయ విరాళాల సంఘంవారు సమర్పించిన నివేదికలపై చర్చ జరుపుతుంది. ప్రభుత్వ సంస్థల సంయుక్త సంఘం నివ్వాటికు ప్రతిపాదించబడిన తీర్మానంపై కూడా చర్చ జరుపుతుంది.

ఎలిజబెత్ రాణిపై హత్యాప్రయత్నాలు

బెదరింపు లేఖలపై పోలీసుల దర్యాప్తు

డర్హా, ఇంగ్లండ్, సెప్టెంబరు 12: ఎలిజబెత్‌రాణి, ఫిలిప్ రాకుమారుడు వచ్చేనెల బిర్లింగ్‌హాం—అన్—ట్రేన్‌ను సందర్శించవున్న సమయంలో రాణిపై కాల్పులు జరుపుతామని, రాణిదంపతులపై యాసిడ్ జల్లుతామని వచ్చిన అనామక బెదిరింపులపై యమెడర్హాం పోలీసులు వేడు దర్యాప్తు జరుపుతున్నారు.

అక్టోబరు 14 వ తేదీన వారిపై యాసిడ్ జల్లనున్నట్టు బిర్లింగ్‌హాం పురపాలకసంఘం ఇంపీరియల్ కెమికల్స్ పరిశ్రమ కర్మాగారానికి చేత్తో వ్రాసిన లేఖలు వచ్చాయి.

మూడో ఉత్తరం మిడిల్‌బ్రో ఈవెనింగ్ గెజిట్ వార్తాపత్రిక వచ్చింది. ఈ ఉత్తరం ఎర్రసిరాతో వ్రాయబడివున్నది. బిర్లింగ్‌హాం రైల్వేస్టేషనులో యాసిడ్ చల్లనున్నట్టు, కర్మాగారంవద్ద మరొక హత్యాప్రయత్నం చేయనున్నట్టు ఈ లేఖ తెల్పింది.

నాలుగోలేఖ డార్లింగ్‌టన్‌లోని నార్తర్న్ ఎకో వార్తాపత్రికకు నిన్న అందింది. అక్టోబరు 14 వ తేదీన బిర్లింగ్‌హాం స్టేషన్‌లో రాణిపై కాల్పులు జరపనున్నట్టు ఈ ప్రయత్నం విఫలమైతే అక్టోబరు 14 వ తేదీన బిర్లింగ్‌హాం స్టేషన్‌లో వారిపై యాసిడ్ విసరనున్నట్టు లేఖ తెల్పింది.

మూలిక ద్వారా కేన్సర్ వైద్యం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12. హిమాలయ పర్వతాల్లో దొరికే మూలిక పాడ్ ఫైలమ్‌తో లయారుచేసిన ఒకమందు కొన్ని రకాల పుట్టుకురుపు వ్యాధి చికిత్సకు ఉపయోగకరంగా ఉన్నట్టు వైద్య ప్రయోగాల వల్ల తేలిందని నేడు లోక్‌సభలో ఆరోగ్య మంత్రి డా. సుశీలా నయ్యర్ వెల్లడి చేశారు.

ఈ మందు వ్యాధిని నివారించలేకపోయినప్పటికీ ఉపశమనం కల్గించగలదు. పాడ్ ఫైలమ్‌లో టుమరాటి లక్షణాలు ఉన్నాయి.

హిమాచల్ ప్రదేశ్, కాశ్మీరు, కులూ, ఉత్తర ప్రదేశ్‌లో పరిశోధనాక్షేత్రాలను వెలకొల్పి పాడ్‌ఫైలమ్‌ను శాస్త్రీయపద్ధతులతో పెంచటానికి బొంబాయిసంస్థ చర్యలు తీసుకుంటున్నదని ఆమె తెల్పారు.

మూలికలోని చురుకుగా పనిచేసే భాగాలను వేరు చేయటానికి బొంబాయిలో ఒక ఫ్యాక్టరీ వెలకొల్పబడుతున్నది. ఫ్యాక్టరీ ఏటా 54 టన్నుల ఉత్పత్తి చేయగలదు. ఈ చెట్లను పెంచటానికి 1000 ఎకరాల భూమిని సేకరించే నిమిత్తం కాశ్మీరు ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నారు.

ఆహ్వానము

ఆంధ్రపత్రికలో మహాభారతాన్ని వచనరూపంలో ప్రచురించడానికి అయిదు సంవత్సరాలు నిట్టింది. అసంఖ్యాకులు ఏ ఒక్క వారమునూ వదలక ఈ మహాకథను చదివారు. వారికి ఆ కథలోని వివిధ విషయాలను గురించి, ముఖ్యంగా వివిధ వ్యక్తులను గురించి ప్రత్యేకమైన అభిప్రాయాలు ఏర్పడివుంటాయి. ఈ క్రింద తెలిపినవాటిపైన వారి అభిప్రాయాలను వ్యాసరూపంలో తెలియజేయ వలసినదిగా ఆహ్వానిస్తున్నాము. ఈ వ్యాసాలు సహేతుకంగాను సమగ్రంగాను వుండవలెను. భారత కథను వాస్తవ జీవిత కథగాను, ఆ కథలోని వ్యక్తులను సాధారణ వ్యక్తులుగాను మాత్రమే భావించి (మానవాతీతులుగా కాకుండా) వారి ప్రవర్తనా స్వభావములను విపులీకరించే వ్యాసాలను ఆహ్వానిస్తున్నాము.

వ్యాసాంశములు:

(1) యుధిష్ఠిర - ధృతరాష్ట్రుల స్వభావములలో పోలిక.
(2) కృష్ణార్జునులలో ఎవరు ఎలాంటివారు?
(3) భారత కథలో ద్రౌపది ప్రాధాన్యము, ఆమె స్వభావము.
(4) భారతంలో [ఇతర పురాణాలు, ఉపాఖ్యానాలలోనివారు కాకుండా] నాకు బాగా ఇష్టమైన వ్యక్తి - ఏమీ ఇష్టంలేని వ్యక్తి.

నిబంధనలు:

(1) వ్యాస పరిమితి ఆదివారము ఆంధ్రపత్రిక సారస్వతానుబంధములో ఆరు కాలాలకు తగ్గకుండా, ఎనిమిది కాలాలకు మించకుండా వుండాలి.

(2) ఇది పోటీకాదు. అయినా ఈ ఆహ్వానాన్ని పురస్కరించుకొని పంపిన వ్యాసాలలో అంగీకరింపబడి, ప్రచురణ అయ్యే ప్రతి ఒక్క వ్యాసానికి 100 రూ॥ లు పారితోషికము ఇవ్వబడును.

(3) వ్యాసము కాపీరైట్ ఆంధ్రపత్రికది.

(4) వ్రాతప్రతి మా కార్యాలయానికి అక్టోబరు 15 వ తేదీలోపల చేరాలి.

(5) విడివిడి అక్షరాలలో కాగితానికి ఒకవైపున వ్రాయాలి.

(6) అంగీకరించని వ్యాసాలు తిరిగి పంపగోరేవారు తగిన తపాలాబిళ్ళలు వ్రాతప్రతితోపాటు పంపాలి.

(7) చిరునామా కవరుమీద "భారతంపైన వ్యాసం" అని కూడా వ్రాయాలి.

—సంపాదకుడు.]

రాష్ట్రాల వ్యవసాయ, విద్యుత్ పథకాలకు మరో 50 కోట్లు

ప్రణాళికా సంఘ సిఫార్సుకు కేంద్ర ఆర్థికశాఖ ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13: ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాలకు మరో రు 50 కోట్లు కేంద్రప్రభుత్వం కేటాయించాలంటూ ప్రణాళికా సంఘం చేసిన సిఫార్సును కేంద్ర ఆర్థికశాఖ ఆమోదించిందని తెలియవచ్చింది.

త్వరితగతిని సహాయం అందజేసే ఉద్దేశ్యంతో ఈ మొత్తం ఇస్తారని, ప్రణాళికా కాలంలో కొరవడినరాలానికి ఇకమీదట ఇవ్వనున్న సహాయంలో దీనిని జమకడతారనీ తెలుస్తోంది.

వివిధరాష్ట్రాలకు ఎంతెంత సహాయం అందజెయ్యాలో కేంద్ర ఆర్థికశాఖలో సంప్రదించి, ప్రణాళికాసంఘం నిర్ణయిస్తుంది.

ఇప్పుడు మంజూరు చేయనున్న రు 50 కోట్లతో ఈ ఏడు కేంద్రం మొత్తం రు 450 కోట్లు సహాయం అందజేసినట్లవుతుంది. ప్రణాళికాకాలం అంతటికీగాను ఇంతకూ మొత్తం రు 1,217 కోట్లు సహాయం లభించజేశారు.

కేంద్రం ఇవ్వనున్న అదనపుసహాయం రాష్ట్రాలలో వ్యవసాయ, విద్యుచ్ఛక్తి కార్యక్రమాలకు ప్రధానం వినియోగించబడుతుంది. ప్రణాళికాసంఘం ఇటీవల వివిధరాష్ట్రాలకు పంపిన వ్యవసాయ పరిశీలక బృందాలు, ఈ ఏడు వ్యవసాయ కార్యక్రమాలకుగాను రు 19 కోట్ల 30 లక్షలు అదనంగా కేటాయించాలని సిఫార్సు చేశాయి. కొన్నిరాష్ట్రాలు తమకు కావలసిన సాధనసంపత్తిని సమకూర్చుకోగల స్థితిలో ఉన్నాయని తెలిసింది. అయినప్పటికీ మిగతా రాష్ట్రాలకు రు 15 కోట్లు కావలసి వస్తాయి. అంతేకాక, మొదట లయారైన జాతితాలోలేని కొన్నిరాష్ట్రాలకు మరో రు 4 కోట్లు కావాలని అంచనా.

విద్యుచ్ఛక్తి కార్యక్రమాలకోసం కూడా కొన్నిరాష్ట్రాలు అదనపు కేటాయింపులు కోరాయని తెలిసింది. ఇందుకు రు 30 కోట్లు కావలసి ఉంటుందని అంచనా. వీరావాతా ఈ అన్ని అవసరాలకుగాను కావలసినట్లే రు 50 కోట్లు మంజూరు చెయ్యడానికి కేంద్రం అంగీకరించింది.

మసూచిజాడ్య నిరోధ సప్తాహం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 13. రాష్ట్రంలో మసూచిజాడ్య నిరోధ సప్తాహం అక్టోబరు 25 మొదలు 30 దాకా జరుగుతుంది.

పార్లమెంటుకు విజ్ఞాపన పత్రం

కమ్యూనిస్టులచే సమర్పణ: కట్టల బరువు 70 మణుగులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13: పార్లమెంటుకు ప్రజల ఇబ్బందులు తెలియజేసే మహావిజ్ఞాపన పత్రాన్ని సమర్పించడానికి వేలాది కమ్యూనిస్టు కార్యకర్తలు, సానుభూతిపరులు, రాయలీల మైదానంలో చేటి ఉదయంగుమికూడారు. పత్రంపై కోటిమందికిపైగా ప్రజల సంతకాలున్నాయి,

ఈ కార్యకర్తలు వూరేగింపుగా పార్లమెంటుకు వెడతారు. బ్యాంకులు, చమురు— విదేశ వాణిజ్యం, జాతీయం చేయాలని, పెరుగుధరకం రద్దుచేయాలని, కోర్కెలు ఈ పత్రంలో పేర్కొనబడినవి.

అంతకుముందు పార్లమెంటుకు కమ్యూనిస్టు సభ్యులు ఈ పత్రం కట్టలు తీసుకు వచ్చారు. శ్రీ ఎ. కె. గోపాలన్ వాటిని లోక్‌సభ సమాచార కార్యాలయానికి సమర్పించారు. అప్పుడు సభాపతి అక్కడేవున్నారు. ఈ కట్టల బరువు 70 మణుగులని పార్టీ ప్రతినిధి తెలిపారు. ప్రశ్నోత్తరాల పిదప లోక్‌సభలో శ్రీ గోపాలన్ ఈ పత్రాన్ని కమ్యూనిస్టు సభ్యుల పార్టీధ్వనులమధ్య సమర్పించారు. మచ్చుకి కొన్ని కట్టలనుకూడా సభాపతికి అందజేశారు.

మళ్ళింపు సొరంగంద్వారా కృష్ణాడెల్టాకు నీటిసరఫరా

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వాహకమండలి నిర్ణయం

హైదరాబాదు, సెప్టెంబర్ 14: నాగార్జునసాగర్ డాములో కొన్ని తూములు తగ్గించి వాటి స్థానే ఒక కోటిరూపాయల వ్యయంతో మళ్ళింపు సొరంగాన్ని నిర్మించడానికి నాగార్జునసాగర్ నిర్వాహక మండలి ఈమధ్య తీర్మానం చేసింది. ఇది నాగార్జునసాగర్ ప్రాజెక్టులో మూడవ సొరంగం. ఈ మళ్ళింపు సొరంగంద్వారా కృష్ణా డెల్టాకు పంటకు నీరు ఇవ్వనైలాభరున వచ్చి ఉద్యోగములో చేరుతారు.

దానికి ఏర్పాటుచేస్తారు.

నాగార్జునసాగర్ రెండోదశవల్ల లాభించే నెల్లూరుజిల్లా మెట్టతాలూకాలకు ఈ సొరంగం ద్వారా నీరు అందజెయ్యాలని ప్రభుత్వమువారు చూస్తున్నారు. నాగార్జునసాగర్ మొదటిదశ 108 మైళ్ల దాకా కుడికాలవ వెళ్లినప్పుడు నెల్లూరు మెట్టతాలూకాల్లో 1,80,000 యకరాలకు నీరు అందగలదని చెపుతున్నారు.

మద్రాస్, సెప్టెంబరు 13: కేంద్ర పరిశ్రమల మంత్రిత్వము క్రింద అభివృద్ధి విభాగములో ఇంజనీరుగా పనిచేస్తున్న శ్రీ ఎ. వెంకటేశయ్య మద్రాస్ ప్రభుత్వము లో పరిశ్రమల సంచాలకుడుగా చేరనున్నారు. ఈ

చేనేత సహకార సంఘాల అవస్థ

అమ్మకంకాక వస్త్రాలు మిగిలిపోతున్న వైనం: అప్పుకు అభ్యర్థన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 13 ప్రాథమిక చేనేత సహకార సంఘములవద్ద నిల్వబడిపోయిన సరుకు కొనుగోలు చేయడానికిగాను ఆంధ్ర చేనేత సహకార కేంద్ర సంస్థకు రాష్ట్రప్రభుత్వం తక్షణం రు. 15 లక్షలు ఋణం మంజూరుచేయాలని కోరుతూ అనంతపురంజిల్లా చేనేత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సందా నారాయణప్ప నేడొక ప్రకటన చేశారు.

ఆయన తమ ప్రకటనలో ఇంకా ఇట్లా అన్నారు: "ఆంధ్రచేనేత సహకార సంఘములో సుమారు నూటికి 60 మంది చేనేత జీవనము గడపుచున్నారు. మిగతా 40 శాతం మాస్టర్ వీవర్లవద్దను, స్వతంత్రముగాను జీవనము చేయుచున్నారు. చేనేత పరిశ్రమ అభివృద్ధికిగాను భారత ప్రభుత్వము మూడవప్రణాళికలో మన రాష్ట్రమునకు రు 540 లక్షలు కేటాయింపుచేసింది. మొదటి రెండుసంవత్సరములలో రు 120 లక్షల వరకు మన రాష్ట్ర ప్రభుత్వము ఖర్చుపెట్టినది. మూడవ సంవత్సరములో రు 45 లక్షలు మాత్రము కేటాయింపు చేసినారు. ఇది ఎంతమాత్రం సరిపోదు, ఈ సంవత్సరమునకు కనీసం రు145 లక్షలవరకు కేటాయింపును హెచ్చించి ఖర్చుపెట్టిన న్యాయముగా వుండును. వచ్చే రెండు సంవత్సరాలలో ప్రణాళిక కేటాయింపు మొత్తములో మిగిలిన దానిని ఖర్చుపెట్టటకు వీలు కలుగును.

ఆంధ్రచేనేత కేంద్ర సహకార సంఘములో సుమారు ఆరువందల వరకు ప్రాథమిక చేనేత సహకారములు వున్నవి. వాటిలో లయారగుగుడ్డలు అమ్ముడుపోక, ఈ సంఘముల పరిస్థితి స్థంభించి ప్రాథమిక సంఘములనుండి గుడ్డలు కొనుటకు తగినంత ఆర్థికబలము లేకపోవుట వలన కనీసము రు 15 లక్షలు స్వల్ప వాయిదా అప్పు మంజూరు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరివున్నది. ప్రభుత్వం వెంటనే తాత్కాలికపు అప్పు మంజూరుచేసి చేనేత పరిశ్రమకు సహాయము చేయవలసినదిగా విన్నవించు చున్నాము.

"మన ప్రక్కనవున్న మద్రాసు రాష్ట్రము మనతోపాటు పరి సమానముగా మగ్గముల సంఖ్య గల్గినను మూడవ ప్రణాళికలో దాదాపు రు 800 లక్షలు చేనేత అభివృద్ధికి కేటాయింపు చేసుకోగల్గినది. ఈ కేటాయింపు గాకుండా, బయటగూడా కొన్ని మొత్తాలను కేంద్ర ప్రభుత్వమునుండి సంపాదించి చేనేత వృత్తిని పోషించు చున్నారు. అదేవిధముగా మన రాష్ట్ర ప్రభుత్వము గూడా చేనేత అభివృద్ధికి సంబంధించిన కార్యకలాపాలను, చేనేత వృత్తిని అన్ని విధములా ప్రోత్సహించవలెనని కోరుచున్నాను.

శ్రీ బచ్చు సత్యానందం మృతి

రాజమండ్రి, సెప్టెంబర్ 12: రాజమండ్రి నగరంలో ప్రముఖ కలవర్తకుడు శ్రీ బచ్చు సత్యానందం (58) నిన్న ఉదయం స్వగృహంలో స్వర్గస్థులైనారు. వీరికి భార్య, ఇద్దరు కుమారులు, నల్గురు కుమార్తెలు వున్నారు. (స్వ. వి.)

ఉచ్చ సంమండు

"వేంకటేశ్వరఉచ్చసనిర్మూలనాలయం"
పసిపిల్లలనుండి ముసలివారివరకు అన్నిరకముల ఉచ్చసవ్యాధులు నియమముచేయబడును. లేనిచో పీడబ్బు వాపసు యివ్వబడును.
ఉచ్చసప్రవీణ వద్దాం వెంకటేశ్వర్లు,
తెనాలి-2. — (బాంచి: నిమకొండ.

కుటికురా ఆయింట్‌మెంట్
చర్మరక్షణకు శతాబ్దానికి పైగా పేరుమోసింది.

నూట పది సంవత్సరాలు! ఇంత కాలంగా ప్రపంచమంతటా కుటికురా ఆయింట్‌మెంట్ ఉపయోగంలో ఉందన్న మాట!
కుటికురా ఆయింట్‌మెంట్ మచ్చలు తెచ్చే క్రిములను నాశనంచేస్తుంది. సూరేడు కాయలూ, మొటిమలూ మొదలైన వాటిని రూపుమాపి అవి మళ్లీ ఎంతో కాలం వరకు వచ్చే అవకాశం లేకుండా చేస్తుంది. దీనిలోగల క్రిమిసంహార మూలకాలు, ఒరపును, చమట పొక్కులను, పుండుగుర కాట్లనూ నయంచేస్తాయి; కోతలూ, కాల్పులను, గట్టిని మాన్పుతాయి.

కుటికురా ఆయింట్‌మెంట్
కుటికురా టాల్కం పౌడరు దర్శ్యా కొనండి — కుటుంబానికి అంతటికీ ఉపయోగపడే సహజ విధోపయోగ టాల్కం పౌడరు
NATIONAL CO INDIA

ఏస్ అకార్డ్
శ్రేష్టమైన రేడియోలు మరియు ట్రాన్సిస్టర్లు



చిన్న పాకెట్ మాడల్‌లో సహా అనేక రకములు గలవు.
రకలు రు 125 నుండి రు 175.
పన్నులు అదనము
మీ స్థానిక అకార్డ్ వర్తకులను కలుసుకోండి లేక యీ క్రిందివారికి వ్రాయండి.
సింగ్ ట్రేడింగ్ కంపెనీ,
9 క్లాక్స్ రోడ్, మౌంట్ రోడ్. మద్రాసు-2.

RAVI GLYCERINE SOAP

రవి గ్లిజరిన్ సోప్
మీ ముఖ వర్చస్సును, అందమును పెంపొందించుటకు రవి గ్లిజరిన్ సోపును వాడండి. అన్ని కాలములలోను శరీర మృదుత్వమునకును, పసిపాపల కైనను వాడదగినది.
వ్యాపార వివరాలకు:—
ది న్యూస్టార్ & కో., మద్రాసు—21.
SWASTIK

శ్రీ వై. కే. ఎన్. ప్రభాకరరావు, బి.ఏ., మేనేజింగ్ డైరెక్టర్ మెస్సర్స్ ఈస్ట్ ఇండియా టుబాకో కంపెనీ (ప్రైవేట్) లిమిటెడ్ & ప్రెసిడెంటు, ఇండియన్ టుబాకో అసోసియేషన్, గుంటూరు. వీరు పొగాకు పరిశ్రమలో వ్యాపార వసతులు అభివృద్ధి పర్చుటకై ఈ నెల 15వ తేదీ ఇంగ్లాండు, ఐరోపా దేశముల పర్యటనకు విమానములో వెళ్ళుచున్నారు.



గంటల పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ భాద్రపద మాస శుక్ల త్రయోదశి

1963 సం॥ సెప్టెంబరు 15 ఆదివారం

అ॥ త్రయోదశి రా. 12-58; ఆశ్లేష మ. 3-52; శేష వర్జ్యం ప 6-1 కు; వర్జ్యం తె. 4-22 ల.

॥ చతుర్దశి సెప్టెంబరు 16 సోమవారం సో॥ చతుర్దశి రా. 1-27; మఘ సా. 4-51; శేష వర్జ్యం 6-1 కు; వర్జ్యం రా. 1-19 ల 3-1 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పొరపర యుపకారియు. తన
పొరులకు నవి సేయుచుని!
పొరలుయనుము పరమధర్మపథములకెల్లన్.
(సమాధారము)

శ్రీ శోభకృన్నామ సం॥ భాద్రపద మాస శుక్ల త్రయోదశి

అదివారం

కెనెడీ ప్రకటన

భారతదేశంపై చైనా మళ్లీ ఈ శిశిర ఋతువులో దాడి చేయవచ్చునని అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ భయం వెల్లడించారు. 50 కోట్ల జనాభా గల దేశం ఛిన్నాభిన్నమై పోకుండా పాలుగాకుండా సహాయపడుతుందన్న [illegible] పునరుద్ఘాటించారు. [illegible] సందర్భంలో మీంచ [illegible] అమెరికా ఇప్పుడు [illegible] పరిస్థితిలో పడిం[illegible] భారతదేశానికి ఏ సహాయం చేసినా చిన్న దేశమైన పాకిస్తాన్‌కు దెబ్బ తగులుతుందని అనడంతో శ్రీ కెనెడీ వ్యక్తం చేసిన ఆందోళనకు, ఇచ్చిన హామీకి అర్థం లేకుండా పోయింది. ఇన్నాళ్లూ భారత దేశానికి ఇచ్చే ఆయుధ సహాయంపై పాకిస్తాన్ లేవదీసిన అభ్యంతరాలు ఏమీ చేసేందని, పాకిస్తాన్ [illegible] వలలో అమెరికా [illegible] అని దీనివల్ల స్పష్టమైంది. [illegible] లో భారతదేశంపై చైనా దురాక్రమణ చేసినప్పుడు [illegible] ముందు ఆ దురాక్రమణను ఖండించింది అమెరికా మే. 62 అక్టోబర్ దండయాత్ర సమయంలో అడిగిన దే[illegible]గా హుటాహుటిన కొంత [illegible] యాన్ని ఉరికించిన దేశాలలో అమెరికాదే అగ్రస్థానం. నాటి మన ఇండియా - నేటి వరకూ అన్ని విధాలా భారతదేశాన్ని ఆదుకొంటామన్న హామీలకు కొదువలేదు. ఇటీవల రాధాకృష్ణన్-కెనెడీ, మాక్మిలన్-కెనెడీ సంయుక్త ప్రకటనలలో ఈ హామీల పునశ్చరణ జరిగింది. ఏటన్నింటి నిబట్టి, ఈ పాటి చైనా దండయాత్ర జరిగితే దానిని తట్టుకునేట్లుగా అమెరికా తోడ్పడటం ఖాయమన్న భరోసా ఒకటికలిగింది. ఇప్పుడు భారతదేశాన్ని, పాకిస్తాన్‌ను ఒకే గాటకట్టి శ్రీ కెనెడీ మాట్లాడుతున్నారంటే, ఏ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని భారతదేశానికి ఆయుధ సహాయం చేయాలని నిశ్చయించుకున్నారో ఆ లక్ష్యాన్ని పూర్తిగా మరచిపోయినట్లు అనిపిస్తుంది.

చైనా దురాక్రమణకు నిరసనగా భారతదేశానికి ఇచ్చే ఆయుధ సహాయంవల్ల, భారత పాకిస్తాన్ల మధ్య తులాబల సంబంధం వ్యత్యస్తమై పోతుందని శ్రీ కెనెడీ అభిప్రాయపడుతున్నారు. ఈ రెండు దేశాలమధ్య తులాబల సంబంధం ఏ దామాషాన ఉండాలో, అందుకోసం తాము చేయవలసిం దేమిటో ఆయన వివరించలేదు. దేశవిభజన సమయంలో భారత పాకిస్తాన్‌ల సైనికబలాలు 3:1 దామాషాన ఉండేవి. కాని అనంతరం పాకిస్తాన్ సెంటో, సీటో సైనిక కూటాలలో చేరడంతో ఇంతవరకూ అమెరికానుండి శీఘ్ర వేగాధిగామియైన విమానాలుసహా అత్యంతనవీనము శక్తివంతము అయిన ఆయుధ సామాగ్రి, 100 కోట్ల డాలర్ల విలువగలది పాకిస్తాన్‌కు సమకూరింది. పాక్ సైనిక శక్తి అపారంగా పెరిగి, భారత పాకిస్తాన్ల మధ్య దేశ విభజన నాటి సైనికశక్తి దామాషా ఏనాడో మారిపోయింది. బలాబలాలు తారుమారవడం తమ భద్రతకు ముప్పనని భారత దేశం అనాడు వ్యక్తంచేసిన భయాందోళనలను అమెరికా లెఖ్ఖ చేయలేదు. పాకిస్తాన్‌కిచ్చే ఆయుధాలు, భారత్ పై ప్రయోగింప బడవన్న హామీతో సరిపుచ్చింది; ఆ హామీతో సంతృప్తిపడి భారతదేశం ఊరుకున్నది; మరి ఇప్పుడు భారత దేశానికిస్తున్న ఆయుధాలు, చైనా నిదర్శోడనికేనని తాము చెబుతున్నప్పుడు ఆ సంగతి పాకిస్తాన్‌కు అమెరికా ఎందుకు నచ్చచెప్పలేక పోతున్నదో అర్థం కాదు. ఒక దురుద్దేశ్యాన్ని మనస్సులో పెట్టుకుని అమెరికా హామీని పాకిస్తాన్ తిరస్కరిస్తే, ఆ ఫలితాన్ని భారతదేశం అనుభవించవలసిందేనా?

ఇంతకూ, పాకిస్తాన్‌కు గట్టిగా నచ్చచెప్పి ఒప్పించడానికి ప్రయత్నించకపోవడంలో భారత దేశం ఏనాటికైనా పాకిస్తాన్ పై దురాక్రమణ చేస్తుందన్న నమ్మకంలో అమెరికాకుకూడా కలిగి నట్లుంది. భారత పాకిస్తాన్లమధ్య విభేదాలు తీవ్రంగా ఉన్నందున కాశ్మీర్ సమస్య తేలకపోయినందున, ఈ అవకాశం ఉన్నదని అనుకొంటున్నట్లు కెనెడీ మాటలవల్ల వ్యక్తమైంది. పాకిస్తాన్ వైగాని, మరే దేశంపైగాని తనకు దురాక్రమణ వాంఛ లేదని, కాశ్మీరేగాదు మరి ఏ సమస్యనైనా శాంతంగా పరిష్కరించుకోవాలనే విధానానికి తాము కట్టుబడి ఉన్నామని భారతదేశం ఎన్నోసార్లు ప్రపంచానికి ఎలుగెత్తి చాటింది. పాకిస్తాన్‌కు నిజంగా అటువంటి భయంఉంటే నిర్బంధ సంధికి సిద్ధమని చెప్పింది. అయినా పాకిస్తాన్ ఇటువంటి సంధికి ఒప్పుకోడంలేదు. కాశ్మీర్ కోసం యుద్ధానికైనా సిద్ధమని బెదరిస్తోంది. అంటే దురాక్రమణ వాంఛ ఎవరికున్నదీ ఈ సందర్భంలో తులాబల సంబంధాన్ని గురించి పాకిస్తాన్ పెట్టిగోలకు అర్థమేమైనది అమెరికా ఆ మాత్రం గ్రహించలేక పోయిందా?

కాశ్మీర్ సమస్య తేలితే ఉభయదేశాల సంబంధాలు బాగుపడతాయని శ్రీ కెనెడీ అన్నారు. ఇదొక్కటే సమస్య గాకపోయినా, ఇది తీరితే చాలా సులువు. మెరుగయ్యేమాట నిజమేగాని, గత ఆరు నెలలుగా ఇందుకోసం సాగించిన ప్రయత్నం వృథా అవడానికి బాధ్యులెవరు? కాశ్మీర్‌లో యుద్ధవిరమణ కేవలం శాశ్వత పరిష్కారంగా ఉద్భవించి, దురాక్రమణ ఫలితాన్ని పాకిస్తాన్ అనుభవించగలిగేటంతవరకూ భారతదేశం వెళ్ళింది. పరిష్కారం కేవలం కాశ్మీర్‌ను మార్చిగా పాకిస్తాన్‌కు కట్టబెట్టాలనడం న్యాయంతో భారతి సార్వభౌమాధికారాన్ని త్యజించి, దురాక్రమణ ఫలితాన్ని పాకిస్తాన్ అనుభవించగలిగేటంతవరకూ భారతదేశం వెళ్ళింది. పరిష్కారం కేవలం కాశ్మీర్‌ను మార్చిగా పాకిస్తాన్‌కు కట్టబెట్టాలనడం న్యాయంతో భారతి సార్వభౌమాధికారాన్ని త్యజించి

బంగారం అక్రమ రవాణా పెరిగివుండవచ్చు: టి. టి. కె.

మండలిని రద్దుచేసే సూచన: 14 పన్నెలు మించిన నగలు తయారీకిబహుశా అనుమతి

న్యూఢిల్లీ సెప్టెంబర్ 13:

స్వర్ణనియంత్రణ నియమావళి మూలంగా భారత్‌లోనికి బంగారం అక్రమ రవాణా ఈమధ్య తగ్గిందని చెప్పడం కిష్టమేనని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి అన్నారు. అక్రమ వ్యాపారస్థులు అక్రమ రవాణాకు కొత్త మార్గాలు కనిపెట్టినందున బహుశా అక్రమరవాణా పెరిగి వుండవచ్చునని ఆయన అన్నారు.

అర్థికనేరాలకు సంబంధించిన పార్లమెంటు సభ్యుల సంప్రతింపుల సంఘ సమావేశంలో శ్రీ కృష్ణమాచారి ప్రసంగిస్తూ స్వర్ణ నియంత్రణ నియమావళి లక్ష్యాలపై దర్యాప్తు జరిపిన అధికార సంఘంనుంచి నివేదిక నేడో రేపో రాగలదని అనిపిస్తుందన్నారు.

వివేచనాస్పష్టత ఏర్పడిన మీదటనే ప్రభుత్వం తగు నిర్ణయాలు చెయ్యగలదని, ఏప్రిల్‌వారలో పార్లమెంటులో తనొక ప్రకటన చెయ్యగలనని శ్రీ కృష్ణమాచారి తెలియజేశారు.

స్వర్ణ నియంత్రణబోర్డు రద్దు కాగలదని దానిసిబ్బందులు సెంట్రల్ ఎక్సయిజ్ ఆఫీసర్లకు అప్పజెప్పగలరని అనుకొంటున్నారు.

అంగీకార 14 వన్నె బంగారంకంటె ఎక్కువన్నె బంగారంతో నగలు చేసుకొనగల అధికారాన్ని స్వర్ణకారులకు కల్పించవచ్చునని కూడా తెలుస్తున్నది.

ఈ సంఘం నేడు బంగారపు నిబంధనలు గురించి, భరల విధానం గురించి, జీవితీమా సంస్థ పెట్టుబడుల గురించి, రాష్ట్రాలకు పంచవర్ష ప్రణాళికలక్రింద అప్పులనుగురించి వాటి సమాళ్ళనుగురించి ఈ సంఘం చర్చించింది. ఈ చర్చల సందర్భంలో ఒక సభ్యుడు మనర్ల నియంత్రణ మండలి అధ్యక్షుడు శ్రీ కోటక్ భవిష్యత్ ఏమిటని అడుగగా, శ్రీ కోటక్ రాజీనామాచేస్తానని ఒకఉత్తరమూ ఆ వదలిపోవుండి పనిచేస్తూనే వుంటానని ఇకొక పత్రరమూ వ్రాశారని శ్రీ కృష్ణమాచారి తెలియజేశారు.

మద్రాస్ రష్ట్రంలో నిరుద్యోగులైన స్వర్ణకారుల పునరావాస సౌకర్యాలనిమిత్తం తగినంత మొత్తాన్ని ఆ రాష్ట్రప్రభుత్వానికి కేంద్రం యివ్వలేదని ఒక మద్రాస్ సభ్యుడు ఫిర్యాదుచేశారు. అంతేగాక జాతీయజీవితభీమా సంస్థ తన నిధులను ఒకేప్రాంతంలో పెట్టుబడి పెట్టడంకూడా తగదని ఆయన సూచించినట్లు తెలుస్తున్నది.

[illegible] పెట్టుడు కొని మార్కెటులో [illegible] వ్యక్తులు తాను కుదవపెట్టుకొన్న వాటా ఎన్. ఐ. సి. అమ్మకాలకుకూడా ఈ సభ్యుడు సూచించినట్లు తెలుస్తున్నది.

ఈ ఈ విషయాలను గురించి పరిశీలించగలమని ఆర్థికమంత్రి పోలీ యిచ్చినట్లు తెలుస్తున్నది.

ధరల విధానం విషయంలో ఈ సంఘం సభ్యులు పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలను వ్యక్తీకరించినట్లు తెలియవస్తున్నది. ఒక సభ్యుడు ప్రత్యేకాణంవల్ల ధరలు పెరిగాయని అనగా ఇంకొక సభ్యుడు నిత్యావసరవస్తువులమీద పరోక్షమైన సుంకాలను అధికంగా విధించడంచేత ధరలు పెరిగినట్లు వాదించారట.

ఆర్థికమంత్రి ఈ సమస్యలకు జవాబిస్తూ ఉత్పత్తిని అధికంచేస్తే ఈ రకమైన అన్నివిధ సమస్యలు తీరిపోగలవని అన్నారని, ఉత్పత్తి అధికరావడం కంట్రోళ్ళ పద్ధతిని అమలుపరచడం ఎప్పటికి విజయమైనట్లు తెలుస్తున్నది.

కేంద్రం రాష్ట్రాలకు యిచ్చిన అప్పుల తీర్మానం విషయంలో ఉదారంగా వ్యవహరించాలని, అప్పులు తీర్చలేని కష్టాలలో రాష్ట్రాలు పడినప్పుడు గడువుగా ఆ అప్పులను తీర్మానం చెయ్యాలని పట్టుబట్టడం తగదని కోరినట్లు తెలుస్తున్నది.

ఆర్థికమంత్రి ఈ సూచనలుగురించి మాట్లాడుతూ కేంద్రం రాష్ట్రాల విషయంలో ఉదారంగానే వుంటున్నదని, సామ భారంలో వారి సంగతులుగురించి పరిశీలిస్తుందని హామీ యిచ్చారు. అయితే రాష్ట్రాలు అప్పులు తీర్చలేనిపక్షాన కేంద్రం అప్పులు యిస్తూ పోవడం సాధ్యంకాదన్నారు.

బెంగుళూరు, సెప్టెంబరు 12: సోషలిస్టు పార్టీ జాతీయ సంఘం సెప్టెంబరు 21, 22 రోజులలో అలహాబాదులో సమావేశమవుతుందని పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజ్ నారాయణ్ ఇచ్చట పత్రికా ప్రతినిధులకు చెప్పడి చేశారు.

ప్రభుత్వ పరిశీలన సక్రమ నిర్వహణ

పైవారం పార్లమెంటులో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13. ప్రభుత్వరంగం ప్రభుత్వంలో సక్రమమైన పరిశీలనకు నిర్వహణ పద్ధతులు అమలుచేసేందుకు తమ తీసుకోబడుతున్నట్లు మరికొన్ని వివరాలు మీ టో నూచిస్తూ వచ్చేవారంలో తమొక ప్రకటన చేయవచ్చునని ఉక్కు, భారీపరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభలో చెప్పారు.

ప్రభుత్వరంగంలోని సంస్థల నిర్వహణను అభివృద్ధిపరచేందుకు ప్రభుత్వం రూపొందించిన పరిపాలనలు లేదా నిర్ణయాలు ఏమిటో తెలుసుకోగోరుతున్నామంటూ శ్రీ హెచ్. సి. మధుర్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈ విషయం చెప్పారు.

ఈ సందర్భంలో అధికారుల సంఘం ఒకటి చేసిన సిఫార్సులు ఇంకా పరిశీలనలో ఉన్నాయని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

ప్రాజెక్టుల నిర్వహణలో ఆలస్యం జరిగితే "చాలామంది తలలు ఎగురుతాయ"టూ మంత్రి ఇటీవల చేసిన ప్రకటనను శ్రీ మధుర్ ఆయన (మంత్రి) దృష్టికితెచ్చారు.

ఒక ప్రాజెక్టు నిర్వహణలో ఆలస్యక జరిగినందుకు అప్పటే ఒక తల ఎగిరిందని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

ఎరువుల ఫ్యాక్టరీల స్థాపన సమస్య

ప్రైవేటురంగం నిరుత్సాహం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13: ఎరువుల ఫ్యాక్టరీలను స్థాపించే విషయంలో ప్రైవేటు రంగం నిరుత్సాహాన్ని ప్రదర్శిస్తున్నట్లు భారీ పరిశ్రమలమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభకు తెలియజేశారు.

అందువల్ల ఎరువుల వుత్పత్తికి పరస్పన్నాహాలు ప్రభుత్వరంగంలోనే కొనసాగవలసి వుంటుందన్న అర్థంతో వ్యవహరించవలసిన అవసరం ఏర్పడుతున్నదనిగూడా ఆయన తెలియజెప్పారు.

సభ్యులు వేసిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ, మూడవ ప్రణాళికలో ఎరువుల ఉత్పత్తిలో ఏర్పడనున్న లోటును భర్తీ చేయడం కష్టం అని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

ప్రైవేటురంగంలో ఈ ఫ్యాక్టరీలు నిర్మించడానికి ప్రతిబంధకాలుగావున్న కారణాలను వివరిస్తూ, వారికి విదేశీకరెన్సీ సహాయంగాని, నిర్మాణానికు అవసరమైన వరవడిగాని లభించకపోవడం ముఖ్యంగా గమనించదగిన విషయం అని ఆయన అన్నారు.

అమెరికాకు భారత్ మిల్లువస్త్రాలఎగుమతి

2 సంవత్సరాలలో పెద్ద అభివృద్ధి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13: భారత దేశంనుంచి అమెరికాకు మిల్లువస్త్రాల ఎగుమతి అనిశ్చితంగా పెరుగుతున్నది. 1961 లో 69 లక్షల డాలర్లుగా ఎగుమతికాగా, 1963 జనవరి-జూన్ రెండుమధ్య 258 లక్షల డాలర్లుగా ఎగుమతి అయినట్లు అంతర్జాతీయ వ్యాపారశాఖామంత్రి శ్రీ సుబాయ్ షా నేడు లోక్‌సభలో చెప్పడమేకాక, గత 15 ఏళ్లలో కాశ్మీర్ సాధించిన శాంతిని పురోభివృద్ధిని నాశనం చేయడమే అవుతుంది.

అణ్వస్త్రపాటుసరీక్షల పరిమితినిషేధంపై మాస్కో ఒప్పందం జరిగిన తరవాత శ్రీ కృష్ణమేనన్ తో ప్రత్యేకంగా మొట్టమొదటి గోష్ఠి జరిపారు. దానిలో ఆయన అమెరికా తన ఆయుధబలం తగ్గించుకొన్నా తగ్గించుకోకపోయినా రష్యా తన ఆయుధోత్పత్తి తగ్గించుకుంటుందని నొక్కి వక్కాణిస్తూ 'నిరస్త్రీకరణంలో మీతో మేము పోటీ పడతాము. కాని యుద్ధోత్పత్తి స్వభావరాలతో మాత్రం పోటీ చెయ్యము' అని అన్నారు.

ఈ గోష్ఠి నల్ల సముద్రతీరంలో క్రుశ్చేవ్ క్రీడా సరోవరం సమీపంలో జరిగింది. అది చాలా సాగసులైన సరస్సు. దాని చరిత్ర విశేషాలు కొన్ని ఆయన మాతో ఈ గోష్ఠిలో పాల్గొన్న శ్రీమతి అగ్నెస్ మేయర్‌కు చూపించారు. కమ్యూనిస్టు నాయకుడు క్రుశ్చేవ్ నిర్మొహమాటంగా ఎంతో అప్యాయంగా ప్రసంగించారు. రష్యా, అమెరికాల మధ్య ఇటీవల ఏర్పడిన మైత్రికి నీరిధంగానైనా భంగం కలగకూడదన్న దృష్టితో ఎంతో మెళకువతో సంభాషించారు. ఈ సందర్భంలో ఆయన బెర్లిన్, క్షిపణుల సమావేశం అవకాశము, స్పర్శీయ పాస్ జాన్, లక్సెంబర్గ్ దుర్గాక్రమణ అన్న వ్యవహారాలు కూడా చర్చించారు.

వెనక ఒకప్పుడు ప్రెసిడెంట్ కెనెడీ అమెరికా నిమాన శాఖాధిపతి జనరల్ కర్టిస్ లెమేను మందలిస్తూ 'రష్యా నగరాలను అణేకసేల పర్యాయాలు సర్వ నాశనం చెయ్యగల శక్తి సైన్యాధికారులు కక్కురలే' దని అన్నారు. ఆ విషయం నేను ఉట్టంకించగా తరవాత శ్రీ క్రుశ్చేవ్ తమ ఏకపక్ష నిరాయుధీకరణ నిశ్చయం వెల్లడించారు. ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇలాగ అన్నారు:

'జనరల్ లెమేకు తమ ఆయుధాల సర్వనాశక శక్తి సమగ్రంగా తెలుసును. అయితే ఆయన ఆయుధోత్పత్తి గుత్తదారుల ఒత్తిడిలో ఉన్నారు. ఆ గుత్త వ్యాపారులు ఆయుధాల అధికోత్పత్తికి కావలసిన కంట్రాక్టుల కోసం తహతహ లాడుతున్నారు. అమెరికా ఆయుధాల ఉత్పత్తి బడ్జెట్ తగ్గించినా తగ్గించకపోయినా మేము మా ఆయుధాల బడ్జెట్ తగ్గించేస్తున్నాము. మాకు కావలసినన్ని మారణాయుధా లుండడమే దీనికి కారణం. కోట్లకొద్దులుగా డాలర్లున్నాయి కనక మీరు ఇష్టం వచ్చినట్టు ఆయుధాల మీద ఖర్చు పెడతారు. కాని మేము అలాగ ఖర్చుపెట్టి దలుచుకోలేదు. అయితే ఆర్థిక రంగంలో మాత్రం మీతో పోటీ పడతాము. కాని ఆయుధాల ఉత్పత్తిలో మాత్రం పోటీ చెయ్యదలుచుకోలేదు.'

ఇదే సందర్భంలో శ్రీ క్రుశ్చేవ్ ఇంకా ఇలాగన్నారు: 'అమెరికా రష్యాని అనేక పర్యాయాలు నాశనం చెయ్యగలదని శ్రీ కెనెడీ అన్నట్టున్నారు. ఎన్ని పర్యాయాలో వాకు లివ్వగా జ్ఞాపకంలేదు. ఇలాగే రష్యా అమెరికాని అనేక పర్యాయాలు నాశనం చెయ్యగలదని కూడా శ్రీ కెనెడీ అన్నారు. దీనిని అన్ని ఆయుధోత్పత్తిలో పోటీ పట్టి అనండి చెప్పుమని నేనన్నాను. 1964 లో మా ఆయుధాల బడ్జెట్ వెనకటి సంవత్సరంలో లాగే ఉంటుంది. కాని కొంచెం తగ్గవచ్చును. 1965 లో ఈ ఖర్చు ఇంకా తగ్గిస్తాము.

'రెండు సంవత్సరాలకు పూర్వం ఆయుధాల తగ్గింపు విషయంలో మాలో మేము కర్తవ్యించుకున్నాం. అప్పుడు రష్యాలో మాఅధికారులతో కొందరు జెనీవా సమావేశం చర్చలతో నిరాయుధీకరణానికి ముడిపేస్తే బాగుంటుందని అన్నారు. కాని చిట్టచివరికి మేము ఏకపక్ష నిరాధీయుకరణమే మంచిదని నిశ్చయించుకొన్నాము. నిరాయుదీకరణానికి, జెనీవా చర్చలకు ముడిపెడితే ఏ సమస్య ఏ మాత్రము లెగదని మాకు తెలుసును. ఆ చర్చ లింకా సాగుతూనే ఉన్నాయి. కాని మా అంతట మేమే ఆయుధోత్పత్తి తగ్గించివేశాము. దీని వల్ల ఎంతో ధనరాశి ఆదాచేశాము. అయినా మా యుద్ధశక్తి క్షీణించలేదు. సైగా ఇంకా ఎక్కువయింది. సైన్యాధికారుల కొక్కొక్కవుడు ఎక్కడ ఆగాలో కూడా తెలియదు.'

పైన ఉదాహరించిన ప్రసంగాన్నిబట్టి ఎర్ర సైన్యం నాయకులలో శ్రీ క్రుశ్చేవ్ వాదోపవాదాలు కొనసాగిస్తున్నారన్న వార్తలు ధ్రువపడ్డాయి. తమ సైన్యాధికారులు అణ్వాయుధ పోటువ పరీక్షలు జరపమని కోరుతున్నట్టు సూచనగా ఆయన రెండవ పూర్వం వారో జరిపిన గోష్ఠిలో అన్నారు. క్యూబాలో రాకెట్లుంచవలసినదని ఎర్ర సైన్యాధికారులు పట్టుపట్టినట్టు క్యూబా సమస్య సమయంలో వార్తలు పొక్కాయి.

రెండేళ్లకు పూర్వం మేము సరిగా ఈ క్రీడా సరస్సు తీరంలోనే ప్రసంగించుకొన్నాము. అప్పు డాయన ధోరణి ఇంకో విధంగా ఉంది. సరిగా అదే సమయంలో వియన్నాలో శ్రీ కెనెడీకి ఆయనకి సమర్థన జరిగిన సంధానాలు లిన్నగా కొనసాగలేదు. అంతకుముందే అమెరికా అధ్యక్షుడు ఎక్కువ సైన్యాలు పశ్చిమ జర్మనీకి పంపించారు. చాలా దూరం పోగల యుద్ధ విమానాలు ఉప్పల్తికోసం బడ్జెట్ బాగా పెంచారు. ఆ సందర్భంలో శ్రీ క్రుశ్చేవ్ వాతో ఇలాగ అన్నారు:

'శ్రీ కెనెడీ యువకుడు. ఆయన వైఖరి నాకు బోధపడడంలేదు. అధికారానికి వచ్చినప్పటినుంచి ఆయన రెండుసారులు సైన్యం బడ్జెట్టు పెంచారు. అయితే పశ్చిమ జర్మనీలో ఉంచిన ఒక్కొక్క అమెరికా సైనికునికి ఎదురుగా మేము ఇద్దరేసి రష్యన్ సైనికులను నిలబెట్టగలం.''

కాని ఇప్పుడు కెనెడీ యెడల క్రుశ్చేవ్ ఎంతో సుహృద్భావం వ్యక్తీకరించారు. ఆయనను రష్యా పౌరు లందరు నిజిలా నెర్జియే

శ్రీ

డ్రూ పియర్సన్

విచ్ అని పిలుస్తారు. కెనెడీని మాస్కాకు ఆహ్వానించే అవకాశాన్ని గూర్చి నేను ప్రస్తావించగా పిమ్మట ఆయన ఇది కెనెడీ అలోచించవలసిన వ్యవహారమనీ, తాము కాక వ్యవహారం ఇంకోకరు కూడా నిశ్చయించవలసి ఉన్నదనీ ప్రస్తుతానికి దీనికి లిన్నని సమాధాన మేది చెప్పలేమనీ అన్నారు.

ఇక నిరస్త్రీకరణ సమావేశాన్ని గురించి ప్రస్తావిస్తూ ఆ సభలో పాల్గొనేవారు అంతర్ముఖులై వ్యవహరిస్తే దానికి తమ అభ్యంతర మేమి లేదని సమాధానం చెప్పారు.

వెనక నల్ల సముద్ర తీరంలో గోష్ఠి జరిగినప్పుడు బెర్లిన్ సమస్య తారాజభానికి వెళ్ళింది. ఆ సమయంలో క్రుశ్చేవ్ ఆ సమస్యపై కొంత ఆవేశంతో ప్రసంగించారు. ప్రస్తుతం జర్మనీ సమస్య ఐరోపా శాంతికి కీలకమని అన్నా ఛప్పు డాయన కొంత సానుభూతితో సంభాషించారు. క్రుశ్చేవ్ ప్రసంగం ఈ విధంగా కొనసాగింది.

'ఈ జర్మనీ సమస్య ఎపెండిసైటిస్ వంటిది. ప్రతి వ్యక్తికి అది ఆపాయకరమైనదని తెలుసును. కాని, రోగులకు శస్త్రచికిత్స అంటే రుచించదు. వారు ఇష్టం వచ్చినట్టు తిరుగుతూ రోగం పెంచుకొంటారు. అందరు జర్మనీ సమస్య పరిష్కరించాలనే అంటారు. దానివల్ల రష్యా అమెరికాల మధ్య సామరస్యమే కాక, అన్ని దేశాల మధ్య సుహృద్భావం పెంపొందుతుంది. ప్రెసిడెంట్ కెనెడీ అభిలాష కూడా ఇదే అని నా నమ్మిక. పశ్చిమ బెర్లిన్ ప్రజ ఇష్టం వచ్చినట్టు తమ భవిష్యత్తు నిర్ణయించుకోవడం సహేతుకమే. కాని, అడినోవర్ దీనికి అడ్డు తగులుతున్నారు. కెనెడీకీ, డిగాల్‌కు మధ్య వేరాలు కొనసాగిస్తున్నారు. ఇందువల్ల బెర్లిన్ ఒక పావుగా మారిపోయున్నది. అయినా మనం యుద్ధం తప్ప మరి గత్యంతరం లేదని భావించడం పట్టి అసహ్యాసయిన సంగతి. ఆడినోవర్ కోరే హక్కుమీద మనం పరాయి కోవడం ఎందుకు?'

బెర్లిన్ సమస్య పరిష్కారం విషయంలో మీ అభిప్రాయ మేమని ప్రశ్నించిన పిమ్మట శ్రీ క్రుశ్చేవ్ ఇలాగ సమాధానం చెప్పారు:

'రెండు జర్మనీ రాజ్యాల మధ్య ఒక సంధి ఒప్పందం జరగాలి. ఈ రెండు జర్మనీల తోను పశ్చిమ జర్మనీ పెట్టుబడిదారీ విధానంవైపు పురోగమిస్తున్నది. తూర్పు జర్మనీ సామ్యవాదం వైపు పురోగమిస్తున్నది. అయితే మనం వాటి భవిష్య నిర్ణయాల విషయం వాటికే వదిలివెయ్యాలి. మనం వాటి రెంటికి మధ్య ఉన్న మార్గాలను పూచీ ఇచ్చే ఒప్పందంమీద సంతకాలు పెట్టాలి. అంతేకాదు, వాటి అంతరంగిక వ్యవహారాలలో కూడా జోక్యం కలిగించుకోకూడదు. పశ్చిమ జర్మనీకి తన యిష్టం వచ్చినట్టు అభివృద్ధి పొందడానికి తగిన అవకాశం కలిగించాలి. ఇది సహేతుకమైన పరిష్కార మార్గం కాగలదు. రెండు జర్మనీల హక్కులకు సమాత్రము భంగం కలిగించదు. పైగా వాటికి తమ యిష్టం వచ్చిన పద్ధతులలో అభివృద్ధి పొందడానికి తగిన అవకాశాలు కలిగిస్తున్నది. మేము జర్మనీ సామ్యవాద దేశం కావాలని కోరుతున్నాము. మీరు పెట్టుబడిదారీ విధానం కల దేశంగా మారిపోవాలని అభిలషిస్తున్నారు. ఇది నట్టి గుండ్ల బల్ల సమావేశంవల్ల సాధ్యపడదు.'

నాకీ తుది వాక్యం అనువాదం లిన్నగా బోధపడలేదు. కనక వివరించవలసినదని అడిగాను. దానిమీద శ్రీ క్రుశ్చేవ్ తిరిగి ఇలాగన్నారు:

'సన్న మీరు లిన్నగా అర్థం చేసుకోలేదు. నేను అధిక్షేపగర్భితంగా మాట్లాడాను. గుండ్రబల్ల ఆకారంలో దీని కేవిధమైన సంబంధము లేదు. దాని ఆకృతిని గూర్చి చర్చించనందువల్ల కూడా ప్రయోజనమేమి లేదు. ఇటువంటి సమావేశంలో ఏ పక్షంవారు ఇతరులు చెప్పినదాని కంగీకరించరు. కనక శాంతిసంధిమీద సంతకాలు పెట్టి తూర్పు పశ్చిమ జర్మనీలకు వాటి భవిష్యత్తు నిర్ణయించుకునే అవకాశం కలిగించాలి.'

'దీనినిబట్టి పశ్చిమ జర్మనీ పునరేకీకరణం కావాలని పట్టు పట్టడని అర్థం చేసుకోవచ్చునా?' అని మా గోష్ఠిలో పాల్గొన్న శ్రీమతి అగ్నెస్ మేయర్ ప్రశ్నించారు. అప్పైన శ్రీ క్రుశ్చేవ్ తిరిగి ఇలాగన్నారు:

'అవును. అంతే. అయితే మనం జర్మనీ శాంతి ఒప్పందంలో ప్రజల జాతీయతా యాలు సఫలమయ్యేటట్టు చూసుకోవచ్చును. రెండు జర్మనీల మధ్య ఒప్పందం కుదిరితే అవి రెండు తిరిగి ఏకం కావచ్చును. ఏ ప్రాతిపదికమీద రెండు జర్మనీలకు ఒప్పందం జరగాలి? అన్న ప్రశ్న ఉదయించగానే పరిష్కరించవచ్చును. ఆ ఒప్పందం పెట్టుబడిదారీ విధానమీద నయినా, సామ్యవాద విధానంమీద నయినా జరగవచ్చును. ఇది రెండు జర్మనీలు తమలో తాము స్వయంగా తేల్చుకోవలసిన వ్యవహారం.'

'శ్రీ డీన్ రస్క్‌తో కొనసాగిన సంభాషణలో ఈ విషయంలో ఏమయినా అభివృద్ధి సాధించారా?' అని నేను తిరిగి ప్రశ్నించాను. దీనికి శ్రీ క్రుశ్చేవ్ ఇలాగ సమాధానం చెప్పారు:

'లేదు. మేమీ విషయంలో ఒండొరుల అభిప్రాయాలు రెయుకోలేదు. అణ్వాయుధాల నరికిపిత ఒప్పందం వ్యవహారం పరిష్కార వయ్యేవరకు ఈ సమస్య సంగతి ప్రస్తావించకూడదని నిర్ణయించుకొన్నాము. అప్పైన ఇతర సమస్యలను గూర్చి ఆలోచించవచ్చునని అనుకొన్నాము. కాని నాటో కూటమి, వార్సా సంధి రాజ్యాల మధ్య నిరాక్రమ సంధి విషయం కొంతవరకు చర్చించుకున్నాము. అయితే ఈ విషయంలో నిర్ణయాలేవి జరుగలేదు. కాని మర్లీ కలుసుకుని ఈ విషయాలు చర్చించుకోవాలని నిశ్చయించుకొన్నాము. అంతే.'

'అయితే ఫలానా వ్యవహారం ముమ్మరంగా చర్చించుకోవాలన్న విషయంపై నిశ్చయం మేమైనా జరిగిందా?' అని నేను తిరిగి ప్రశ్నించాను. దానిమీద శ్రీ క్రుశ్చేవ్ ఇలాగన్నారు:

'ఈ వ్యవహారాలలో ఒకదానితో వేరొకదానికి సంబంధమేమీ లేదు. కాని జర్మనీ వ్యవహారం పెద్ద సమస్య కనక అది ముందు చర్చించుకోవడం చాలా అవసరం. నిరాక్రమణ సంధి వ్యవహారం నైతిక మయినది. కనక దాని సంధి వ్యవహారం చాలా తేలిక.'

నేను గత సంవత్సరం పశ్చిమ జర్మనీ మేయరు విల్లీ బ్రాంట్‌తో ఒక గోష్ఠి జరిపాను. దానిలో ఆయన అణ్వాయుధాల నియంత్రణ సంస్థలో కొంతభాగం పశ్చిమ బెర్లిన్‌లో ఉంచడం మంచిదని అన్నారు. ఆ గోష్ఠి సంగతి నే నిప్పుడు ఉట్టంకించి దానిమీద మీ అభిప్రాయ మేమని అడిగాను. అప్పైన శ్రీ క్రుశ్చేవ్ ఇలాగన్నారు:

'అణ్వాయుధాల నియంత్రణ సంస్థలో కొంత భాగం పశ్చిమ బెర్లిన్

ఆంధ్రపత్రిక స్వాతంత్ర్యదినోత్సవ సంచిక

ఆంధ్రపత్రిక - ఆదివారం సెప్టెంబరు 15 1963

వాషింగ్టన్‌లో జరిగిన నీగ్రో యాత్రలో ప్రఖ్యాత ఫిల్మునటులు, రచయితలు కూడా పాల్గొన్నారు. వరుసగా మార్లన్ బ్రాండో, షిగో రచయిత వేమ్సు బాల్డ్విన్, హార్లటన్ హెస్టన్, పోతిజెల్ఫాంటీ ప్రభృతులను ఈ చిత్రంలో చూడవచ్చు.

నీగ్రో యాత్ర

శ్రీ ఒబడయా వాట్కిన్స్

వాషింగ్టన్‌నగరంలో ఇటీవల ఒకబ్రహ్మాండమైన నీగ్రో ఊరేగింపు జరిగినది. వాషింగ్టన్ నుండి లింకన్స్ మెమోరియల్ వరకు 2 లక్షల మంది ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. అమెరికాలోని నీగ్రోలకు సంపూర్ణ సమాన హక్కులు ఇయ్యడం న్యాయమని ప్రజల అభిప్రాయం తెలియజెయ్యడమే ఈ ఊరేగింపుయొక్క ఉద్దేశం. వీరూ మరియు తబ్బిబ్బులు లేకుండ సక్రమంగా, శాంతియుతంగా, విజయవంతంగా నడిచింది. ఈ ఊరేగింపు. 2 లక్షలమంది నడుస్తున్న ఈ దృశ్యాన్ని టెలివిజన్ మూలంగా అమెరికాలోను యూరప్‌లోను చాలచోట్ల ప్రజలు చూడగలిగారు. ఈ ఉద్యమానికి కలిసివస్తున్న వివిధ వర్గాల వారితోను ఉన్న కీకీభావాన్ని వారి దృఢ నిశ్చయాన్ని ఈ రెండు లక్షలమంది పాల్గొన్న ఊరేగింపు ప్రకటిస్తున్నది.

మొదట్లో జరిగిన నీగ్రో ఉద్యమం దక్షిణ రాష్ట్రాలలో బస్సులను బహిష్కరించడం, పోలీసులు పాల్పడిన కుక్కలను ఉసికొల్పి అగ్ని నివారక యంత్రాలను ప్రయోగించడం, జరుగుతూండేవి. మధ్య మధ్యన ఒక్కొక్క నీగ్రోను కాని నీగ్రోలను చేరవీయరాదనే తెల్పావాడిని గాని హత్య చెయ్యడం కూడ జరుగుతూ ఉండేది. ఈ ఉద్యమానికి వాయకత్వం వహించిఉన్న నీగ్రో రచయిత జేమ్స్ బాల్డ్విన్ ఇలాగు అన్నారు:

"ఆగస్టు 28 వ తేదీని జరిగిన ఊరేగింపు చాల ముఖ్యమైన దేశీయ ప్రతిష్టంభన అని చెప్పాలి. నీగ్రోలు దక్షిణ రాష్ట్రాలలోను ఉత్తర రాష్ట్రాలలోను కూడ ఉన్నారు. ఈ సమస్యకు త్వరితంగా సమాధానం కావాలన్న మన నిశ్చయాన్ని అది దృఢపరుస్తున్నది. దీనికై మనం చాల రోజులు కనిపెట్టుకొని ఉన్నాం. మన ఉద్యమం బలమైనదిగను, ఏకగ్రీవంగను ఉండాలి. అప్పుడే మనం విజయం సాధించగల్గుతాం. దేశంలోని పలు రకములైన నీగ్రో సంస్థలు వారివారి క్రియా విధానాలను సరి చూసుకోవలెను.... ఈ నీగ్రో ఉద్యమం దేశవ్యాప్తం చేయడానికి ఈ వాషింగ్టన్ ఊరేగింపు మొదటి మెట్టు. ఈ ప్రకారంగా ఉద్యమం విస్తృతం కావాలి."

స్పష్టమైన ఒప్పందాల

ఈ ఉద్యమంలో నూటయాభై కాంగ్రెస్ సభ్యులు చేరారు. ఇంకా సందర్శకొద్దీ తెల్లవారు పాల్గొన్నారు. అధ్యక్షుడు త్వరలో తీసుకురానున్న పౌరహక్కుల బిల్లులో ఈ నూటయాభై కాంగ్రెసు సభ్యులు ఎటువైపు ఓటు చేస్తారో తెలుస్తుంది. నీగ్రోలకు వ్యతిరేకంగా ఉన్న కొంతమంది దక్షిణ రాష్ట్రాల సభ్యులు ఓటు చెయ్యకపోవచ్చు. వారి రాతి హృదయాలను కరిగించడం శక్యం కాకపోవచ్చు. కాని దేశంలోని సామాజిక బలం ఎటువైపుకు ఉన్నదీ, అమెరికాలోని అత్యుత్తమ శ్రేణికి చెందిన వ్యక్తుల అభిప్రాయానికి వ్యతిరేకంగా నిలువడం శ్రేయస్కరం కాదనీ వారు తెలుసుకోవాలి. ఈ విషయాన్ని ఊరేగింపులో పాల్గొన్నవారికి అధ్యక్షుడు కెన్నెడీ స్పష్టీకరించారు.

"విదేశ శృంఖలాల నుంచి బయటపడి వంద సంవత్సరాలు దాటినది. ఇటీవలి మాసాలలో అమెరికా పౌరు లందరకు పూర్తి పౌర హక్కుల్నికి హక్కు ఉన్నదని మన సమాజంలో అధిక సంఖ్యాకులు తెలుసుకొనగలిగారు. 1963 లో మనం సాధించగలిగిన విజయాలకు ఎన్నటికీ తిరుగు ఉండదు. ముందు ముందు మనం సాధించే విజయాలకు ఇవి ప్రాతిపదికలు అవుతవి." అన్నారు అధ్యక్షుడు కెన్నెడీ.

రాబ్‌సన్ రహస్యం

ఇది ఇలాగు వాషింగ్టన్‌లో రూపొందుతూ ఉన్న రోజులలోనే లండన్‌లో అమెరికన్ గాయకుడు 65 ఏండ్ల పాల్ రాబ్‌సన్ గురించిన రహస్యం బయటపడినది. రాబ్‌సన్ గురించిన మొదటి చిత్రం మొన్నటి మేనెలలో వెలువడినది. "ఫిగారో" అను ప్రెంచి పత్రిక ప్రచురించినది. వరేండ్లకు పైగా సోవియెట్ యూనియన్‌లో నివాస మేర్పరచుకొన్న రాబ్‌సన్, కమ్యూనిజంతోను, రష్యతోను తాను నిరాశ చెందినట్లును, వాళ్లు కావిస్తున్న భారీ మోసానికి తాను కూడ కొన్నాళ్లు గురియైనట్లును, చెప్పినట్లు ఈ పత్రిక ప్రకటించినది. "సోవియట్ యూనియన్‌లో మైనారిటీవర్గాల సంపూర్ణ స్వాతంత్ర్యంలో మనగలుగుతున్నవాడని నేను చాలాకాలంపాటు అనుకొనేవాడను. కాని, వారి దైనందిన జీవితం గమనించిన తర్వాత ఇది సత్యం కాదని తెలుసుకున్నాను. సోవియట్ విధానాలను వారు అవలంబించితీరాలి. క్రొత్తగా ఏర్పాటుచేసిన సోవియట్ మీద అతనితో ఎవ్వరిని మాట్లాడనియ్యకాని ఎందుకు చెప్పనిచ్చారు కాదో తెలియకున్నది.

విలేఖరి కథనం

ఇలా ఉండగా ఆగస్టు 25 నాడు అతన్ని యూరుప్ జర్మనీకి తీసుకొని వెళ్లిపోయారు. బహుశః అతడు ఉన్నట్లు "సన్‌డే టెలిగ్రాఫ్" పత్రికా ప్రతినిధికి తెలిసిపోయిందనే ఉద్దేశంతో అతన్ని దేశాన్నుంచి తీసుకుపోయి ఉంటారు. అతన్ని తీసుకువెడుతున్న విమానంలో ఒక "డెయిలీ టెలిగ్రాఫ్" విలేఖరి ఉన్నారు. అతనితో రాబ్‌సన్ భార్య రాబ్‌సన్‌ను ఎడీ చప్పుడు కాకుండా లండన్ నుండి తీసుకొని వెళ్లిపోతున్నట్లు, ఈ ప్రయాణానికి పోలండ్ రాయబారి కొంత సహాయపడినట్లు చెప్పినదట.

పత్రికా విలేఖరి విమానంలో ఉన్న రాబ్‌సన్ దగ్గరకు వెళ్లి అతని రాజకీయ భావాలను తెలుసుకొనగోరగా రాబ్‌సన్ భార్య అడ్డుపెట్టినది. విమాన సిబ్బందితో చెప్పి విమానాన్ని తారుమారు చేయిస్తానని బెదిరించినది. రాబ్‌సన్ దగ్గరకు విలేఖరిని వెళ్లనివ్వలేదు. అతన్ని కట్టేస్తున్నామనే వంకతో అతనితో ఎవ్వరిని మాట్లాడనియ్యలేదు.

"విమానం నడుస్తుండగా నేను రాబ్‌సన్‌కేసి చూచి పలుకరించబోయాను. రాబ్‌సన్ నన్ను చూచి చిరునవ్వు నవ్వారు. నాతో మాట్లాడబోతున్నట్లు కన్పించారు. వెంటనే కోపంగా లేచింది రాబ్‌సన్ భార్య. చిరచిరలాడుతూ నన్ను నా సీట్‌కు వెళ్లిపొమ్మన్నది. కొంచెసేపటికి ఆమె నా సీట్ దగ్గరికి వచ్చి తన భర్త సోవియట్ రష్యకు మిత్రుడని చెప్పినది. 'ఇప్పటికీనా ?' అని నేను అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానం చెప్పి నిరాకరించినది." అన్నాడు ఆ విలేఖరి.

రహస్యానికి కారణం

రాబ్‌సన్‌ను ఇంతగా దాచిపెట్టవలసిన రహస్యం ఏమిటి ? ఈ ప్రశ్నకు సమాధానం బహుశః అతని స్నేహితుడైన వెస్ట్ ఇండియన్ నటుడు ఎడ్రిక్ కాన్నర్ ఆగస్టు 27వ తేదీన చెప్పిన మాటలలో గుంభనమై ఉన్నదేమో : "పాల్ రాబ్‌సన్ అలసిపోయిన మనిషి. ఇరవు ఒక చరిత్రాత్మకమైన పురుషుడు. స్టాలిన్ శాంతిజపమాలతి పొందడం అనేది చాల గొప్పగా అతడు భావించాడు. తర్వాత కృశ్చేవ్ పదవికి రావడం, స్టాలిన్‌కు సంబంధించిన మనుష్యులు స్టాలిన్ కూడ గౌరవప్రదులు అవడం మనకు తెలిసినదే.

(6 వ పేజీ చూడుడు)

—పాల్ రాబ్‌సన్ రహస్యం

సూర్యరశ్మిలో వంట చేయడానికి అనువుగా నిర్మించిన "కుక్కర్" భారతదేశపు తయారైన ఈ "పొయ్యి" ఫోటోను ఐక్యరాజ్యసమితి అధ్వర్యాన ఏర్పాటుచేసిన వైజ్ఞానిక చిత్రాల ప్రదర్శనంలో చూపెట్టారు.

ప్రపంచప్రఖ్యాతిగాంచిన

శాస్త్రవేత్తలు-28

ఐరీనీ ఫ్రెడరిక్ జోలియట్-క్యూరీ

రచన: పాట్రిక్ : గెట్జ్

1935 లో అనగా మొదటి అణుబాంబు ప్రయోగానికి 10 సంవత్సరాల ముందుగా ఫ్రెడరిక్ జోలియట్-క్యూరీ (1900-1958) ఈ విధంగా వ్రాశారు.

"విజ్ఞానశాస్త్రం అధిరోహించిన సోపానాలంటేని ఒకసారి తిరిగి చూస్తే రసాయనిక పదార్థాలను మన ఇష్టానుసారం విడగొట్టటం, ఒకటిగా చేర్చటం సాధ్యమవుతుందని, శాస్త్రజ్ఞులు ప్రేలుడును సంభవింపజేసే విస్ఫోటపరిణామాలను, నిజమైన 'సంతత విస్ఫోట పరిణామాల'ను సాధించగలరని విశ్వసించటానికి తగిన సంతతి ఆస్కారం కనబడుతున్నది. అటువంటి విస్ఫోట పరిణామాలను సాధించగలిగినప్పుడు వాటి నుండి ఎంతటి విస్తారమైన, వినియోగకరమైన శక్తి వెలువడుతుందో ఊహించుకోవలసిందే."

అణుశాస్త్రంలో 'సంతత విస్ఫోట పరిణామం' గురించి ప్రస్తావించబడిన తొలి సందర్భాలలో ఇది ఒకటి. ఆతర్వాత వార్తాపత్రికలు చదివేవారందరికీ ఈపదం వాడుక పదం అయింది. రహదారులమీద జరిగే కారుప్రమాదాలకు సైతం ఈ పదాన్ని వాడుక చేస్తూ ఉంటారు.

1935లో ఈ అంశంమీద మాట్లాడగల అధికారం జోలియట్-క్యూరీకితప్ప (భార్య మినహా) మరొకరికిలేదు.

వారు, వారి భార్య ఇరినీ (1897-1956) న్యూట్రాన్ల పరిశోధనలో ప్రముఖ పాత్రను వహించారు. ఇరినీ నోబుల్ బహుమతినిపొందినమేరీ,పియరీక్యూరీల కుమార్తె. న్యూట్రాన్ల సిద్ధాంతాన్ని బ్రిటిష్ భౌతిక శాస్త్రజ్ఞుడు జేమ్స్ చాడ్విక్ ప్రతిపాదించారు. అయితే వారి సిద్ధాంతం నిజమని నిరూపించినది ఇరినీ దంపతులు. ఇది 1932లో జరిగిన విషయం.

జనవరి,1934లో జోలియట్-క్యూరీదంపతులు కృత్రిమధార్మిక శక్తిని గురించి పరిశోధన జరిపి అపూర్వవిజయాన్ని సాధించారు. ఈపరిశోధనకు వారిద్దరికి 1935 లో రసాయనిక శాస్త్రానికి నోబుల్ బహుమతి లభించింది. అంతవరకు ధార్మికశక్తిఉన్నట్టు తెలియనివస్తువుల రసాయనిక లక్షణాలను పరిశోధించటంలో వారు విజయాన్ని పొందారు.

1939లో జోలియట్-క్యూరీ రసాయనికవస్తువుల విభజన ప్రక్రియను రూపించగల్గారు. భారమైన వస్తువుల విభజనవల్ల ఎంతో శక్తి విడుదల అవుతుందని వారు ప్రయోగించిచూపారు. అంతకు నాలుగేళ్ళ ముందుగానే వారంతో ప్రయోగాలు చేసేవారు. ప్రయోగాలలో సంతత విస్ఫోట పరిణామాలను నివారించటానికి, వాటిని వేరొకవిధంగా నవరించటానికి భారోదరం అవసరం. ఫ్రాన్సు పతనంకావటంతో ఈ ప్రయోగాలను నిలిపివేయవలసి వచ్చింది. భారోదరం లేక డ్యూటీరియం ఆ వైపుకు ఫ్రాన్సు నుండి ఇంగ్లండ్‌కు తీసుకుని వెళ్ళారు

తర్వాత వారు ఇంగ్లండ్‌లో ఫ్రెంచిశాస్త్రజ్ఞుల సహకారంతో తమ ప్రయోగాలను కొనసాగించారు.

అమెరికాలో

తొలిలిఖిత రాజ్యాంగపత్రం

(సెప్టెంబరు 17వ తేదీన అమెరికా రాజ్యాంగంనిండ 176 సంవత్సరాలనాడు ఆదేశపు పెద్దలు చేశారు.)

నూట డెభ్భై ఆరు సంవత్సరాలనాటి మాట. 1787 సెప్టెంబరు 17వ తేదీ. ఎండ తీవ్రంగా కాస్తున్నది. ఫిలడెల్ఫియాలోని పెన్సిల్వేనియా స్టేట్ హౌసు (శాసన సభా భవనం)లో కొందరు సమావేశమై స్వాతంత్ర్య చరిత్రలో అతి ముఖ్యమైన పత్రాలలో ఒక దానిపై సంతకాలు చేశారు. అదే అమెరికన్ రాజ్యాంగం. ఆ శాసన సభా భవనమే ఇప్పుడు స్వాతంత్ర్య మందిరం (ఇండిపెండెన్స్ హాలు) అని పిలువబడుతున్నది.

వాస్తుశిల్పం దృష్ట్యా నేమి, చారిత్రకంగా నేమి ఇదొక చక్కని భవనం. 1750లో దీని నిర్మాణం పూర్తయింది. సరస అమెరికాలో అందం, హుందాతనం గల గొప్ప నిర్మాణాలలో ఇదొకటి. స్వాతంత్ర్య ప్రకటన రూపొందింది ఈ భవనంలోనే. కాంటినెంటల్ కాంగ్రెసు తొలుత సమావేశమైంది ఇందులోనే. అమెరికన్ విప్లవంలో పాల్గొన్న పదమూడు రాష్ట్రాల తొలి

డార్టర్ ఫిలిప్స్ బ్రాట్లీ

పార్లమెంటు అదే.

ఫిలడెల్ఫియాలో వేసవి నాలుగు మాసాలూ రాజ్యాంగ పరిషత్తు జరిగింది. బహిరంగంగా తర్జన భర్జనలు నివారించే ఉద్దేశంతో సమావేశాలు రహస్యంగా జరిగినవి. అనేక అంశాలపై ప్రతినిధుల మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగినవి. ప్రతినిధుల మధ్య, రాష్ట్రాల మధ్య అనేక విషయాలలో ఏకాభిప్రాయం కుదరలేదు. ఇట్టి అభిప్రాయ భేదాలు అన్నైక్యతకు దారి తీయకుండా ప్రతినిధులు ఎంతో జాగ్రత్త పడ్డారు. రాజ్యాంగ సమావేశాలలో 13 రాష్ట్రాలకు చెందిన 55 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రతి అంశంపైన రాష్ట్ర ప్రతినిధి వర్గాలు యూనిట్ పద్ధతిపై వోటింగులో పాల్గొన్నవి. అంటే ఒక్కొక్క రాష్ట్ర తరపున ఎంతమంది పాల్గొన్నా వాళ్లంతా రెండే ఒక్క వోటుగానే పరిగణింప బడుతుంది. ప్రతి అంశమూ తీవ్ర వాదోపవాదాల అనంతరం ఆమోదించ బడింది.

అయితే అన్ని ప్రతినిధి వర్గాలకు ఏకైక లక్ష్యం ఒకటి ఉన్నది. అదే "కట్టుదిట్టమైన యూనియన్ నిర్మాణం." ఈ లక్ష్య సాధన దృష్టిలో, ఎన్ని అభిప్రాయ భేదాలు వచ్చినా ప్రతినిధులు ఐక మత్యానికే పెచ్చు ప్రాముఖ్యాన్నిచ్చారు.

భేదాభిప్రాయాలు గల అంశాలలో అతి ముఖ్యమైనది కాంగ్రెసు (పార్లమెంటు)లో ప్రాతినిధ్య సమస్య. ఉభయ సభల (హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్, సెనేటు) లోనూ జనాభా ప్రాతిపదికపైన ప్రాతినిధ్యం ఉండాలని పెద్ద రాష్ట్రాలు కోరగా, పార్లమెంటులో రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం ఉండాలని చిన్న రాష్ట్రాలు వాదించినవి. కనెక్టికట్ రాష్ట్ర ప్రతినిధి వర్గం ఒక రాజీ పథకాన్ని సూచించింది. దాని ప్రకారం దిగువ సభ (ప్రతినిధుల సభ)లో జనాభా ప్రాతిపదికగానూ, ఎగువ సభ (సెనేటు)లో సమాన నిష్పత్తిలోనూ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం ఉంటుంది. ఈ పథకం ఆమోదింపబడింది.

ఇంకా ఇతర అంశాలలో కూడా రాజీగా వోటింగు జరిగింది. దానినల సమస్యపైన, వాణిజ్యంపై అడుపు విషయంలో ఉత్తర దక్షిణ రాష్ట్రాల మధ్య రాజీకుదిరింది. ఇట్లా రాజీ కుదిరిన మరొక అంశం యూనియన్‌లో కొత్తగా చేరే రాష్ట్రాలకు సమాన రాజకీయ ప్రతిపత్తి ఇవ్వటానికి సంబంధించినవి. ప్రెసిడెంటు ఎన్నిక, న్యాయ మార్గాల, [illegible] ఉన్నతాధికారుల నియామకం, [illegible] చేరిన అంశాలు [illegible] భర్తలు జరిగినవి. [illegible] పరిష్కార [illegible] సాధ్యమైన [illegible] రాజ్యాంగం అవతరించింది.

కొన్ని సమస్యల విషయంలో ప్రతినిధులు దాదాపు ఏకాభిప్రాయాలను ప్రకటించారు. ఇట్లా ఏకగ్రీవామోదం పొందిన అంశాలలో కొత్త దేశపు ఫెడరల్ స్వరూప సమస్య ఒకటి. ఇట్లాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలు నిర్వచించ బడినవి. భావి పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించే అంశాన్ని కూడా అందరూ అంగీకరించారు.

ఏకగ్రీవామోదం పొందిన రెండవ అంశం ప్రభుత్వ పరిమితులు. ప్రభుత్వాలు కుంచించి వేయటానికి హక్కులేని కొన్ని ప్రాథమిక సత్యాలు ప్రతి వ్యక్తికీ ఉన్నవని రాజ్యాంగనిర్మాతలు భావించారు. ఈ సూత్రాన్ని అనుసరించే తొలి పదమూడు రాష్ట్రాల (ఇప్పుడు 50 రాష్ట్రాలు) రాజ్యాంగాలలో హక్కుల బిల్లు (బిల్ ఆఫ్ రైట్స్) పొందుపరచబడింది. అనతికాలంలోనే జాతీయ రాజ్యాంగంలో కూడా (1791 లో చేర్చబడిన 1 నుంచి 10 వరకు గల సవరణల ద్వారా) హక్కుల బిల్లు (బిల్ ఆఫ్ రైట్స్) చేర్చబడినవి. పలు రాష్ట్రాల కోరికమీదట ప్రభుత్వ అధికారాలపై ఒదనపు ఆదుపుగా ఈ సవరణ చేయబడింది.

అందరూ అంగీకరించిన మూడవ అంశం : రెండవ అంశాన్ని కట్టుదిట్టంగా అమలు పరచటానికి సంబంధించినట్టిది. అది శాసన సభలు, ప్రభుత్వం, న్యాయ స్థానాల విభజన, సూత్రం. వీటిలో ఏ ఒక్కటీ మరొక దానిపై ఎల్లప్పుడూ పెత్తనం చేయటానికి వీలులేని విధంగా తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఈ సూత్రం అమలు జరుపబడుతున్నది. ఉదాహరణకు కాంగ్రెసు చేసిన శాసనాన్ని వీటో చేసే అధికారం ప్రెసిడెంటుకు ఉన్నది. అయితే కాంగ్రెసులోని ఉభయ సభలు మూడింట రెండువంతుల మెజారిటీలో ప్రెసిడెంటు వోటీసు రద్దుచేస్తూ శాసనం చేయవచ్చును. ఇతర దేశాలతో సంధులు చేసుకోవటం ప్రెసిడెంటు బాధ్యత కాగా అట్టి సంధులు అమలులోకి రావాలంటే సేనేటు మూడింట రెండు వంతుల మెజారిటీలో వాటిని ధ్రువపరచాలి. 1787లో ఈ ఏర్పాటు మరింత కట్టుదిట్టం చేయబడింది. విదేశీ వ్యవహారాలలో ప్రభుత్వంపై ప్రజల (పార్లమెంటు) పరోక్షమైన అజమాయిషీ ఇంతకంటి సంగా మరే దేశంలోనూ ఉండదు. "ప్రజల మేలుకొరకు, ప్రజలచేత, ప్రజలకొరకు" ప్రభుత్వం అన్న అబ్రహాం లింకన్ మాటలకు అనుగుణంగా ఈ రాజ్యాంగం నూతన యుగ ధర్మాన్ని సృష్టించింది. ప్రజల ఇష్టప్రకారం "చట్ట బద్ధమైన" పరిపాలన స్థాపించే ప్రజాస్వామ్య సూత్రాలు ఆధారంగా గల తొలి లిఖిత రాజ్యాంగం ఇదే 1787 నాటి రాజ్యాంగంలో నిర్దేశించబడిన ప్రభుత్వ స్థూల స్వరూపం నేటికీ యథాతథంగానే ఉన్నది. సెనేటర్లను రాష్ట్ర శాసనసభలు కాక నేరుగా ప్రజలే ఎన్నుకోవాలన్న సవరణ (1913 లో చేయబడిన 17 వ సవరణ) ఒక్కటే రాజ్యాంగంలో చేయబడిన ముఖ్యమైన మార్పు. పోతే ప్రభుత్వ స్వరూపంలో పెద్ద మార్పులేమీ రాలేదు.

అయితే గత 175 సంవత్సరాలో ఆర్థికంగానేమి, సాంఘికంగానేమి అనేక కొత్త సమస్యలు తలయెత్తిన మాట నిజం. ఉత్తర దక్షిణ రాష్ట్రాల మధ్య భావిసల సమస్య తదితర వివాదాల కారణంగా 1861—1865 సంవత్సరాల మధ్య అంతర్యుద్ధం సంభవించింది. నూరు సంవత్సరాల క్రితం ప్రెసిడెంటు లింకన్ విమోచన ప్రకటనద్వారా బానిస విధానం రద్దయింది. అంతర్యుద్ధ అనంతరం రాజ్యాంగ సవరణ ద్వారా ఇది అమలు జరుపబడింది. 1920లో స్త్రీలందరికీ వోటింగు హక్కు లభించింది. కెంటకీ రాష్ట్రంలో 1838 లో స్త్రీలు ఈ హక్కు సాధించుకొన్నారు. తరువాత క్రమంగా సగానికి పైగా రాష్ట్రాలలో స్త్రీలకు వోటింగు హక్కు ఇవ్వబడింది.

మారుతున్న సాంఘిక, ఆర్థిక పరిస్థితు

(6 వ పేజీ చూడుడు)

[1] పవిత్ర పట్టుదల :

ఇది 1835 నాటి ఉదంతం. కన్‌లో భుజ్‌రే అనే ఒక ఉద్యోగి మరణించాడు. అతడి భార్య కెస్సెర్ ఎనిమిదిరోజులు మంగి చితిమీద కూరికి సహగమనం చేయడానికి ప్రయత్నించింది. వర్షం కురిసి చితిరోజులు మంటలు ఆరిపోయాయి. ఎనిమిదవ సారి ఆమె ప్రయత్నం నెరవేరింది.

[2] చేపమీద అమెరికా పతాకం :

ఎరుపు, తెలుపు, నీలం రంగులుగల ఒకరకం చేపలు ఫ్లోరిడాలో దొరుకుతాయి. అమెరికా పతాకంలో ఉన్న రంగులు కూడా ఇవే.

[3] తలకిందులుగా పెరిగే తోటలు :

ఆఫ్ఘనిస్థాన్‌లోని హిందూకుష్ పర్వతాలలో ద్రాక్షతోటలు తల క్రిందులుగా పెరుగుతాయి. పర్వత శిఖరాలలోని పగుళ్లలో మొక్కలు మొలచి, 20 అడుగుల పొడవున వ్రేలాడుతూ ఉంటాయి.

[4] 27 మంది వీరుల తండ్రి :

వర్జీనియా రాష్ట్రంలోని బ్రాక్స్‌గాప్ నివాసి కోనార్డ్ కాస్టర్ తనకుమారులను 27 మందిని అమెరికా సైన్యంలో చేర్చాడు.

[5] సముద్రుని దయ :

ఫ్రాన్స్‌లోని లాబెర్‌నైర్ వద్ద ఉన్న "ది చర్చ్ఆఫ్ ఔర్‌లేడీ ఆఫ్ పిటీ" 1780లో సముద్రం అలల తాకిడికి కొట్టుకుని పోయింది. అయితే ఐదు సంవత్సరాల అనంతరం దాని రాళ్లూ ఇటుకలన్నీ తిరిగి రీనానికి కొట్టుకుని వచ్చాయి. వాటిని మిసోగించే మళ్లీ వెనుకటి ఆకారంలోనే ఆ చర్చిని నిర్మించారు.

[6] ప్రకృతి సిద్ధమైన రక్షణ :

బాతు తన గుడ్లను పొదుగుతూ కూర్చున్నప్పుడు, దానికి శత్రువులైన్న జంతువులేవీ దగ్గరకు రావు. అది అక్కడ ఉన్నట్లు వాసన అందకపోవటమే ఇందుకు కారణం.

వారఫలాలు

1963 సెప్టెంబరు 15 వ తేదీ- మొదలు 21 వ తేదీ వరకు

గ్రహస్థితి

బుధ–శుక్రులూ 17 ఉదయం 4 గం 30 ని. ల నుండి రవి (కన్య) కుజుడు (తులా) వక్ర గురువు (మీనం) వక్ర శని (మకరం) రాహువు (మిధునం) చంద్రుడు (కర్కాటకం కన్య తులల్లో)

గ్రహరాశ్యంతర యోగములు

16 బుధ–కుజ (ద్విర్భావశం) 16. బుధ–శుక్ర (యుతి) 20 గురు – రాహు (కేంద్రం) రవి–బుధ (యుతి) 21 బుధ – శుక్ర (క్రాంత్యంశ సామ్యం)

వ్యాపారభవిష్యం

అన్నివిధములుగు నాయి దా వ్యాపారాలూ మంచిలో వుంటవి. 20. 21. తేదీలు మంచం ఎక్కువగా వుంటుంది.

శ్రీ శోభకృతు ఆశ్వీజ

ప్రథమ చంద్రదర్శనం

19–వ తేదీ ఉత్తర శృంగోన్నతిగల చంద్రదర్శనం సామ్యార్థాన్ని సూచిస్తుంది. ఈ మాసంలో ఐదు బుధవారములూ– ఐదు గురువారములూ–లోక శుభాధిక్యతను చూపుతవి. అన్నివస్తువుల ధరలనూ అదుపులో వుంచబడుతవి.

అన్నిస్పేస్ – రష్యా–ఈరన్ –వశ్చిమ కెనడా ప్రదేశములలో అశాంతి పరిస్థితులు రేగుతవి. భారతదేశంలో అధికార వర్గంలో అనేక మార్పులు జరుగు సంఘటనలు ఏర్పడుతవి. రష్యా–ఫ్రాన్సుల మధ్య అనుకూల వాతావరణం పెరుగుతుంది. సకాల వర్షములవల్ల పాడిపంటలు హెచ్చుతవి. సామాన్య జనులు సంతృప్తి కలిగి వుంటారు. – సర్వే జనా సుఖినోభవంతు.

తారాబలం-జన్మఫలం

1963, 15 వ తేదీ ఆదివారం: శ్రీశోభకృతు భాద్రపద బహుళ త్రయోదశి రాత్రి 12 గం. 58 ని.లు అశ్లేష మధ్యాహ్నం 3 గం. 52 ని. లు వరకు. ఈ నాడు పుట్టిన బిడ్డ శారీరకంగా మానసికంగా దార్ఢ్యం కలిగియున్నా సిగ్గరి కావడంవల్ల జీవితరంగాల్లో ప్రభవంతో అత్యవసరంతో ప్రవేశించి దెబ్బలు తిని అనుభవం సంపాదించి 27 నుండి క్రమేణా అభివృద్ధిని స్వశక్తిచే సాధించును.

16 వ తేదీ సోమవారం: బహుళ చతుర్దశి రాత్రి 1 గం. 28 ని.లు మఘ సాయంత్రం 4 గం. 51 ని.లు వరకు. ఈనాడు పుట్టిన బిడ్డలు వ్యాయమూ, దూరదృష్టిని కలిగి వుంటారు. నిర్దిష్టమైన నిర్ణయాలతో క్రమేణా పేరు ప్రతిష్ఠలు సంపాదిస్తారు. వీరి ప్రభావజీవితంలో తల్లిదండ్రులకు ఆందోళన కలిగుతుంది.

17 వ తేదీ మంగళవారం: అమావాస్య రాత్రి 2 గం. 20 ని. లు. పుబ్బ సాయంత్రము 6 గం. 14 ని.లు వరకు. ఈ నాడు పుట్టినవారు అత్యంత సుందరులు. ఆకర్షణీయులు. శీఘ్రగ్రహణులు. ఓర్పుతో క్రమేణా విద్యాబుద్ధులు సంపాదించి పైకి ఎస్తారు. వృశ్చికమైన లగ్నంలో పుట్టినవారు అదృష్టవంతులౌతారు.

18–వ తేదీ బుధవారం. ఆశ్వీజ శుక్ల ప్రతిపత్తు. ఆ రాత్రి 3 గం, 39 ని. లు ఉత్తర రాత్రి 8 గం.లు ఈ నాడు పుట్టిన బిడ్డలు శాంతప్రియులు. మాటలలో చేతలలో యితరులను సంతృప్తిపరచడం వీరికి ప్రీతి. సామాన్య ఉద్యోగంలో ప్రవేశించిన అధికారస్థాయిలో మన్నవారికి కూడా సంప్రీతి కలుగుతుంది. వీరికుంటని 4–3 సంవత్సరాలలో ఆరోగ్యవిషయంలో జాగ్రత్తగా అవసరం.

19–వ తేదీ గురువారం. ద్వితీయ (20 వ తేదీ ఉదయం) ఆ రాత్రి 5 గం. 12 ని.లు. పూర్వ–రాత్రి 10 గం, 10 ని.లు వరకు. ఈనాడుదయించినవారు శృంగారప్రియులు – లలిత కళోపాసకులు, యుక్తి–వాక్చతుర్యం–ఉత్సాహం వాస్తవిక ప్రేమకలిగిన వీరు యితరులప్రీతిని సంపాదించలేకపోతారు. పాపపుణ్యాల విచక్షణ కలిగి జీవితరంగంలో ముందుకు నడుస్తారు.

20–వ తేదీ శుక్రవారం. తృతీయ – పూర్వ–చిత్ర రాత్రి 12 గం, 12 ని.లు వరకు. ఈ నాడు పుట్టినవారు అలంకారప్రియులు. అదృష్టవంతులు – యవ్వనంలో ప్రణయరంగంలో మగ్నులై తల్లిదండ్రులకు ఆందోళన కలిగిస్తారు. వీరిలో చాలామంది పరులసొత్తుకు వారసులుకాదగ్గు. నిర్దిష్టమైన నిర్ణయాలు వీరికి నచ్చవవు.

21–వ తేదీ శనివారం. చవితి–తదియ – ఉదయం 7 గం. 26 ని. లు. స్వాతి రాత్రి 3 గం. 33 నిలువరకు ఈ నాడు పుట్టిన బిడ్డలకు వయస్సు వచ్చే కొలదీ గడుసరితనం కూడా పెరుగుతుంది. ఏమైనా పరోక్షముకు కావలసినది వచ్చి తీరవలె. ఒకవైపు సిద్ధాంతసమూ–మరొకవైపు నిర్మాణమూ వీరిష్టం. రాజీనామా ఎక్కువ.

మీ లగ్న (రాశి) ఫలం

మేషం (అశ్విని, భరణి, కృత్తిక, 1 వ పాదం)

ఈ వారంలో బుధుడూ 17 నుండి రవి అనుకూలురు. సప్తమరాశి కుజచంద్రం రకరకాల ఆటంకాలను కలిగిస్తూవున్నా–నిగ్రహం చూపి ముందుకు పోకలుగుతారు. క్రింటట చేసిన పెరపాట్లకు సమాధాన చెప్పవలసి వుంటుంది. స్వజనులవల్లనే యిబ్బందులు కలుగుతవి. 15, 16, 17 తేదీలలో వ్యాపారవృత్తుల్లో నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తారు. 18 మొదలు వారాంతంవరకూ పరిస్థితులు సమ్మరంగా వుంటవి. మానస ప్రయత్నానికూ పెట్టుబడులుకూ, 18, 19, 20 మధ్యాహ్నంవరకూ ఉత్తమ సమయం.

వృషభం (కృత్తిక, 2, 3, 4, పాదాలు రోహిణి, మృగశిర 1, 2, పాదాలు)

ఈ వారంలో కుజ–బుధ–గురు–శుక్రులు అనుకూలురు. అన్నీ వున్నా అనుభవించలేని పరిస్థితులు యీ వారంలో ఏర్పడవచ్చు. కుటుంబంలోని కొందరితో అభిప్రాయభేదాలు క్రమేణా వృద్ధిఅవుతవి. శ్రమమీద పెగొట్టుకున్నవాటిని పొందిచే ప్రయత్నాలు కొంత సఫలం అవుతవి. ఉద్యోగవృత్తుల్లో శ్రద్ధ వుండదు. 20 మధ్యాహ్నానుండి చేయు ప్రయత్నాలు జయప్రదం అవుతవి.

మిథునం (మృగశిర, 3 4, పాదాలు ఆరుద్ర, పునర్వసు, 1,2,3, పాదాలు)

ఈ వారంలో బుధ–శుక్రులూ 16 వరకూ రవి అనుకూలురు. 17 నుండి యువకుల విద్యా సత్ఫాన ప్రయత్నాలకు ఆటంకాలు ఏర్పడవచ్చు. ఉష్ణాధిక్యతవల్ల ఆరోగ్యాలు ఎక్కువగా వుంటవి. కుటుంబంలో బిడ్డలకు లోగ్యం పరిగావుండదు. ఆప్తులవారి తొందరలు ఎక్కువగా వుంటవి. ఆహార విహారాలలో నియమం–జాగ్రత్తలవల్ల మేలుపలుగుతుంది.

కర్కాటకం (పునర్వసు 4 వ పాదం పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో గురు–శుక్రులూ 17 నుండి రవి అనుకూలురు. మిత్రసహవాసమే ఎక్కువగా జరుగుతుంది. కుటుంబ ఆర్థికపరిస్థితులు దుర్ధారణం వుంటవి. గురుదేవుని అనుగ్రహం వల్ల ఏలోపమూ జరగదు కాని సంతృప్తి వుండదు. ఎదురుచూచే ఫలితం ఎంతో ఆలస్యంగానాని చేతికిరాదు. అందువల్ల కొంత విసుగు కలుగుతుంది. 18 19 20 తేదీలలో చేయు ప్రయత్నాలు ఎక్కువ సముఖంగా వుంటవి.

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర, 1 వ పాదం)

ఈ వారంలో కుజ–శుక్ర–శనులు అనుకూలురు. ధైర్యంగా అల్పానికి ప్రాముఖ్యం యివ్వకుండా వ్యవహారాలూ–ఉద్యోగవృత్తులూ ఉత్సాహంతో జరుపుదురు. ఆరోగ్యలోపంలేదు. విద్యార్థులకు ప్రోత్సాహం కలుగుతుంది. దూరప్రయాణ తొందరలు 17 నుండి తగ్గుతవి. వారాంతంలో జరుపవలసి కొన్న ప్రయత్నం ఏదీ వృథాపోదు.

కన్య (ఉత్తర 2, 3, 4, పాదాలు హస్త, చిత్త, 1, 2, పాదాలు)

ఈ వారంలో గురు శుక్రులు అనుకూలురు. ఇరువైపులా గ్రహస్థితి అర్థికకుటుంబ విచారాన్ని అధిక ఖర్చులనూ–అసౌఖ్యాన్ని కలిగించవచ్చు. ఆరోగ్యం లిన్నగా వుండదు. ఇతరులకు జవాబు చెప్పకోవలసిన పరిస్థితులు ఏర్పడుతవి. 15, 18, 19 తేదీలలో సర్దుబాట్లకులగిన అవకాశాలు ఏర్పడుతవి. హస్త వారిస్థితి యితరులకన్నా మేలుగా వుంటుంది.

తుల (చిత్త 3,4, పాదాలు, స్వాతి శాఖ 1,2,3, పాదాలు)

ఈ వారంలో శుక్రుడూ 16 వరకు రవి అనుకూలురు. 18 నుండి పరిస్థితులు క్రిందటికన్నా తీవ్రతరం తాత్పర్య సూచనలున్నవి. ఉద్యోగ వృత్తులు అనుకొన్నంతగా సుముఖంగా వుండవు. అల్పులతో వివాదపడడం జరగవచ్చు. త్వరపడడంవల్ల కానున్నదికూడా కాకపోవచ్చు. 15 శుభకర మాసం. 16 17 కార్యసిద్ధి. 18, 19, 20 ఆలస్యం. వినోదం. 21 ఆలోచ్యం; వివాదం.

వృశ్చికం (విశాఖ 4 వ పాదం అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో రవి బుధ గురు శుక్ర శనులు అనుకూలురు. అన్నివిధాలయోగకాలం. వృత్తి ఉద్యోగాలలో ఉత్సాహం వ్యాపారంలో లాభం–విజ్ఞాన విద్యాసంపాదనలూ,కుశలవార్తాశ్రవణం మొదలైన శుభఫలితము లెక్కువగా వేపుంటవి. కాని రాశ్యధిప వ్యయరాశిచలనం కొరకాని ఖర్చులనూ ఆత్మీయులతో కలవాన్ని మానికంగా ఆశాంతిని యిస్తుంది. 16, 17 నూతన యత్నానికి అనుకూలమైనవి.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 వ పాదం)

ఈ వారంలో కుజ బుధులు అనుకూలురు. ఉన్నంలోని తృప్తిపడగలవారి పరిస్థితులు క్రిందటికన్నా కొంత మేలుగావేపుంటవి. స్వశక్తికిమించి చేయుప్రయత్నాలు వృథాలవుతవి. ఖర్చులు కొంత తగ్గుతవి. వ్యాపారంలోని పెట్టుబడులు కొంత ప్రోత్సాహకరంగా వుంటవి. ఈరాశి విద్యార్థులు చదువులో శ్రద్ధ చూపుతారు.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు)

ఈవారంలో కుజ శుక్రులు అనుకూలురు. కాని కుజుని అటస్థవిధానం శుక్రుని శీఘ్ర చలనం తగినంత శుభదాయకం కాబోదు. పరిస్థితులు క్రమాధిక్యతగల మిశ్రమ ఫలితాన్నే యిచ్చును. కోర్టులుచేరే వ్యవహారాల్లో కొంతస్తబ్దత ఏర్పడుతుంది. ఉద్యోగవృత్తులు యథాతథంగా వుంటవి. వారాంతంలో మానికంగా శారీరకంగా కొంతవిశ్రాంతి ఏర్పడుతుంది.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3. పాదాలు.)

ఈ వారంలో బుధ–గురు–శుక్రులు అనుకూలురు. 18 నుండి ఈశనిరాశి మాసాధిపతుల స్థితి శుభాధిక్యతను చూపుతుంది. సజ్జనసహవాసం వ్యాపారవృత్తులో ఫలితాలు–విజ్ఞాన సౌఖ్యాలూ గురుభక్తి బంధుసమాగమమూ మొదలైన శుభఫలితము లెక్కువగా నడచును. 15, 17 తేదీలలో విచిత్ర సంఘటనలను చూస్తారు. అనుభవంలేని వ్యవహార వ్యాపారాల్లో ప్రవేశం ప్రమాదకరం కావచ్చు.

మీనం (పూర్వాభాద్ర 4 వ పాదం ఉత్తరాభాద్ర రేవతి)

ఈ వారంలో శని మాత్రం అనుకూలుడు అన్నివిధాలా (ముఖ్యంగా వారాంతంలో) జాగ్రత్త చూపవలసి వుంటుంది. యువకులకు ప్రణయరంగంలో యిబ్బందులేర్పడుతవి. కారణం లేకుండా ద్రవ్యం చేజారిపోతుంది. ఆలోచ్యలకూ నివారానికీ అంతువుండదు. కుటుంబంలోని అనారోగ్యంవల్ల ఆందోళనకూడా ఏర్పడుతుంది. దైవానుగ్రహంవల్ల ఆర్థికంగా విరోటూ ఏర్పడదు. ఆగ్రహం దరిచేరనీయని వారికి శుభఫలితం చేకూరుతుంది.

కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం హిందీలో రచించిన పుస్తకాన్ని ఢిల్లీలోని సర్వా భవనంలో జరిగిన సభలో శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని ప్రచురించిన చందమామ పబ్లికేషన్స్ (మద్రాసు)వారు సమర్పించిన శాలువను శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి శ్రీ సుబ్రహ్మణ్యంగారికి బహూకరించారు.

గ్రంథసమీక్ష

రజతోత్సవసంచిక

రజత జయంతి

ప్రతులకు : దక్షిణభారత హిందీ ప్రచార సభ— ఆంధ్ర—ఖైరతాబాద్, హైదరాబాద్—4. వెల : మూడు రూపాయలు.

ఇది హిందీ భాషలో ప్రచురించిన, దక్షిణ భారత హిందీ ప్రచారసభ ఆంధ్ర శాఖ వారి రజతోత్సవ సంచిక. బొక్కదానిలో 118 పుటల చొప్పున ఈగ్రంథంలో రెండు విభాగాలున్నాయి. మొదటి విభాగంలో ఉన్నవి. 14 శీర్షికలు. ఈవ్యాసాలలో శ్రీఉన్నవ రాజగోపాలకృష్ణయ్య, శ్రీ మోటూరి సత్య నారాయణ, శ్రీ బోయపాటి నాగేశ్వరరావు, మొదలయిన వారు వేర్వేరు శీర్షికలలో ఆంధ్ర కర్ణాటక తమిళ మలయాళ ప్రాంతాలలో హిందీ భాష ప్రచార చరిత్ర విపులంగా వివరించారు. శ్రీ బాంశోరి రెడ్డిగారు 'ఆంధ్రమే అతిరథీ ఖార్ మహారథీ' అన్న శీర్షికలో వెనకటితరం ఆంధ్ర జాతీయ నాయకుల సంగ్రహ చరిత్ర లందించారు. ఈ విభాగంలో శ్రీ మోటూరి సత్య నారాయణగారు రచించిన 'భారతీయ భాషా పీఠ్ బాహియే' అన్న వ్యాసం చాలా ముఖ్యమయినది. దీనిలో రచయిత ప్రాచ్యమైన దక్షిణ ప్రాంతాలలో ప్రత్యేక భాషా పీఠాలు నెలకొల్పాలనీ, వానిద్వారా హిందీ భాషకు తదితర భాషలకు సన్నిహిత సంబంధం కల్పించాలనీ అన్నారు. ఇంకా హిందీతర భాషల అభివృద్ధికి నిరంతర కృషి పెంపొందించవలసి ఉన్నదని ప్రతిపాదించారు. ఇది హిందీ భాషాభిమానులందరు ముఖ్యంగా గమనించ వలసిన సూచన.

ఇక రెండవ విభాగంలో డాక్టరు గిడుగు వెంకట సీతాపతి, శ్రీ కొదాలి ఆంజనేయులు శ్రీ దండమూడి మహీధర్, శ్రీ నటరాజ రామకృష్ణ మొదలయినవారు వేర్వేరు శీర్షికలో ఆంధ్ర సంస్కృతి సంప్రదాయాల విభిన్న శాఖలను గూర్చి ఆంధ్రులను గురించి సంగ్రహ వ్యాసాలు కొన్ని రచించారు. వీనిలో చాలా భాగం హిందీ భాషలోని కనువదించినవి.

ఈ వ్యాసాలలో 'తెలుగు భాషా ఔర్ సంస్కృతి, 'తెలుగుమే రామకథా' 'ఆంధ్రకే భక్త పరంపరా' అన్న వ్యాసాలు ముఖ్యంగా పేర్కొన దగినవి. సంపాదకులింకా ఈ సంచికలో ఆంధ్రలోను మిగిలిన దక్షిణ భారతంలోను గత 25 ఏళ్ల నించి హిందీ ప్రచారం కొనసాగించి ప్రముఖుల ఛాయా చిత్రాలు కొన్ని ముద్రించారు.

ఈ నాడు ముఖ్యంగా మద్రాసు రాష్ట్రంలో హిందీ వ్యతిరేక ప్రచారం మిమ్మరంగా కొనసాగుతున్నది. ఈ సంచికకు సందేశం పంపించిన శ్రీ మాన్ రాజగోపాలాచారిగారు తాము హిందీ భాషావ్యాప్తికి విరోధులం కామని, అయితే ఆంగ్లమే అఖిల భారతానికి అధికార భాషగా ఉండాలనీ అన్నారు.

మరికొన్ని సంవత్సరాలు గడిచిన తరవాత నయినా యావద్భారతతానికి హిందీ అధికార భాష కాక తప్పదు. ఇలాగే ఇంకా చాలా కాలం దాకా పనం ఇంగ్లీషు భాష అభ్యసించక తప్పదు. జాతీయాంతర్జాతీయ సాంస్కృతిక సంబంధాలకు ఈ భాషలు రెండు అత్యంత ముఖ్యమయినవే.

అయితే కొందరు వీర హిందీవాదులు వల్ల భారత దేశంలో చాలా చోట్ల హిందీ వ్యతిరేకత తలెత్తుతున్నది. దీనికి దక్షిణ భారత హిందీ ప్రచారక సభవంటి సంస్థలు దక్షిణ భారతీయ భాషలలో నుంచి ముఖ్యమయిన గ్రంథాలు వివిధా హిందీలోనికి అనువదింప జెయ్యాలి. ఇలాగే హిందీలోని కొన్ని ముఖ్య గ్రంథాలు దక్షిణ భారతీయ భాషలలోని కనువదింప జెయ్యాలి. ఆయా ప్రాంతాల సంస్కృతి అభివృద్ధికి పాటు బడాలి. కేవలం భాషా ప్రచారంతో మాత్రమే సంతృప్తి పడక వివిధా భారతీయ భాషల సాంస్కృతిక సమ్మేళనానికి ప్రయత్నించినప్పుడే హిందీ వ్యతిరేకత ఉపశమించగలదు.

ఆంధ్ర శాఖవారు 'నవంతి' అని ఒక చిన్న పత్రిక ప్రచురిస్తున్నారు. మరికొన్ని పుస్తకాలు కూడా ప్రచురించారు. కాని ఇది చాలదు. హిందీ వాదులు అన్ని విధాల మిగిలిన భాషలమీద పెత్తనం చలాయిస్తున్నారన్న భావం తొలగనంతవరకు ఏదో ఒక రూపంలో హిందీ వ్యతిరేకత వెలగేగుతూనే ఉంటుంది. కనక ఈ అపోహ తొలగించి భారతీయ భాష సౌహార్దం పెంపొందించినప్పుడే దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఉనికి సార్థకం కాగలదు. ముఖ్యంగా ఉత్తరాది వారు ఈ విషయంలో చాలా మెళకువతో సామరస్య దృష్టితో వ్యవహరించాలి.

ఈ సంచికలో మొదటి విభాగంలో దక్షిణ భారతంలో ముఖ్యంగా ఆంధ్రలో జరిగిన హిందీ ప్రచార చరిత్ర వివరించారు. రెండవ విభాగంలో ఆంధ్ర సంస్కృతికి సంబంధించిన వ్యాసాలు కొన్ని ప్రచురించారు. ఇది సర్వథా హర్షింప దగినదే. అయితే కొందరి ఛాయా చిత్రాలు రెండు మూడు సారులు ముద్రించారు. అన్ని విధాల చక్కగా ఉన్న ఆంధ్రశాఖ రజతోత్సవ సంచికలో ఇది కొంచెం ఎబ్బెట్టుగా ఉన్నది.

దక్షిణ భారతంలో, తత్రాపి ఆంధ్రలో జరిగిన హిందీ ప్రచార కృషి చరిత్ర పరిశీలించ దగినదిగా వారిది తప్పక పరిశీలించ వలసిన సంచిక.

శ్రీమద్భగవద్గీత

(వ్యాఖ్యాత : ఈశ్వర సత్యనారాయణశర్మ, ప్రకాశకులు : సాధన గ్రంథమండలి., తెనాలి, వెల : రెండురూపాయలు.)

తెలుగులో భగవద్గీత కింతకు ముసుపెన్నెన్నో వ్యాఖ్యానాలు వెలువడ్డాయి. నేటికి వెలువడుతూనే ఉన్నాయి. భగవద్గీత భారతీయుల ఆధ్యాత్మికచింతన కొక మహానీయ స్ఫూర్తి దర్శనము. శ్రీ ఈశ్వర సత్యనారాయణశర్మగారు భగవద్గీతలోని నవమాధ్యాయం రాజగుహ్యయోగం మాత్రమే ప్రధానంగా స్వీకరించి ఈ గ్రంథం రచించారు.

భగవద్గీత 18 అధ్యాయాలకు ఒండొంటితో అత్యంత సంశ్లిష్టమైన సంబంధమున్నది. శ్రీ శంకరులు జ్ఞాన యోగానికి, శ్రీ మధ్వాచార్యులు భక్తి యోగానికి ప్రాధాన్యమిచ్చి తమ తమ భాష్యాలు ప్రవచించారు. ఆధునికులలో శ్రీ తిలక్ కర్మయోగానికే ప్రాధాన్యం కల్పించారు.

ఇంకా వ్యాఖ్యాతలనేకులు అనేక విధాలుగా భాష్యాలు రచించారు. అయితే భక్తి జ్ఞాన వైరాగ్యాలు మూడు మాత్రమే ప్రధాన ప్రస్థానాలుగా నిలిచాయి.

కాని ఈ విభేదం సాధన దశలలోనే గోచరిస్తుంది. కైవల్య దశలో ఈ మూడు త్రివేణీ సంగమములై ఏకీభవిస్తాయి. భగవద్గీత నవమాధ్యాయంలో జ్ఞాన విజ్ఞానాదుల వివేచనంతో బాటు భక్తి యోగాదుల ప్రధాన సిద్ధాంతాల జీవాలు కొన్ని గోచరిస్తాయి.

దీనికి క్రింది శ్లోకమొక తార్కాణ.

'మన్మనా భవ మద్భక్తో
మద్యాజీ మాం నమస్కురు
మామే వైష్యసి యుక్త్వైవ
మాత్మానం మత్పరాయణః'

శ్రీ సత్యనారాయణగారు తమ లేఖ తెలుగు వ్యాఖ్యానంలో క్లిష్టములయిన త్రిమత వివాదాలను గురించి గాని, తదితర వివాదాస్పద విషయాలను గురించి గాని ప్రస్తావించలేదు. ఈ అధ్యాయంలో ఉన్న నన్ని 34 శ్లోకాలు. వీటి కన్నిటికి సరళములయిన ప్రతిపదార్థాలే కాక, విశేష వివరణలు, అవతారికలు వ్రాశారు. ఇంతేకాదు, సాంప్రదాయకముగాను ఆచార వ్యవహారాలతో బాటు ప్రగాఢమయిన పరమేశ్వర భక్తి నిత్య సౌఖ్యదాయక మని సోదాహరణంగా నిరూపించారు.

వీరు స్వయంగా సాధకులు. అధ్యాత్మిక నివేదనపరులు. ఇందువల్లనే వీరి వ్యాఖ్య గాయితీ కలిగిన విజ్ఞానువుల కెంతో ఉపయోగించగలదు.

—'శాస్త్రి']

తొలి లిఖిత రాజ్యాంగ పత్రం

(5 వ పేజీ తరువాయి)

లకు అనుగుణంగా ప్రజల అవసరాలను తీర్చటానికి రాజ్యాంగ సవరణ అనేది ఒక మార్గం మాత్రమే. రాజ్యాంగ సూత్రాలకు శాసన సభలు, ప్రభుత్వం, న్యాయ స్థానాలు సరైన నిర్వచనాలు ఇస్తూ అమలు జరిపించటం అన్నిటికంటె ముఖ్య విషయం.

రాజ్యాంగ సూత్రాల మేరకు శాసన సభలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను నిర్వచించే అధికారం, అర్హత సుప్రీం కోర్టు 1803లో మేర్బరీమేడి వన్ల మధ్య జరిగిన దావా వాటినుంచీ న్యాయ స్థానాలు రాజ్యాంగ సూత్రాలపై నిర్వచనం ఇవ్వటం ప్రారంభమైంది. ఆ దావాలో అప్పటి ప్రధాన న్యాయమూర్తి జాన్ మార్షల్ చరిత్రాత్మకమైన తీర్పునిచ్చారు.

రాజ్యాంగ విషయాలలో శాసన సభ—ప్రభుత్వం మధ్య భేదాభిప్రాయాలు వచ్చినప్పుడు సుప్రీమ్ కోర్టు సంధాన కర్తగా వ్యవహరిస్తూ వచ్చింది. ఇది కొన్నాళ్లపాటు ఆర్థిక, సాంఘిక సంస్కరణలకు అడుసుదారుగా వ్యవహరించింది. చివరకు అత్యధిక సంఖ్యాక ప్రజల ఆమోదం గల సంస్కరణలను, రాజ్యాంగ సవరణల ద్వారా నైనేమి, కోర్టు దోరణులలో వచ్చిన మార్పులు వల్లనైతేనేమి, శాసనాలుగా అమలు జరపటం జరిగింది.

శాసన సభలు గానీ, ప్రభుత్వాలు గాని, వ్యక్తి హక్కులకు, భంగం వాటిల్లే పద్ధతులు తీసుకొన్నప్పుడు కోర్టు వాటిని నివారించ గలిగింది. సాంఘిక ఆర్థిక సంస్కరణల విషయంలో, పౌరసత్వాల విషయంలో వెలువడిన కొన్ని కోర్టు తీర్పులు పట్ల కొన్ని వర్గాల ప్రజలు అసమ్మతి తెలిపిన సందర్భాలూ ఉన్నవి. ఇందుకు ఉదాహరణ పాటశాలలో "పేర్పాటు పద్ధతి రద్దు చేస్తూ 1954, 1955 సంవత్సరాలలో ఇచ్చిన తీర్పులు. అయితే కాలక్రమేణా ప్రజలు కోర్టులను పౌర హక్కుల భద్రతా సాధనాలుగానూ, సమాజంలోని భిన్న వర్గాల మధ్య సంభవించే వివాదాల పరిష్కర్తలుగానూ గుర్తించ గలిగారు. నేడు దేశ ప్రగతిలో తీవ్రతరగా న్యాయస్థానాలు నిర్వహించే భూమికను ప్రజలు పూర్తిగా బలపరుస్తున్నారు.

అమెరికన్ రాజ్యాంగం కృష్ణమైనది. సుస్థిరమైనది, పరిపాలనా వ్యవస్థకు సమర్థవంతమైన ప్రాతిపదిక వంటిది. వ్యక్తి హక్కుల రక్షణకు ఇది ప్రభుత్వాధికారాలనే పరిమితం చేస్తున్నది. అధికారుల అక్రమ చర్యలనుంచి పౌరులను కాపాడటానికి పంపాలనా వ్యవస్థను విభజించి, ఈ విభాగాల మధ్య సంధాన కర్తగా రాజ్యాంగం వ్యవహరిస్తున్నది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విస్తృత అధికారాలు రాజ్యాంగంలో నిర్వచించబడి ఉన్నవి. మారే పరిస్థితులకు అనుగుణంగా ఈ అధికారాల పునర్నిర్వచనకు ఈ రాజ్యాంగంలో వీల్లు ఉన్నవి. మొదట 40 లక్షల మంది ప్రజలు గల 13 రాష్ట్రాలకు మాత్రమే ఉద్దేశించి రచింపబడినప్పటికీ ఇప్పుడు దాదాపు 19 కోట్ల జనాభా గల 50 రాష్ట్రాల అవసరాలకు కూడా అమెరికన్ రాజ్యాంగం తగినట్లు ఉన్నది.

నీగ్రో యాత్ర

(5 వ పేజీ తరువాయి)

అప్పటినుంచీ పాల్ రాబ్సన్ పూర్వపు మనిషిగా లేడు."

కృష్ణేవ్, స్టాటిస్‌నుగురించి ప్రకటితం చేసిన విషయాలు బహుశః రాబ్సన్‌కు నిరాశ కలిగించి ఉండవచ్చు. అప్పటి విషయాలన్నీ అబద్ధమైతే, ఇప్పుడు నిజమైనదేమిటి అని ప్రశ్న. ఇలాగే నిరాశచెందిన కొందరు వ్యక్తులు ఇనుపతెరకు ఇవతలగల స్వేచ్ఛా ప్రపంచంలోనికి వచ్చివేసి వారివారి ఉద్దేశాలను నెరవేర్చుకొంటున్నారు. రాబ్సన్ సన్నిహితులు అతనికి ఆ అదృష్టం పట్టనివ్వడంలేదు. స్వేచ్ఛా ప్రపంచంలో ఉంటే ఏమి చెప్పి పోతాడో అని తొందరగా జెర్సీ గోడ ఆవలివైపుకు తోసుకపోయారు.

ఎంత విచారకరం! విధి వైపరీత్యం! అమెరికాలో అతని వంశీయులైన నీగ్రోలు దుర్మత్యంతో ఉవ్వెత్తున లేచి తమ హక్కులను పొందడానికి అమెరికా రాజధాని నగరంలో భగీరథ ప్రయత్నాలు చేస్తున్న సమయంలోనే పాల్ రాబ్సన్‌ను వదిచ్చుడు కాకుండగా గోడ వెనుకకు తరలించారు.

[పొరం పర్వేసు.]

గ్రంథ పరిచయం

శ్రీ వేంకటేశ్వర సుప్రభాతము

భక్తి భావపద బంధురమైన సుప్రభాత గీతముసకు ఆంధ్రీకరణము. అనువాదము సంస్కృత శ్లోకములలోని భావస్ఫుటములకు లోపము రాని విధంగా అలతి అలతి పదములతో అతికినట్లు పద్య రూపంలో సాగినది. ఇందు శ్రీ వేంకటేశ్వర సుప్రభాతము, వేంకటేశ ప్రపత్తి, శ్రీ నారాయణ స్వామి సుప్రభాతము, సీతారామ స్తుతి, అంజనేయ స్తుతి, శ్రీ వేంకటేశ మంగళ శాసనం కూడా చేర్చబడినవి. ఆంధ్రీకర్త : వడ్డూరి అచ్యుతరామయ్య; వెల : 75 న. పైసలు; పుటలు : 48; ప్రకాశకులు : వడ్డూరి అచ్యుతరామయ్య, కన్నావురం.

భావతరంగాలు

ఇది 26 శీర్షికలతో వ్రాసిన గేయ సంపుటి. "ఓ .... శోభకృతు !" అన్న గేయంలో భూత భవిష్యద్వర్తమానాల సమన్వయంతో ఉద్బోధిస్తాడు రచయిత. ఇది కవికి తప్పనిసరిగా అవశ్యకము. కాని ఉద్వేగంలో వచ్చిన పదజాలములో కూర్చబడిన కవిత్వము కాబోలు అటనట పద ప్రయోగంలోని అవౌచిత్యం కొట్టవచ్చినట్లు కనిపిస్తుంది. భావతరంగాలను ఉద్వేగంతో కాక ప్రశాంతంగా మనసు చేసుకొని వ్రాస్తే ఈ రచయిత కవిగా రాణించగలరు. (రచన: తంగెళ్ల పాండురంగశర్మ; వెల : రూపాయి; పుటలు : 64; ప్రతులకు : శర్మ పబ్లికేషన్స్, 10—70 పార్కు రోడ్డు, విజయవాడ—1)

సాధారణ ప్రజాప్రార్థన

సులభ ప్రార్థన వివరణ సంపుటి, 128 పేజీలు. వెల: రూ 1.25. క్రైస్తవ వాఙ్మయ సమాజ ప్రచురణ. ప్రతులు అభించుచోటు: క్రిస్టియన్ లిటరేచర్ సొసైటీ, పోస్టు బాక్స్ 501, పార్క్‌టౌన్, మద్రాసు—3.

చిట్టికి చిరుగంట

(తమిళ మూలం : ఆళవల్లియువ్వ. తెనుగు అనువాదం: చల్లా రాధాకృష్ణశర్మ. వెల: రు. 1—75. ప్రతులకు: ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్.)

ఇది పిల్లలలోని నిష్కల్మష ప్రేమమాని జీవకారుణ్యాన్ని, పట్టుదలను చాటే చక్కని నవల. పిల్లలకు చక్కిలిగింతలుపెట్టి, చక్కని నీతిని–పట్టుదల గలవారికి ఎల్ల పనులు సవకూరు—ను నీతివాక్యాన్ని బోధించే రచన.

పల్లల హృదయాలు నెరిగి వారికి అర్థమయ్యేట్లుగా వారి బుల్లి మాటలలోనే శ్రీ చల్లా రాధాకృష్ణశర్మ చక్కగా అనువాదం సాగించారు. బాపు గీసిన బొమ్మలు కంటికీ మనసుకూ కమ్మదనం కూర్చేదిగా, ముచ్చట వేసేవిగా ఉంటూ, బాలల మనసులకు సునాయాసంగా ఉల్లాసము కల్పించేవిగా ఉన్నాయి.

మెరుపు

సంపాదకుడు: శ్రీ కృష్ణ వెల: 15 న పై; ప్రాప్తిస్థానం: 38–హబిబుల్లారోడ్డు మద్రాసు 17.

ఈ సంపుటిలో నాటుడు శ్రీ అక్కిచేని పాఠకుల ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. చిటపట–పటపటలు శీర్షికను శ్రీ యేచూరి చలపతిరావు హాస్యపూరితంగా నిర్వహించారు. తాజా చిత్రాల వార్తలు, ప్రేమకానుక సీరియల్, లధిమాపాటుడు అక్కిచేని అగ్రపూర్వాల సంస్థ గురించిన పాఠకుల అభిప్ర

గంటలు గంటలు బస్సులకోసం వేచివుండటంకంటే నలుగురు పిల్లలుకలసి ఒకరిక్షాలో పోతుంటారు; ఈనగరంలో; నలుగురేమిటి ఒక్కోమారు ఆరుగురు, ఏడుగురు వెళుతుంటారు ఒకేరిక్షాలో.

కొందరికి గ హమేకాదు తానులాగ సమస్త జన్మిక్షాకూడా స్వర్గసీమయే మధ్యాహ్నం వరకు పనిచేసి అలసి, సొలసి ఒక రిక్షాలోనే కూర్చొని భోజనం చేస్తున్న చిత్రం

లక్షమందికిపైగా జీవనాధారం కల్పిస్తున్న....

హైదరాబాదు రిక్షాలు

"హే! రిక్షా!...చల్ తే మీఁయా?"
"చల్ తేబాబూ...కఁహా జానా?"
"వాష్మినార్ ... ఏక్ సవారీ, క్యాదేనా?"
"తే ఆవె దేఖ్ సాబ్"
"నై, నై, చారానా"

రాజధానీనగర జీవితంలో నిత్యమూ సినిమాహాళ్లవద్దనో, బస్సుస్టాపుల వద్దనో ఇవే నిత్యతతి విచిత్రమైన సంభాషణల్లో ఇది ఒకటి.

చిన్నవిగా, అందంగా, పిచ్చుకమ్మ గూళ్ల లాగా ఉంటాయి ఇక్కడి రిక్షాలు. ఎక్కడ విలబడ్డా, ఏనైపు చూచినా పెలయేళ్ల లోని ఆలల్లగా, నడివీధుల్లో ప్రవహించి పోతుంటాయి. రిక్షాఎక్కి "చలో మీఁయా" అని పూర్తిగా అనకమునుపే అరమైలుదూరం వెళతాం. ఒక అరమైలే మిటి? ఆ మడలు దాటిపోతుంటాయి మనాయాసంగా ఇక్కడి రిక్షాలు.

మధ్య తరగతి ఆసామీకి 'రిక్షా' ఒక వరప్రసాదంలాంటిది. రూపాయంకు రూపాయలు ఖర్చుపెట్టి టాక్సీలలో వెళ్లలేడు.

శ్రీ
వాసిరాజు ప్రకాశం

ఇక అందరికీ అందుబాటులో ఉండే బస్సుల విషయం చూతామా— అంటే— అదొక విషాద గాథగా తయారవుతుంది. రహస్యం చెప్పాలంటే, ఇక్కడ బస్సులు ఒక్కోమారు ఊరేగింపులా వస్తుంటాయి.... లేదా గంటలు దాటి పోతున్నా, పమ్మె వేశాయా అన్నట్లు అసలు రానే రావు. ఇలాంటి పరిస్థితిలో రిక్షాలు కాక మరే మిటి శరణ్యం?

టాంగా-వెర్సస్-రిక్షా

రిక్షాలు, ఈ హైదరాబాదు నగరానికి 'అచ్చొచ్చాయని' వాడుక. మొదట్లో, 'టాంగాలు' ఉండేవి. అందమైన గుర్రాలను ఈ టాంగాలకు కట్టించి నడుపుతుండేవారు. కాని ఈ నాడు ఆ టాంగాల పద్ధతి పోయి, ఆ స్థానాన్ని రికాలు ఆక్రమించుకొన్నాయి. అయినా, అర్థబలం ఉండి, అంగబలంలేని కొన్ని కుటుంబాల వారు ఇంకా ఈ 'టాంగా'లనే స్వంతానికి వాడుకొంటూ, ప్రాచీన సంప్రదాయాన్ని నిలబెడుతున్నారని వినికిడి. ఏమైనా, రిక్షా అనేది ఒక మహా ప్రపంచ మయితే, 'టాంగా' అనేది చిన్న 'అగ్రహారం' అవుతుంది.

'రిక్షా'అనే ఈ వాహనం అసలు మనది కాదు; మనలను ఎన్నో విషయాలలో మురిపించి మైమరిపించిన పాశ్చాత్యులది అంతకన్నా కాదు. కొన్ని దశాబ్దాల క్రిందట, జపానులో తొలుతగా ఈ వాహనం వెలుగులోకి వచ్చింది. ఆ నాటి నుంచి ఇది ప్రపంచంలోని పలుదేశాలలో చలామణీ కావటం ప్రారంభించింది. ఈ రిక్షాలు హైదరాబాదుకు వచ్చి కూడా అంటా కలిపి, 50 సంవత్సరాలు కాలేదు.

మనిషిమీద మనిషి

అత్యధిక సంఖ్యలో రిక్షాలున్న నగరాల్లో హైదరాబాదుకూడా ఒకటి. ప్రతి రోజూ 1½ లక్షల మంది ఈ వాహనాన్ని వినియోగించుకొంటున్నారు. మరో లక్ష మంది దీనినే జీవనాధారంగా గడుపుకొంటున్నారు. ఎన్ని రిక్షాలు నగరంలో ఉన్నాయో చెప్పటానికి వీలేలేదు. కారణం ఏమంటే, రిక్షాలన్నీ లైసెన్సు పొందక పోవటమే. అందువల్ల ఆ సంఖ్యను ఎవరైనా ఉదహరించినా, అది తప్పే అవుతుంది. కాని, మొత్తంమీద 20 వేల రిక్షాలున్నాయని మాత్రం చూచాయగా చెప్పవచ్చును.

రిక్షావాళ్లు— ఏంత 'రిక్షావాళ్ల'యినా — మనుషులే. మీకు నాకు ఎలా వోటింగు హక్కు ఉన్నదో— వాళ్లకూ అదే హక్కు ఉన్నది. అంతేకాదు. వాళ్లంతా ఒక 'యూనియన్'గా ఏర్పడ్డారు. వాళ్లకూ ఒక నాయకుడు ఉన్నాడు. నాయకుడు ఎలా చెపితే, అందరూ అలా వెళతారు. అందువల్ల, వారు ఏమన్నా, ఏక కంఠంతో అంటారు.

ఒక రోజున, ఒక రిక్షావాలాను పిలిచి— "మీ యూనియన్ ఎక్కడ?" అని అడిగాను. ఆతడికి ఎంతో సంతోషం వేసింది. ఏవరో అప్త బంధువువచ్చి, క్షేమ సమాచారాలు అడిగినట్లున్నది అతనికి. వెంటనే ఆ ప్రక్కన ఉన్న తన రిక్షాను తీసుకవచ్చి, నన్నూ, కెమెరాతో 'రెడీ'గా ఉన్న మా మహేశ్వర్‌ను తీసికెళ్లి, యూనియన్ కార్యకలాపాలను తెలిపాడు. "ఎంత పెడివోళ్లవయినా, యూనీను మాకు అండ బాబూ?" అన్నాడు అతను.

మాగతేంకాను?

ఎల్లిమీద పిల్లని, పిల్లిమీద ఎల్లిని ఎక్కించి, తమాషా చూడటం అలవాటు చేసికొన్న మన ప్రభుత్వం, ఆ మధ్య రిక్షాలను తీసెయ్యాలని నిశ్చయం చేసిందట? "అయ్యో! రామచంద్రా! అదేమిటి ఏదో పాట్టకూటికి వాళ్ల అవస్థ వాళ్లు పడుతుంటే మధ్య ఈ బాధ ఏమిటి?"— అనుకొని, ముక్కుమీద వేలువేసికొన్నారు ఎగరవాసులు. "అయినా, బస్సులూ సరిగా రావు, టాక్సీకా డబ్బులేదు, 'ఇంకా రిక్షాలు పోతే, మా గతేంకాను?"— అని కూడా విస్తుపోయాయి సెంకుటిళ్లు.

బాగా గుర్తున్నది.... ఆ మధ్య "ఇండియన్ ఇన్స్టిట్యూట్— ఎకనామిక్స్ శాఖ" వారు హైదరాబాదులో 'రిక్షావాళ్ల' దైనందిన జీవిత పరిస్థితులను తెలిసికొనేందుకు ఒక 'సర్వే' జరిపారు. రిక్షాలను తీసేస్తే నగరం జీవితం స్తభించి పోతుందని కనీసం 25 వేల మంది కొత్తగా 'ఎంప్లాయిమెంటు ఆఫీసు'ల్లో పేర్లను రిజిస్టరు చేయించుకొనవలసి వస్తుందని — ఈ సర్వే సూచించింది. రిక్షాలను ముందు తీసెయ్యమన్న కేంద్ర ప్రభుత్వమే ఆ తరువాత 'మా ఇష్టం' అన్నది రాష్ట్ర ప్రభుత్వంతో.

రిక్షాల ఆవశ్యకతను చర్చించేందుకు ఒక కమిటీ వేయాలన్నారు కొందరు. "అయ్యో, భగవంతుడా! 'ఏ' అంటే, కమిటీ 'ఆ' అంటే కమిటీ — ఎందుకయ్యా ఈ కమిటీలు.... అసలు ఈ కమిటీలు ఏం చేస్తున్నాయో తెలిసికొనేందుకు ఒక కమిటీ వేయాలి" అని ఎలుగెత్తి చాటారు కొందరు. ఏమయితేనేం, భగవంతుడు మేలు చేయటంవల్ల అలాంటి కమిటీలేం యానిమకం ఏమీ జరగలేదు.

హైదరాబాదులో రిక్షాలు నడపటం కూడా ఒక సమస్యే. మిట్టపల్లాలలో, గట్టుల్లాగా చిన్నచిన్న పర్వతాల్లా ఉంటాయి ఇక్కడి రోడ్లు. రిక్షాలు చిన్నవి కాబట్టి బ్రతికి పోయాం... లేకపోతే, విజయవాడ రిక్షాలు ఇక్కడ పెడితే రిక్షాలు తొక్కేందుకు ఒక్కడూ ముందుకురాడు.

తనకు, తనలాంటి రిక్షావాళ్లకు ఉన్నన్ని కష్టాలు ఈ ప్రపంచంలో మరెవరికీ ఉండబోవని ఒక రిక్షావాలా అన్నాడు: —"మా రిక్షా వోనర్లు' అద్దె పెంచమని నిలాయిస్తుంటారు. ఇక ప్రతిరోజూ, అర్థ రూపాయి ఇచ్చే చోటుకి నాలుగణాలు వస్తానంటారు. మధ్య మధ్య పోలీసుల బాధ ఒకటి. దీనికి తోడు మా సంసారాలు మావి. ఏం చెప్పను?" అంటాడతను.

ఇక రిక్షా రుజమూలను అడిగితే— "రెక్కలారిపప్పటి నుంచీ అక్షి ఖర్చులు. చోరడంతో పెట్టుబడి. దమ్మిడీ లాభం లేదు." అని వాపోతాడు.

పోలీసులను అడిగితే— "హే దరోబాదు రిక్షావాళ్లు మంచివాళ్లే కాని, కాస్త పొగరెక్కువ సార్! అంటూనా, 'లైట్' లేకుండా పోతే మేమేం చేస్తాం? మా డ్యూటీ మేం చేస్తున్నాం," అంటారు.

"ఏమిటయ్యా రిక్షావాలా, పోలీసులు మాదు ఏలా అంటున్నారో" అని అడిగితే— "అది కాదండి. వాళ్లడిగిన రోటికల్లా రిక్షాలో వూరికనే ఎక్కించుకొని పోనాలి. లేకపోతే కష్టం" అంటాడు రిక్షావాలా.

ఇదీ పరిస్థితి.

నగరంలో ఏ మూలన చూచినా, ఒక రిక్షా షెడ్డు కనుపిస్తుంది. అందులో అయిదారు రిక్షాలు. మొదట్లో రిక్షా లాగినవాళ్లే, కొందరు ఈ నాడు 'షెడ్డు' పెట్టుకొన్నారు.

ఈ సందర్భంలో ఒక విచిత్రమైన దృశ్యం అంతా నొకదాన్ని చెపుతాను. ఒక మసలాయన షెడ్డు నడుపుతున్నాడు. "ఏంతాతా, ఏవూరు మీది?" అని అడిగాను. "ఏం? చెప్పను బాబూ. అదంతా పెద్ద కథ. జాగీర్లు పోయాయి; ఈ జాతర మిగిలింది" అన్నాడతను.

వీరా విధారిస్తే, అతడు ఒకప్పుడు జాగీర్దారట. జాగీర్లు ఎటూ పోయాయి. ప్రభుత్వం ఇచ్చే భరణం పొక్కాకు చాలదట.—"అయినా నాదేముంది? నాతోపాటే జాగీర్దార్లు చేసినవాళ్లు, ఈరోజున 'కోఠీ' సెంటర్లో మిరపకాయ బజ్జీలు అమ్ముకొంటున్నారు" అని కూడా ఆ రిక్షా ఓనరు తృప్తిపడి, నేడిగా నిట్టూర్పు విడిచాడు.

రిక్షావాని దైనందిన జీవితం ఎలా ఉంటుందో తెలిసికోవాలన్న కుతూహలంతో, 'ఒక రిక్షావాలకు' పది రూపాయల ముడుపు చెల్లించుకుని, కొన్ని గంటలసేపు అతనితో ఒక పూరింట్లో గడిపాం. నా వెంట మా ఫోటోగ్రాఫరు మహేశ్వర్ కూడా వచ్చాడు.

అతడు రిక్షాను షెడ్డులో ఇచ్చి ఇంటికి వెళ్లుతుంటేనే, ఎదురుగా వచ్చి స్వాగతం పలికింది అతని శ్రీమతి. ఇంకా బాగా చీకటి పడలేదు.

అతని పిల్లలు కూడా "బాబు ఒచ్చిండు" అంటూ గంతులేశారు. వాళ్లు 'బాబు' వెంటనే ఉన్న మా ఇద్దరినీ వింతగా చూచారు.

నగరానికి వెలుపల పదిమైళ్ల దూరాన ఉంది వారిల్లు. ఇల్లు చిన్నది. తాటాకు పాక. చుట్టూ మురికి పేరుకుపోయిఉన్నా, ఇల్లు మాత్రం శుభ్రంగా ఉంచారు. ఇల్లంతా అలికి ఎర్రమట్టి పెట్టిఉన్నది. వాళ్ల పాదరాలు కూడా 'పరిశుభ్రంగా' నిష్కల్మషంగా ఉన్నాయి.

"ఈఇల్లంతా మాకు తెలిసినోళ్లే ....మన సంగతి పేపర్లో ఏస్తరు" అంటూ పరిచయం చేశాడు ఆ రిక్షావాలా, తన శ్రీమతికి.

ఆరోజు అతడు ఆరు రూపాయలు సంపాదించాడట. రెండు రూపాయలు తీసి తన భార్య చేతికిచ్చి, మంచి బియ్యమూ, ఇంకేవో తెమ్మని చెప్పాడు. "ఇయ్యాల ఇందు సెయ్యనే" అన్నాడు భార్యతో. వెంటనే ఆమె ఎక్కడికో వెళ్లి, మరో అరగంట సేపటికి కొన్ని సామాన్లు పట్టుకొచ్చి వంట ప్రయత్నంలో నిమగ్నురాలయింది.

"రోజూ ఎంత ఖర్చు పెడతావు?' అని అడిగాను.

"ప్రతిరోజూ, ఆరు రూపాయలు రావు బాబూ. వచ్చిన రోజున వత్తయ్, లేని రోజున కాలీ" అన్నాడు. "వచ్చిన డబ్బుల్లో రోజూ రూపాయి తీసి, వెల కాగానే, మా బాబుకు పంపిస్తా" అన్నాడతను. నిజంగా ఆశ్చర్యమేసింది. బి. ఏ. లు, ఎం. ఏ. లు చదివినవారికంటే, అతడే ఘనుడని అనిపించింది. మిగిలిన డబ్బులు తీసి దాచుకుంటారట — లేని రోజున పనికొస్తాయని. ఎంత ముందు చూపు?

బాగా పొద్దుపోయింది. తొమ్మిది దాటిట్లున్నది. ఇంటలో నిస్తరుకుల్లో ఏవేవో పెట్టి తీసుకుని వచ్చింది, అతని భార్య. నా కొకటీ, మహేశ్వర్‌కు ఒకటీ, తన భర్తకొకటీ ఇచ్చింది.

ఆ 'అప్యాయత' చూసి మురిసిపోయాం. ఆ ఖుర్రలు, పదార్థాలను సేవించేదూరా లెక సేంధిరాదు.

నేను మా ఇంటికి అందులో ఏమేం ఉన్నాయో, ఎలా ఉన్నాయో నీకు చెప్పేందుకు కొద్దిగా రుచి చూచాను. "అబ్బ! చప్పంగా ఉన్నాయి. అతనికు మళ్లీ నాటికైనా చూడలేకపోయాం. అవును. రాజను చూచిన కళ్లతో మొగుణ్ణి చూస్తే మొబ్బుబుడ్డేస్తుందని సామెత. అంతే బ్రుందావన్, తాజమహల్ హోటళ్ళు అలవాటుపడ్డ వారికి అవేం రుచిస్తాయి?

నేం లేచి తిరిగి రాజమహేంద్రి సిద్ధ

(9 వ పేజీ చూడుడు)

tik-20
టిక్-20 పల్లులను చంపును
గయగి దయబినన్
ఒక అలా-పైపన్ ఉత్పత్తి

అనాసిన్ తలనొప్పికి చాలా మంచిది



అనాసిన్ నొప్పిని నివారించును-జ్వరమును తగ్గించి నరముల పోట్లను శమనపరచును మరియు నీరసమును తొలిగించును

అనాసిన్ సురక్షితమైన వైద్యుని ఔషధయోగము వంటిది. దీనిలో వైద్య శాస్త్రీయంగా అమోదించబడిన ఓషధి పదార్థముల కూడిక వున్నది. అది తలనొప్పులు, జలుబులు, జ్వరం, పంటి నొప్పి వొళ్ల నొప్పులను పూర్తిగాను, అతి శీఘ్రంగాను నివారించును.

అనాసిన్ చాలా మంచిది ఎందుకనగా అది నాలుగు విధాల చర్యజరుపును

2 బిళ్లలు 18 న.పై. మాత్రమే

Registered Users: GEOFFREY MANNERS & CO. LTD.



ఎంత ఒన్నదయినప్పటికి రిక్షా ఎంతో పెద్దవస్తువులు మోసుతెడుతుంది. అఫ్‌జల్‌గంజ్ వద్దనున్న 'నజ్‌పూల్' బ్రిడ్జిమీద తీసిన చిత్రం ఇది. నిత్యమూ ఈవంతెనమీద కనీసం పదివేల రిక్షాలు నడుస్తుంటాయని అంచనా.



'రిక్షాలాగి' గంపెడు సంసారం ఈదుతున్న ఒక రిక్షావాలా కుటుంబం.

నమ్మకమైన ఫార్గో



అనుభవంగల ఫార్గో స్వంతదారులు చెబుతారు ఫార్గోలమీద పెట్టుబడి మంచిదని. ఫార్గోలు నమ్మకమైనవి. రాకవెల్ స్టాండర్డ్ టిమకెన్ ఆక్సెల్స్‌కు మా కృతజ్ఞతలు—నిర్భయంగా రోడ్డు, లోడు పాకులను తట్టుకోగలవు. ఈ రాకవెల్ టిమకెన్ ఆక్సెల్స్‌మీద అధికంగా పేలోడును తీసుకుపోవడానికి ఎంతమాత్రమూ సందేహ పడనక్కరలేదు. ఫార్గో కొనడానికి చౌక కాబట్టి మీరు ఎక్కువగా కొనవచ్చు.

ఆశ్చర్యమేముంది దక్షిణ భారతదేశంలో బస్ ట్రాన్స్‌పోర్టు వ్యాపారస్తులు చాలామంది ప్రతి ఏటా ఫార్గోలను కొంటారు.

ప్రతీ ఫార్గోకికూడా విస్తారంగా టివియస్‌వారి సర్వీసు సహాయం ఉంటుంది.

ట్రాన్స్‌పోర్టు వ్యాపారస్తులు తమ బళ్ళను తక్కువ ఖర్చుతో నిర్వహించడానికగాను, టివియస్‌వారు అధునాతనమైన సర్వీసును కలుగజేసి దక్షిణ భారతదేశంలో ప్రతి ముఖ్య పట్టణంలోను విడి భాగాలను లభింపజేస్తారు.

టి. వి. సుందరమ్ అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మదురై - తిరుచి - తిరువన్నేలి - పుదుకోట్టై - సేలం - కోయంబత్తూరు - త్రివేంద్రం

TVS

సుందరమ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు - బెంగుళూరు - శికింద్రాబాదు (వ)

నబీదీలర్లు: గారపాటి గారేజి 1959 గాంధీ నగరు విజయవాడ-3 శ్రీ పట్టాభిరామ్ కమర్షియల్ సిండికేట్ వల్లభాయి స్ట్రీటు కాకినాడ ది మోటార్ సేల్స్ కో సుదన్ రోడ్డు అనంతపూరు ఢి యస్ ఆటోమాబాయిల్స్ నెల్లూరు టి యస్ రఘునాథరెడ్డి C/o జనతా ఎక్స్‌ప్రెస్ ట్రాన్స్‌పోర్టు కోఆపరేటివ్ కాలనీ కడప అశోక్ ఆటోమాబాయిల్స్ కమర్షియల్ రోడ్డు కాకినాడ

ఆగ్రా విమాన ప్రమాదం:

దుర్గమ ప్రదేశంలో వైకౌంట్ పతనం

మరికొన్ని భయానక ఉదంతాలు

ఆగ్రా, సెప్టెంబర్ 12: నిన్న ఘోర ప్రమాదానికి లోనైన ఇండియన్ ఎయిర్ లైన్స్ వైకౌంట్ విమానం ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ సరిహద్దువద్ద బందిపోటు దొంగలకు ఆవాసమైన ఒక ప్రదేశంలో కూలిపోయింది.

రోడ్డుమార్గాలు ఏవీలేని యీ తావుకు వెళ్లటానికి వర్షపు ప్రతి నీటి చుక్కలు పడ్డ పిల్లలు, బురదనేలలు గుండా ఆరుమైళ్ల దూరంలోను, గుర్రపుబళ్లు మీద సైకిళ్లమీద పోవలసివచ్చింది.

ఆ ప్రదేశం చేరుకోటానికి యిన్నింటిని అనేక మోటారు శకటాలు రాంపిలో కూరుకొనిపోగా వాటిని సైకిళ్లెత్తటానికి సైనిక క్రేను ఒకటానిని పిలిపించవలసి వచ్చింది.

ఈ విషయవార్త విని ఆగ్రాకు వచ్చిన మృతుల బంధువులను ఆ ప్రదేశాన్ని దర్శించకుండా నివారించారు. విమానం పతనమైన ప్రదేశంమీదుగా విమానంలో పర్యటించటం ద్వారా వారు సంతృప్తి చెందవలసి వచ్చింది.

ఎ. టి. ఐ. విలేఖరి అక్కడికి వెళ్లిచూడగా తునాతునకలై పోయిన విమానభాగాలు, అందులోని ప్రయాణీకుల సామాను, చుట్టూ చాలా దూరంవరకు చిందరవందరగా చెల్లాచెదురుబడి యీ విమానప్రమాదం ఎంతటి భయంకరమైనదీ తోపింపజేసింది. బాగా ఏవుగా పెరిగిన జొన్నచేలలో యీ విమానం కూలిపోయింది.

అంతవిమానము, అందులోని ప్రయాణీకులు ముక్కలు ముక్కలుగా ఎగిరగొట్టబడి పోగా వూరికే విరిగిపోయేస్థితిలోనుండి పళ్ళు తోముకునేబ్రష్, పబ్బుపెట్టె, ఫౌంటెన్ పెన్నుమొదలైన సామానులు తెక్కుచెదరకుండా పడి ఉన్నాయి.

శిధిలాలో పగిలిపోయిన కళ్లజోళ్లు, ఒక సీసీ కెమేరా, ఒకపెళ్లుపోటు కనిపించాయి.

ఈ ప్రమాదంలో సిహాయడైన బొంబాయి సినిమావ్యాపారస్తుడు శ్రీ వి. జె. షా డైరీ గూడా అక్కడ కనిపించింది. 'ముత్తుదీవేవే' అనే తన సినీచిత్రాన్ని ఉత్తరహిందూస్థాన్‌లోని అనేక కేంద్రాల్లో విడుదలచేయనున్న సందర్భంలో ఢిల్లీ వెళ్తున్నట్లు అందులో వ్రాయబడి ఉంది.

శ్రీ షా, కొద్దిమాసాల క్రిందట శ్రీ కె. దత్తాతో కలిసి యీ ప్రాంతంలోనే యీ ఫీలిం షూటింగ్ నిర్వహించి ఉండటం విచిత్రమైన విషయం. శ్రీ దత్తాగూడా యీ ప్రమాదంలో మరణించారు. బందిపోటు కథా వస్తువు ఆధారంగా యీ చిత్రం తీయబడ్డది.

ఆ చుట్టుపట్ల పొలాల్లో టపాలాలూ ఉత్తరాలతో నిండిపోయాయి. వాటిలో చెక్కుచెదరకుండా ఉన్నవాటిని పూర్తిగా తగులపడిపోకుండా ఉన్నవాటినిపాం ఉద్యోగులు భద్రంచేస్తున్నారు.

సామానులో ఉన్న కొన్ని ఏరెయ్యూట దురదృష్టవంతులైన మృతులకోసరాల అన్వేషణకు ఉపయోగించింది.

నిగమబోధ ఘట్టంలో అంత్యక్రియలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12: నిన్నటి సమాన్రసమావేశంలో మరణించిన పద్దెనిమిది వాలకు నిన్న సాయంత్రం యిక్కడి నిగమబోధఘట్టంవద్ద అంత్యక్రియలు జరిగాయి.

హిందూరోహితులు, బౌద్ధశ్రమణకులు, ఆంగ్లికన్, రోమన్‌కథోలిక్ మతగురువులు, ఈ అంత్యక్రియలు జరిపించారు.

ప్రత్యక్షసాక్షి కథనం

ఆగ్రా, సెప్టెంబర్ 12: ఈ విమానం నడిలకాశంలో స్వేచ్ఛలుకున్నట్టు ఈ సంఘటనను ప్రత్యక్షంగా చూచిన ఒకవ్యక్తి చెప్పారు.

గజదొంగల నిర్మూలనలోనికి చెందిన యీ ప్రత్యక్షసాక్షి ఒక పోలీసు కానిస్టేబిలు. ఆనమయంలో అక్కడ వహారా తిరుగుతూ ఉండగా తనకీదృశ్యం కనిపించిట్లు అతడు చెప్పాడు. ఆకాశంమంచి నిప్పు ఉండచుట్టుకొని క్రిందికి రావటం తనకు కనిపించిందని యీ కానిస్టేబులు తెలియబరచారు. తరువాత అది చేనుని గుద్దుకొని పేలిపోయింది.

చిత్తూరులో కాంగ్రెస్ ఓటమికి కారణాలు

ముఖ్యమంత్రితో సాదిక్ అలీ చర్చ

హైదరాబాద్, సెప్టెంబరు 13: పార్లమెంటు చిత్తూరు ఉపఎన్నికలో కాంగ్రెసు ఓటమికి కారణాలనుగూర్చి శ్రీ సాదిక్ అలీ నిన్న ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్య ప్రభృతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి నిన్న మధ్యాహ్నం గ్రీన్ లాండ్సులో శ్రీ సాదిక్ అలీ గౌరవార్థం విందు చేశారు. ఈ ఓటమిలో కులబలము ఎంతవరకు కారణము ఇత్యాది విషయాలను తాము చిత్తూరువెళ్లి విచారించామని శ్రీ సాదిక్ అలీ అన్నారు. దక్షిణాదిన ప్రాప్తించిన మరి రెండు అపజయాలనుగూర్చి విచారించామని పదేశ అఖిలభారత కాంగ్రెసు సమావేశములోపల తమ నివేదిక వెలువడగలదని అన్నారు. శ్రీ సాదిక్ అలీ నిన్నరాత్రి నాగార్జునసాగర్ వెళ్లారు. ఇవాళ మధ్యాహ్నానికి హైదరాబాద్‌వచ్చి రాత్రి ఢిల్లీ వెళ్లిపోతారు.

కోడుమూరు ఎన్నిక దావా

సంజీవయ్య అర్జీపై ట్రిబ్యునల్ నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబరు 12: ఏక సభ్య ఎన్నిక న్యాయస్థానము శ్రీ ఎ. శ్రీనివాసాచారి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య దాఖలుచేసిన అర్జీని త్రోసివేసి ఖర్చులు ఇమ్మనకోవాలని అంటూ శ్రీ సంజీవయ్య అవలంబించిట్లు అనిపిత అరోపణల వాగ్మూలము గెజెటులో ప్రకటించ నవసరము లేదని అందుచేత వారికి వ్యతిరేకముగా శ్రీ పి. రాజరత్నరావుచేసిన ఎన్నికల దావాను త్రోసివేయటానికి వీలులేదని తీర్పు ఇచ్చారు.

శాసనసభ ఎన్నికల్లో కర్నూలుజిల్లా కోడుమూరు నియోజకవర్గమునుండి ఓడిపోయిన శ్రీ పి. రాజరత్నరావు గెలుపొందిన శ్రీ డి. సంజీవయ్యపై ఎన్నిక దావావేశారు.

ప్రజాప్రాతినిధ్యచట్టం శక్షన్ 86లో కోరబడినట్లు అనిపితచర్యలకు సంబంధించిన వాగ్మూలము సరిగా అందజేయలేదని గెజెటులో ప్రకటించలేదని ఈ లాంఛనముతీరితే తప్ప అర్జీని ఎన్నిక న్యాయస్థానానికి పంపినట్లు గాదని, అందువలన ఈ ఎన్నిక దావాను విచారించే అధికారము న్యాయస్థానమునకులేదని శ్రీ సంజీవయ్య తరఫున వాదించబడింది.

అది యోగ్యతలేని అర్జీ అని అందువలన త్రోసివేయదగిందని శ్రీ రాజరత్నం ప్రతివాదముచేశారు.

ప్రజాప్రాతినిధ్యచట్టం శక్షన్ 86 ననుసరించి వాగ్మూలమును గెజెట్‌లో ప్రకటించవలసిన అవసరముగాని ప్రతివాదికి కానీ పంపవసరములేదని అర్జీలోని ఆరోపణలు ఉపపరించబడివున్నందున ప్రకటించకపోయినందువలన ప్రతివాదికి నష్టమేమీ జరుగలేదని న్యాయమూర్తి భావించారు. ఆరోపణలతో గూడిన దరఖాస్తు గెజెటులో ప్రకటించబడి క్రమంగా ప్రతివాదికి అందజేయబడిందని అన్నారు. ప్రకటించకపోవడము లోపము అనుకున్నప్పటికీ శాసనాధికారులుచేసిన పనికి కక్షిని శిక్షించదానికి వీలులేదన్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం

హైదరాబాద్, సెప్టెంబరు 13: శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు కింగ్‌జార్జి ఆస్పత్రినుంచి బయటకు వచ్చారని వారు బాగా కోలుకుంటున్నారని శ్రీ విశ్వనాథం వారి మిత్రులకు వ్రాసిన జాబువల్ల తెలుస్తోంది.

అలూరి చరిత్ర ప్రచురణ

నర్సాపూర్, సెప్టెంబరు 10: శ్రీ అల్లూరి సీతారామరాజు స్మారకచిహ్నంగా ఆయన పోరాటచరిత్రను ప్రచురించుటకుగాను అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య అధ్యక్షతను ఒకసంఘం ఏర్పడింది. శ్రీయుతులు మూర్తిరాజు, వరకాల శేషావతారం (శాసనసభ్యులు) శ్రీ ఎర్రమిల్లి నరసింహారావుగార్లు సంకలనకర్తలుగావున్నారు. అతిత్వరగా ఈ గ్రంథంచరణకు చురుకుగా ప్రయత్నాలు చేస్తున్నారు. వివరాలకు శ్రీ వరకాల శేషావతారం (ఎం.ఎల్.ఏ) నర్సాపూర్.

సాహసజీవి శ్రీ అల్లూరి అందరికీ ఆదర్శప్రాయుడు

శ్రీ కల్లూరి సుబ్బారావు జోహార్లు

హిందూపురము, సెప్టెంబరు 12: "శ్రీ అల్లూరి అతివాది అని పలువురి అభిప్రాయం. కాని ఆయన ఆశావాది అని నా అభిప్రాయం. అంతేకాదు. జంకు గొంకు లేక తన అభిప్రాయం తెలిపెడి ధైర్యశాలి. ఆయన దీక్షాయుత జీవనాన్ని, నిజాయితీతనాన్ని, ధీరత్వమును యువకులు అనుసరించుకోవాలి" అని రాయలసీమ ప్రముఖ కాంగ్రెసువాది శ్రీ కల్లూరు సుబ్బారావుగారు ఇక్కడి జరిగిన సంతాపసభలో చెప్పారు.

శ్రీ సుబ్బారావుగారి భవన ప్రాంగణంలో పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు పురపాలకసంఘ సభ్యురాలు శ్రీమతి పెద్, గోదావరీబాయి అధ్యక్షతను ఈ సంతాపసభ జరిగింది. పట్టణ కాంగ్రెసుసంఘ కార్యదర్శి శ్రీ యం. పట్టప్ప సభ్యులకు స్వాగతం చెప్పారు.

శ్రీ కల్లూరు సుబ్బారావుగారు తమ ప్రసంగంలో ఇనా అన్నారు:—

శ్రీ అల్లూరి ప్రీతిపాత్రుడు. విషయశాలి. బీదకుటుంబమున జన్మించి, స్వయంకృషివలన ఉన్నతపదవులు అందుకున్న నిస్స్వార్థజీవి. శ్రీయుతులు కె. సి. పిళ్లై, న్యాయి సుబ్బారావు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, కళా వెంకటరావుగార్లు అధిష్ఠించిన అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి పదవి నలంకరించి, బాధ్యతతోతనధర్మము నిర్వహించి,దేశనాయకుల మన్ననలకు ప్రీతిపాత్రుడు కాగలిగారు శ్రీ అల్లూరి.

"ఆయన చదువుకున్నది ఎనిమిదవ తరగతి అయినా, స్వయంగా అనేక గ్రంథాలు చదివి పాండితి గడిమ సంపాదించుకున్న దీక్షాపరుడు. అంతేకాదు. మంచి వక్త. రచయిత. రాజకీయ చతురుడు. హిందీభాషలో ఎక్కువ కృషిచేసి లక్షిత పాండిత్యాన్ని సంపాదించారు. "వాల్గా నుంచిగంగవరకు"అనే రాహుల్ సాంకృత్యాయన్ హిందీ గ్రంథానికి ఆయనచేసిన తెలుగు అనువాదం ఆయన పాండిత్య గరిమను వెల్లడిస్తున్నది.

"ఆయన జైలుజీవితంలో కూడా ప్రత్యేకత వుంది. కీర్తిశేషులు శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారు ఏదేండ్లు జైలుజీవితం గడిపారు. కాని శ్రీ అల్లూరి తొమ్మిదేండ్లు జైలులో వున్నారు.

"ఆంధ్రరాష్ట్ర నిర్మాణంలోను, శ్రీ ప్రకాశంపంతులుగారిని ముఖ్యమంత్రిగా నియమించడంలోను శ్రీ అల్లూరిచూపిన తెగువ, త్యాగము మరువరానివి. ఆయన ధైర్యానికి, సాహస జీవితానికి ఇవి నిదర్శనాలు.

"సంజీవయ్య మంత్రివర్గంలో నీటి వనరులు, విద్యుచ్ఛక్తిశాఖా మంత్రిగావుండి ఆంధ్రదేశానికి ఆయన చేసినసేవ అపూర్వమైనది. హిందూపురంలో జరిగిన కాంగ్రెసుప్రత్యేక సభలో ఆయనచేసిన దీర్ఘోపన్యాసము శ్రోతలదేహాలను పులకరింపచేసింది అందువల్లనే ఆంధ్రమాత సుపుత్రులలో ఆయన ఒకరు కాగలిగారు. అందువల్లనే ఇటీవల ఆకాల మృత్యువు ఓర్వలేక శ్రీ అల్లూరిని పట్టుబెట్టుకున్నది. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను"

అనంతపురం పురపాలక అధ్యక్షులు శ్రీ కొట్టా లక్ష్మీనారాయణయ్య, పట్టణ ప్రణాళికాసంఘ అధ్యక్షులు కె. అనంత రామయ్య, హిందూపురం సమితి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ లేపాక్షి వెంకట నారాయణప్పగార్లుకూడా శ్రీ అల్లూరిని గురించి ప్రసంగించారు. జిల్లా కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి శ్రీ జి. ఎస్. మార్య నారాయణ ప్రవేశపెట్టిన సానుభూతి తీర్మానాన్ని సభవారు ఆమోదించారు. శ్రీ యం. పుట్టప్ప అధ్వర్యాన సభికులు రామధున్‌గాన చేశారు.

కర్నూలులో

కర్నూలులో పట్టణకాంగ్రెసు అధ్వర్యాన జరిగిన బహిరంగసమావేశంలో పురపాలకసంఘ అధ్యక్షులు శ్రీ పాలాది రామయ్య శ్రీ అల్లూరి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుకుచేసిన సేవ ఆదర్శనీయమన్నారు. ఆయన పదవీ వ్యామోహం లేనివాడని, కాంగ్రెసు కార్యకర్త గావేవుండి ప్రజలకు సేవచేస్తూ వచ్చిన దీక్షాపరుడని, విప్లవాత్మక కార్యక్రమాలు అమలు చేయడంలో శక్తినంచన్నుడని జిల్లాకాంగ్రెసు కోశాధికారి శ్రీ ఉప్పెస్లగిడ్డయ్యఅన్నారు. జిల్లా యువజనకాంగ్రెసు సభ్యుడు శ్రీ దామోదరం మునిస్వామి మాట్లాడుతూ శ్రీ సంజీవరెడ్డి రాష్ట్రపతి, కేంద్రస్థాయిలో పేరు ప్రతిష్ఠలకు శ్రీ అల్లూరి చాలవరకు కారణమన్నారు. శ్రీయుతులు ఎస్ కె. రింగం, అబ్దుల్ గనీఖాన్, వె. వి. సుబ్బయ్య నాయుడు, పి. జకరయ్య, శ్రీమతి పి. రామాసుబమ్మ ప్రభృతులుకూడా ప్రసంగించారు. సంతాప తీర్మానం చేశారు.

మాస్కో ప్రయత్నంపై నికోసియా సభతీర్మానం

నికోసియా, సెప్టెంబర్ 13: ఆఫ్రో ఆసియా సంఘీభావ సంస్థ కార్యవర్గం రాత్రి అణ్యాస్త్ర పాటనపరీక్షల పరిమిత నిషేధపు ఒప్పందంపై ఒక 'రాజీ తీర్మానాన్ని' ఆమోదించింది.

ఆ ఒప్పందం 'ఉత్తమోసం' అని నిందిస్తూ వున్న చైనాకూడా దిగివచ్చి కొన్ని మినహాయింపులతోనే అయినప్పటికీ, ఈ తీర్మానాన్ని అంగీకరించింది.

చైనా ఈవిధంగా దిగిరావటం అపూర్వమనీ, ఈ సమావేశంలో చైనా గొప్ప పరాజయం పొందిందనేందుకు ఇది ప్రబల నిదర్శనమనీ పరిశీలకులు అన్నారు.

ఈ రాజీ తీర్మానాన్ని దక్షిణ వీత్నాం, దక్షిణ కొరియా, సైప్రస్, గినీ, అల్జీరియా ప్రతినిధులు సభ్యులుగా గల సంఘం రూపొందించింది.

అంతరిక్షంలోనూ, వాతావరణంలోనూ, జలగర్భంలోనూ అణ్యాయుధ పాటన పరీక్షల నిషేధానికి దారితీసే ఒప్పందంపై సంతకాలు చేసిన 80 పైచిలుకు దేశాల కృషిని ఈసమావేశం హర్షిస్తున్నదనీ, అణ్యాయుధాల లయారీ, పరీక్ష, నిలవ, వినియోగం సంపూర్ణంగా నిషేధించబడటానికి ఈ కృషి దోహదం కాగలదనీ, ఇతర దేశాలుకూడా ఇందులో పాల్గొనగలవనీ ఈ సమావేశం ఆశిస్తున్నదనీ ఈ తీర్మానంలో వుంది.

సంపూర్ణ నిరాయుధీకరణ కోసమూ, దానికీ, అణ్యాస్త్ర పాటనపరీక్షల సంపూర్ణ నిషేధానికీ సంబంధించిన సమస్యల చర్చించేందుకు ఒక అంతర్జాతీయ సమావేశాన్ని జరపేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ఈ సమావేశం సమర్థిస్తున్నదని కూడా ఈ తీర్మానంలో వుంది.

మాస్కో ఒప్పందాన్ని ప్రశంసించే తీర్మానాన్ని చైనా మరో మూడుదేశాలూ విడవకుండా ప్రతిపుటిస్తూ వచ్చాయి. చైనా మొదట ఈ రాజీ తీర్మానాన్నికూడా ఒప్పకోనన్నది. కాని అధ్యక్షుడు డాక్టర్ రైశ్శారి డెన్, దీనికి ఒప్పకొనకపోతే, అసలు రష్యారూపొందించిన తీర్మానాన్నే వోటుకు పెడతామని హెచ్చరించగా, అప్పుడు రాజీ తీర్మానానికి వ్యతిరేకతను వదులుకొన్నది. తాము తీర్మానాన్ని ప్రతిఘటించనీ, అయితే కొన్ని మినహాయింపులకు లోబడి ఒప్పకోటామనీ చైనాప్రతినిధి చెప్పారు. ఆ మినహాయింపు లేమిటో అధ్యక్షుడూవెల్లడించలేదు.

ఈ తీర్మానాన్ని ఒప్పకోనక తప్పని పరిస్థితి, ఈ ఉద్యమంనుంచి నిష్క్రమించటమే మార్గాంతరం అయిన ఎంపిక్షితి ఏర్పడినందునే చైనావారు దీనిని ఆమోదించారు.

చర్చల ప్రారంభంలో కిమ్మనకుండా వున్న ఆఫ్రికన్ ప్రతినిధులు చాలామంది చైనా రాజీ తీర్మానానికి మద్దతు ప్రకటించారు. ఇరాక్ ప్రతినిధి మాత్రం ఈ తీర్మానాన్ని ఖండించారు. ఇరాక్ ప్రతినిధి ఆఫ్రో ఆసియా సంఘీభావ సంస్థ కార్యదర్శి ఆఫ్రికన్ ప్రతినిధులు చాలామంది చైనా రాజీ

వైరాన్ వ్యవహారం:

సుప్రీంకోర్టు విమర్శవల్ల ఏర్పడిన పరిస్థితిపై చర్చ

రాజ్యసభలో ప్రతిపక్షనాయకుల పట్టుదల

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13: పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్‌ను విమర్శిస్తూ సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుమూలంగా ఏర్పడిన పరిస్థితిగురించి చర్చించేందుకు సెప్టెంబరు 21 వ తేదీన సభ వాయిదా పడేలోగా అవకాశం కల్పించాలని రాజ్యసభలో నేడు ప్రతిపక్ష సభ్యులు కోరారు.

ఈ విషయమై ప్రభుత్వం వచ్చేవారంలో ఏదో ఒక నిర్ణయానికి వచ్చినా రాకపోయినా "ముఖ్యమైన ఈ అంశం"పీతి తమ అభిప్రాయాలను వ్యక్తంచేసే అవకాశం సభవారికి ఇవ్వాలని కమ్యూనిస్టు, ప్రజాసోషలిస్టు వర్గాల నాయకులు శ్రీయుతులు భూపేశ్ గుప్త, గంగాశరణ్ సిన్హా, ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎ. డి. మణి, తదితరులు విజ్ఞప్తి చేశారు.

సభాధ్యక్షులు డా. జాకీర్ హుసేన్ మాట్లాడుతూ తమ అభిప్రాయాలనువ్యక్తం చేసేందుకు సభ్యులను అనుమతించమని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి వాటిని విన్నారని చెప్పారు.

అంతకుముందు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సర్దార్నారాయణసింగ్ శ్రీ భూపేశ్ గుప్త మాదనకు సమాధానం చెబుతూ, ఈ విషయమై వచ్చేవారంలో ప్రధానమంత్రి ఏదో ఒక నిర్ణయాన్ని ప్రకటిస్తారని ఆయన (శ్రీ గుప్త) అనుకుంటున్నట్లు కనిపిస్తోందనీ, అది పొరపాటనీ తెల్పారు.

రాజ్యాంగరీత్యా ప్రముఖ్యంకల ఈ విషయంమీద చర్చ జరుగకుండానే సమావేశం వాయిదాపడవచ్చునని తాము భయపడుతున్నామని శ్రీ గుప్త అన్నారు. దేశీయాంగమంత్రి గతవారంలో చేసిన ప్రకటన ప్రాతిపదికగా చైనా సభవారు చర్చ జరుపవచ్చునని ఆయన సూచించారు.

శ్రీ ఎ. డి. మణి మాట్లాడుతూ, పంజాబ్ ప్రజలు ఒక నిర్ణయంకోసం వేచి ఉన్నారనీ, ప్రధానమంత్రి ఆ నిర్ణయాన్ని ప్రకటించి, దానిని గూర్చి చర్చించే అవకాశం కల్పించటం అవసరమనీ, ముఖ్యంగా ఆయన (ప్రధానమంత్రి) న్యాయమూర్తులలో అధికసంఖ్యాకుల తీర్పునుకాక, అల్పసంఖ్యాకుల తీర్పును సమర్థిస్తే ఈ పని తప్పక చెయ్యాలనీ అన్నారు.

పంజాబ్ ముఖ్యమంత్రి కుమారులు కొన్ని అస్త్రులను విక్రయిస్తున్నారని ఆరోపిస్తూ, ఆ లాంటి లావాదేవీలను నిరోధించేందుకు వెంటనే తగుచర్య తీసుకొనటం అవసరమని శ్రీ అబ్దుల్‌మణి (ఇండిపెండెంట్) సూచించారు.

శ్రీ గంగాశరణ్ సిన్హా మాట్లాడుతూ ఇది "చాలా తీవ్రమైన" వ్యవహారమనీ, ప్రభుత్వం త్వరలో ఒక నిర్ణయానికి రాగలదని ఆశిస్తున్నామనీ అన్నారు. "అందుకు వారు మరికొంత వ్యవధి తీసుకుంటే, దేశీయాంగమంత్రి ప్రకటనమీదనే చర్చ జరుపవచ్చునని సూచిస్తున్నాను. ఇంత ముఖ్యమైన విషయంమీద మన అభిప్రాయాలువ్యక్తంచెయ్యకుండా వెళ్లిపోవాలని మనం అనుకొనటంలేదు." అని ఆయన వివరించారు.

శ్రీ ప్యారీలాల్ కురల్ (సోషలిస్టు) ప్రసంగిస్తూ, ప్రభుత్వం, అల్ప సంఖ్యాక న్యాయమూర్తుల తీర్పు అనీ, అధిక సంఖ్యాక న్యాయమూర్తుల తీర్పు అనీ మాట్లాడటం పొరపాటని అన్నారు.

చర్చకు అవకాశం కల్పించవలసిందిగా సభాపతి ప్రభుత్వాన్ని కోరగలరని తాము ఆశిస్తున్నట్లు శ్రీ దయాభాయ్‌చేల్ (స్వతంత్ర) తెల్పారు.

సభలో హాజరై ఉన్న మంత్రిద్వారా సభ్యులు ఇదివరకే తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి అందజేశారని సభాపతి అన్నారు.



గాలిశక్తితో పనిచేసే
నాణ్యమైన బ్రేకులు

సుందరం-క్లేటన్ ఫ్యాక్టరీ
ప్రారంభోత్సవము

మద్రాసు ప్రభుత్వపు పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకటరామన్, నేడు పాడివద్ద మోటారు బస్లకు ఎయిర్ ప్రెషర్ సరంజామాలను ఉత్పత్తి చేసే సుందరం-క్లేటన్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం జరుపుతారు. ఈ కార్యక్రమానికి ఉక్కు, భారీ పరిశ్రమల కేంద్ర మంత్రి శ్రీ సి. సుబ్రమణ్యంగారు అధ్యక్షత వహిస్తారు.

మన దేశపు రోడ్డు రవాణా విధానంలో యిక మీదట, ఎక్కువ భారాన్ని మోయటం, ఇందుకు పెద్ద పెద్ద బండ్ల అవసరం ఎంతైనా పెరుగుతుంది. ఈ బండ్లలో బ్రేకు విధానానికి కావలసిన అదనపు శక్తి పనితనానికి గాలి ఉపయోగంతో బ్రేకులు తయారు చేయబడ్డాయి.

సుందరం-క్లేటన్ అనే సంస్థ యింగ్లండ్‌లో పవర్ బ్రేకుల ఉత్పత్తిలో అగ్రగణ్యులైన క్లేటన్ డవాండర్ కంపెనీ లిమిటెడ్‌వారు, మరియు టి. వి. యస్. వారు కలసి ఏర్పరచిన సంస్థ.

CD TVS
సుందరం-క్లేటన్ లిమిటెడ్
పాడి, మద్రాసు-50

FDS-SC-316-TE

ఇస్లాం మతబోధన

—కొరాన్ ప్రాధాన్యం

మద్రాసు విశ్వవిద్యాలయం తరఫున శ్రీ ఉస్మాన్ మహమ్మద్ ఇస్మాయిల్ గారిచే స్థాపించబడిన ఉపన్యాసావళిలో శ్రీ అబ్దుల్ వహాబ్ సాహెబ్ బుఖారి గారు "ఇస్లాం"ను గురించి మద్రాసు న్యూకాలేజి భవనంలో సెప్టెంబరు 9 నుండి ఐదు ఉపన్యాసాలు ఇస్తున్నారు. మొదటిరోజున మహమ్మద్ ప్రవక్తకు కొరాన్ ఎట్లు గోచరమైనది. ఆ గ్రంథం ఎట్లు క్రోడీకరింపబడినది, ప్రపంచానికి దాని సందేశమేమిటి. అను విషయాలను గురించి ప్రసంగించారు. కొరాన్ నుండి విపులంగా ఉదహరించారు.

మద్రాసులోని న్యూ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ బుఖారి.

'క్రొరాన్' అనగా 'ఉచ్చరింప బడినది', 'ఉపన్యాసము', 'ప్రసంగము' అని అర్థం. అనగా, భగవంతుడైన అల్లా మహమ్మదుకు చెప్పగా ఆయన వినిన మాటలు, అని ఈ పదమునకు తాత్పర్యం. మహమ్మదు వినిన ఈ మాటలను ఆయన తిరిగి తన ప్రజలకు చెప్పగా ఆ మాటలన్నియు క్రోడీకరింపబడినవి. ఇట్లు ప్రవక్త ద్వారా భగవంతుడు చెప్పిన మాటలకే 'కొరాన్' అను పేరు వచ్చినది.

మహమ్మదు చాలా రోజులపాటు హీరా పర్వతంలో నున్న గుహలోనికి వెళ్లి ధ్యాన నిమగ్నుడై ఉండేవారు. ఈలాగు మహమ్మద్ 15 సంవత్సరాలు ధ్యాన సాధన చేశారు. చివరకు భగవంతుడు ఆయన ద్వారా మానవాళికి తన ఉపదేశాన్ని అందజేశాడు.

కొరాన్ ముఖ్యాంశాలలో ఒకటి మిగతా మత గ్రంథాలను కూడ దైవ సమ్మతములని ఒప్పుకొనడం. భగవంతుని ప్రవక్తలలో ఎక్కువ తక్కువలు లేవని కొరాన్ చాటుతున్నది. ఆస్తికమతాలను, సన్మార్గాలను కొరాన్ ఆమోదిస్తుంది— నాస్తికత్వాన్ని మాత్రమే కొరాన్ ఖండిస్తుంది.

ఇట్లు కొరాన్ మొట్టమొదట రమ్జాన్ అనునెలలో హీరా పర్వత గుహలో మహమ్మదుకు గోచరమైనది. సందర్భాను సారంగా అప్పుడప్పుడు ఇలాగు మహమ్మదుకు భగవంతుని వాక్కు వినబడేది. అట్లు వినబడ్డప్పుడు ఆయన తన అనుచరులకు చెప్పేవాళ్లను తాళ పత్రాలమీద, తెల్లరాతి బిళ్లలమీద, చదునైన కర్ర ముక్కలమీద, చదునైన యెముకలమీద వ్రాయించేవారు. అట్లు వ్రాయించినవి ఏది ముందు చదువవలయునో ఏది తరువాత చదువవలయునో పరియైన క్రమాన్ని ఆయన తన అనుచరులకు చెప్పి వాళ్ల చేత ధ్యాన సమయములందు పఠింపజేసేవారు. అందు చేత కొరాన్ మహమ్మద్ జీవితకాలంలోనే క్రోడీకరింపబడినదను అంగీకరించాలి. మహమ్మద్ మరణానంతరం కొరాన్‌ను కంఠతః వచ్చినవాళ్లు తగ్గిపోతున్న సంగతి గమనించి మూడవ ఖలీఫా అయిన ఉస్మాన్ కొరాన్‌ను గ్రంథరూపంగా వెలువరింపదలచి జయ్యద్ బిన్‌తచీ అధ్యక్షత క్రింద ఒక కమిటీని ఏర్పాటుచేసి వారిచే ఈ గ్రంథాన్ని ప్రకటించ గలిగారు. చాల శ్రమపడి చాల శ్రద్ధతో ప్రచురించిన ఈ పుస్తకాన్ని మక్కా, మదీనా, కుఫా, బస్రా, డమాస్కస్ మొదలగు పట్టణాలకు పంపించారు. ఈ పుస్తక ప్రచురణ మహమ్మద్ మరణం చిన కొద్ది సంవత్సరాలకే జరిగినది గనుక అప్పటికి ఇంకను ప్రవక్త యొక్క సన్నిహిత అనుచరులు బ్రతికి యుండిరి. అందువలన మనకు నేడు లభించి ఉన్న కొరాన్ వీరందరు సమ్మతించిన గ్రంథం. కావున అది దోషరహితమైనదని చెప్పవచ్చు.

కొరాన్‌ను కంఠతః వచ్చిన వాళ్లు చాల మంది ఉన్నారు. వాళ్లకి 'హాఫీజ్' అని పేరు. రమథాన్ మాసంలో ప్రపంచంలోని ప్రతి మసీదులోను కొరాన్ వల్లింపబడుతుంది.

కొరాన్ సందేశం

ఇస్లాంలో భగవంతుని రబ్బుల్ ఆలమీన్ అంటారు. అతడు సర్వ ప్రపంచాలకు సృష్టికర్త, పోషకుడు. అతనిని రహీమాన్ అంటారు, అనగా దాత. రహీం, అంటారు. కూడ— అనగా దయామయుడు. మాలిక్—ఎ— యుమిద్దిన్, అనగా ప్రజల మంచి చెడ్డలను నిర్ణయించే రోజునకు అధికారి. ఈ ఉద్దేశం ఇస్లాంలో ఉండడంవలన వివిధ దేశాలలో వివిధ భాషలలో నివసిస్తున్న మానవాళి అంతా ఒక్కటే అనీ, వీరిలో భేద భావం ఉండకూడదనీ కొరాన్ చాటుతున్నది.

భగవంతుడు దయామయుడే కాని, మానవుడు తన విద్యుక్తధర్మాలను ఆచరించకపోతే ఊరకోనడు. దయతో కూడిన న్యాయమును సమకూర్చును. ఈ విషయం కూడ కొరాన్ విశదీకరిస్తున్నది.

భగవద్ధ్యానము, పరుల యెడల ధర్మప్రవర్తన— ఈ రెంటిని కొరాన్ యొక్క ప్రాముఖ్యం ఇచ్చినది. మానవాళి యొక్క ఏకత్వ స్వభావాన్ని కూడ కొరాన్ యెలుగెత్తి చెప్పుచున్నది. మనిషికి మనిషికి మధ్య జాతి, కులుంబ, సామాజిక తారతమ్యాలను కొరాన్ ఒప్పుకొనదు. ప్రతి మనిషికిని అతనియొక్క శీలముమీద అతని కార్యములమీదను అతని ప్రగతి ఆధారపడియుండును.

సదాచారం అన్ని మతములలోని అంశాలు ఒకటే అని కొరాన్ ఉద్దేశం. ప్రపంచంలోని మతములన్నియు ఒకదానితో ఒకటి సమాకరించాలని కొరాన్ ఆదేశం. మత ద్వేషాన్ని కొరాన్ ఎప్పుడూ బోధించలేదు. భగవంతుని మీద నమ్మి సదాచరణ చెయ్యాలనే కొరాన్ సందేశం.

ప్రవక్త సూక్తులు

[శ్రీ అబ్దుల్ వాహాబ్ సాహెబ్ బుఖారి సూక్తులను తెలియజేస్తూ వచ్చారు. ప్రవక్త చెప్పినట్లు ఈ అనుచరులు చెప్పిన సూక్తులు ఒక తరం వారు మరొక తరానికి అందజేస్తూ వచ్చారు.

కొరాన్‌ను సరిగా అర్థం చేసికొనడానికి ప్రవక్త చెప్పిన ఈ సూక్తులు చాల ఉపకరిస్తవి. నిజానికి ఈ సూక్తులు కొరాన్‌కు భాష్యమని చెప్పవచ్చు.

మహమ్మదు బ్రతికి ఉన్నన్నాళ్లు అతని సూక్తులలో ఏది సరియైనదో, ఏది కానిదో అతనినే అడిగి తెలుసుకొనడానికి వీలుండేది. కాని, అతని మరణానంతరం అతడు చెప్పినవని చెప్పిన సూక్తులలో నిజానిజాలు తెలిసికొనడం అంత సులభం కాకపోయినది. ప్రస్తుతం మనకు దొరికివున్న సూక్తులను క్రోడీకరించి ప్రచురించిన వారిలో ముఖ్యుడు ఇమామ్ మాలిక్ బిన్ అనస్ ప్రాగు చేసినవి. కాని అతడు ఈ సూక్తులను ఎక్కువగా పరీక్షించి బక్కొక్క సూక్తి ఏ నోటి ద్వారా లభించినదీ కనుక్కొనలేదు.

అనేక సార్లు నమ్మిన ముస్లిం పండితులు ఈ సూక్తుల కన్నిటికి కఠినమైన పరీక్షలుపెట్టి, ఆ పరీక్షలలో నెగ్గినట్టయితేనే వాటిని ఒప్పుకోవాలని నిశ్చయించారు. ఏలనగా మహమ్మదు చెప్పినవి విషయాలు కూడ కొందరు వ్యక్తులు స్వలాభాపేక్షలో మహమ్మదు చెప్పినట్లు ఆ సూక్తులలో కలిపివేసేవారు. ఈ రకంగా కఠిన పరీక్షలు పెట్టి మహమ్మదు సూక్తులన్న వానిలో నిజమైన వాటిని మిగిలిన వానినుండి వేరుచేసిన ప్రతిభ అల్‌బుఖారి అను పండితునిదక్కినది. ఇతడు ప్రవక్త తర్వాత సుమారు 200 యేండ్లకు జన్మించినవాడు. ఇతడు సుమారు 600,000 సూక్తులను పరీక్షచేసి సుమారు 7000 మాత్రమే సరియైనవని నిశ్చయించాడు. కొరాన్ తర్వాత ఇతను క్రోడీకరించిన ఈ సూక్తి ముక్తావళికే ఇస్లాం మతస్థులు గౌరవమిస్తారు. మహమ్మదు చెప్పినట్లు ఉన్న ఆధారాలను అతడు గ్రంథస్థం చేశాడు. ఒక సూక్తి నిజమైనదని నిశ్చయించడానికి అతడు రెండు పరీక్షలు పెట్టాడు. ఒకటి—ఆ సూక్తికి ఆధారభూతులయిన మనుష్యులు శీలంలో మెరుగు తీరినవారై ఉండాలి. నైతికంగాను మత విషయంగాను గొప్ప వారై ఉండాలి. వారియందు యేవిధమైన చెడ్డ గుణాలు ఉండకూడదు. అనగా వాళ్లు సంపూర్ణంగా నమ్మదగిన వారై ఉండాలి. రెండు—ఆ సూక్తికిని కొరాన్‌లో చెప్పిన విషయాలకును వైపరీత్యం ఉండకూడదు.

ఈ సూక్తులలో ఒకటి రెండు క్రింద ఉదహరింపబడినవి. ఉమర్ బిన్ ఖట్టాబ్ అను అనుచరుడు అల్లా దూతయైన మహమ్మదు ఇట్లు చెప్పినట్లు చెప్పాడు: "చేతలలోని మంచి చెడ్డలు ఉద్దేశ్యానుబట్టి నిర్ణయించబడుతవి. మనుష్యులు వారి వారి ఉద్దేశాలను బట్టియే బహుకరింపబడుతారు." ఇంకొకటి అబు ఉమామ అను అనుచరుడు ఇలాగు చెప్పాడు: "ప్రవక్తను ఒకరు విశ్వాసం అంటే ఏమిటి అని అడిగాడు. ఆయన చెప్పారు: నీవు చేసిన మంచి పనివలన నీకు సంతోషము కలిగి, నీవు చేసిన చెడు పనివలన నీకు దుఃఖము కలుగుతే, నీవు విశ్వాసం కలిగిన వాడవన్నమాట. తర్వాత అతడు పాపము అంటే ఏమిటి అని ప్రశ్నించాడు. ఆయన సమాధానం చెప్పారు: నీ అంతఃకరణ నిన్ను దేనికై బాధిస్తుందో అది. అట్టి పనినే చేయకుము.

సృష్టి వైపరీత్యం

ఢిల్లీ దుకాణదారు భార్య శ్రీమతి మోహిని (వయస్సు 32) రెండు ముఖాలు, రెండు చెవులు, రెండు ముక్కులు, రెండు నోళ్లు, నాలుగు కళ్లు, నాలుగు చేతులు, నాలుగు కాళ్లు, ఒక తలవున్న కవలపిల్లను (నెలలు నిండని) కన్నది: జంట కవల జననం జరిగినా ఈ రకమైన కవల ఇద్దరలో పుట్టలేదని ఆసుపత్రి అధికారులు చెప్పారు.

సంస్కృత శతకాలు

[శ్రీరామచంద్ర శతకమ్. వెల 1 రూపాయి కాశీ శతకము. వెల : ఒక రూపాయి, రెండు శతకాల రచయిత : శ్రీ మదజ్జాడాదిభట్ట నారాయణదాసు. ప్రచురుకు : శ్రీ ఆదిభట్ట నారాయణదాస అముద్రిత గ్రంథ ప్రచురణ సంఘము. విజయ నగరము.]

శ్రీనారాయణదాసు అనేక హరికథలు, ఆంధ్రకావ్యాలు వ్రాసినట్టు తెలుగు పాఠకులు తెలుసుదురు. కాని ఆయన సంస్కృత కవితలో ప్రవీణులన్న విషయం చాలామందికి తెలియదు.

ఈ రెండు సంస్కృత శతకాలలోను కాశీ శతకం శ్రీ దాసుగారు 1914లో సతీ సమేతులై వారణాసి సందర్శించిన సమయంలో రచించారు. ఆ సందర్భంలో వారు తమ అనుభూతులు నూరు అనుష్టుప్ శ్లోకాలతో అభివర్ణించారు. అదే కాశీ శతకం అయింది. దీనిలో కాశీ విశ్వేశ్వరుల యెడల భక్తి భావంతో రచించిన శ్లోకాలున్నా, ఎక్కువగా ఇది వర్ణనాత్మ మయిన శతకము. ఆకాశంలో ఎగరవేసిన గాలిపటగమీద అనూయకొద్ది ఒకడేగ దానిని కాలితో తన్నవలెనని ప్రయత్నించినది. ఈ ఘట్టంలో 'ఇతరుల అభ్యున్నతి ఎవరు హరిస్తారు.?' అని శ్రీ దాసుగారొక అర్థాంతరన్యాసంతో చమత్కరించారు. ఆ శ్లోకం ఇది.

'మాతృణోత్క్షిప్త్వ మాకాశే
వీక్ష్య శ్యేన: పతంగకం
ప్రహర్తుం తం ప్రయతే
సహతే కస్పరోన్నతిం ?'

వేరొక శ్లోకంలో శ్రీ దాసుగారు 'విశ్వేశ్వరుని అభిషేకంకోసం పవిత్రమయిన గంగాజలం ఉండగా తామెందుకన్నట్లు కొబ్బరిచెట్లు కాశీలో ఎక్కడా కాలూనడం లేదు.' అని అభివర్ణించారు. ఆ శ్లోకంఇది:

'విశ్వేశ్వరాభిషేకాయ
సతి భాగీ రథీ జలే
కాశ్యాం కోపాంవాంఛతీతి
నారి కేర నజాయతే'

కాశీశతకంలో రచన సరళము. సామాన్య సంస్కృత ప్రవేశంకలవారికికూడా సులభగ్రాహ్యము. ఇక శ్రీరామచంద్ర శతకమాట. ఇది 1921లో రచించిన సంస్కృత శతకము. దీనిలో శ్రీ దాసుగారు వాడినవన్ని భుజంగప్రయాత వృత్తాలు. ఈ శతకంలో శైలి కాశీ శతకం కన్న చాలా ప్రౌఢంగా ఉన్నది. ఇది కేవలం భక్తి భావ బంధుర మయిన శతకము. హరికథా పితామహులు అద్వైతవాదులు శ్రీరామచంద్ర భక్తులు. వారి యథార్థ రామాయణం దీనికొక తార్కాణం. ఈశతకంలో చాలా పట్టులలో వారువృథా శాస్త్రచర్చవల్ల ప్రయోజనమేమి లేదనీ భక్తి ఒక్కటే మానవుల తరణోపాయమనీ హెచ్చరించుకొన్నారు. ఈ శతకంలో పెక్కు తావులలో వేదాంత చర్చలు,— ఆయా శాస్త్రాల వేర్వేరు సిద్ధాంతాలు ప్రతిధ్వనిస్తుంటాయి.

మొత్తంమీద ఈ రెండు శతకములలోను శ్రీరామచంద్ర శతకంలో శ్రీ దాసుగారికి శైలి, భావన ప్రగాఢ ప్రౌఢిమ సంతరించుకొన్నవి.

ఈ రెండు శతకములలోను కాశీ శతకంలో అచ్చుతప్పు లెక్కువగా పడ్డాయి. శ్రీరామచంద్ర శతకంలో ముద్రణ స్టాలి ఛాయలు లేకపోలేదు. సంపాదకులీ రెండు పుస్తకాలు చాలా సాధారణ ధోరణిలో ప్రచురించారు. ఇలాగ కాకుండా ఈ రెండు శతకాలు ఒకే పుస్తకా కారంలో వెలువరించి ముఖ చిత్రాదులు ఇంతకన్న ఆకర్షకంగా ముద్రించి ఉంటే బాగుండేది. దక్షిణ భారతంలో అంతటా హరికథా పితామహులయిన శ్రీ దాసుగారి కావ్యాలు సంపాదకులిత్రోధిక జాగరూకతతో ముద్రించ గలరని ఆశిస్తున్నాను.

—'శాస్త్రి']

తోళ్ల పరిశ్రమ

మద్రాసులోని కేంద్ర చర్మపరిశోధన సంస్థ తోళ్లు ఊనటం, శుద్ధిచేయటంలో ఆధునికపద్ధతులు అవలంబించటంద్వారా ఇండియాలో రదూరయ్యే చర్మాల నాణ్యాన్ని పెంచే అనేక ముఖ్య పరిశోధన పథకాలను అమలు జరుపుతున్నది.

జంతుచర్మాలను ఊనటంలో వివిధ పద్ధతులను పరిశీలించేనిమిత్తం గత మాసం అమెరికా వ్యవసాయశాఖ ఇండియాలోని పి. ఎల్. 480 నిధుల నుంచి ఈ సంస్థకు 57,000 రూపాయల విరాళాన్నిచ్చింది. శాస్త్ర సాంకేతిక సిబ్బంది వేతనాలకూ, రసాయనాలు, లేబొరేటరీ పరికరాలు తెప్పించుకోడానికి దీన్ని ఉపయోగిస్తారు.

జంతు చర్మంలోని "కొలిజన్" అనే జీవకణాలు, మడిచర్మం, శుద్ధిచేయబడిన తోళ్లు కుంగిపోనటానికి గల కారణమేమిటో ఈ పరిశోధనద్వారా తెలుసుకుందని ఆశిస్తున్నారు. చర్మాలను కుంగిపోనే విధానం, ఊనటానికి, దీనికీ మధ్యగల సంబంధాన్ని గురించిమాత్రం కొలిజన్లు పరిశీలించారు.

ఈ పరిశీలనవల్ల చర్మాలు ఊనే పద్ధతులకు విలువైన సమాచారం లభించగల దనుకొంటున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న టానింగు పద్ధతులను మెరుగుపరచటానికి, కొత్త పద్ధతులను రూపొందించటానికి ఇది తోడ్పడుతుంది.

ఇంతకు ముందే కేంద్ర చర్మ పరిశోధన సంస్థకు పి. ఎల్. 480 నిధులనుంచి ఒక్కొక్కటి 84,000 రూపాయల గ్రాంట్లు రెండు, రెండు పరిశోధన పథకాలకు ఇవ్వబడినవి. టానింగు దినుసులు, కలెజన్ కణాలు మధ్య జరిగే పరిణామం, పశు చర్మాలు, ఇతర తోళ్ల మధ్య ఉండే వ్యత్యాసం, టానింగు పద్ధతులు గురించి ఈ పథకాల క్రింద పరిశీలనలు జరుపటం జరిగింది.

చెట్ల ఆకులు, చెక్కలలో భారీ చర్మాలను పూనటం ద్వారా తోళ్ల నాణ్యాన్ని పెంపొందించటానికి సంబంధించిన విలువైన సమాచారం ఈ పథకాల ద్వారా లభించవచ్చునని ఈ కేంద్రం భావిస్తున్నది. ఇట్లా లభించే సమాచారం సహాయంతో పశు చర్మాల నాణ్యాన్ని పెంచి, విదేశాలకు ఎగుమతి చేయటానికి వీలు కలుగవచ్చునని ఆశిస్తున్నారు.

తోళ్లను కుంగిపోయటానికి, టానింగు పద్ధతులను అభివృద్ధి పరచటానికి ఎన్నో అవకాశాలున్నవని ఇంతకు ముందు జరిగిన పరిశీలనవల్ల తేలినందున ఈ కార్యక్రమాలను తలపెట్టటం జరిగింది. ఈ కేంద్రంలో రూపొందించబడే ఆధునిక పద్ధతులవల్ల కొరతగా ఉన్న టానింగు దినుసులను బాగా సద్వినియోగ పరచుకోటానికి వీలుంటుంది. (ముఖ్యమైన టానింగు దినుసులు : కరక్కాయ, గొరన్, సవాలి, ఆవారమ్, బాబుల్. మూడవ పంచవర్ష ప్రణాళికలో ఈ దినుసుల సాలువరి ఉత్పత్తిని 3,50,000 టన్నులకు పెంచాలని అంచనా)

ఈ కేంద్రంలో రూపొందించబడిన పద్ధతులలో కొన్నింటిని తోళ్ల పరిశ్రమలో అనుసరిస్తున్నారు. ఈ నూతన పద్ధతుల వల్ల తోళ్ల ఎగుమతులు అభివృద్ధి కాగలవని ఆశించబడుతున్నది. 1962—63లో 23 కోట్ల రూపాయల తోళ్లు ఎగుమతి అయినవి. ఈ పరిశోధన పథకాల ద్వారా లభించే సమాచారం, అమెరికా దేశాలలో తోళ్ల ఉత్పత్తి దారులకు ప్రయోజనకరంగా ఉంటుంది.

కేంద్ర చర్మ పరిశోధన సంస్థ డైరెక్టరు డాక్టర్ వై. నాయుడమ్మ ఆధ్వర్యాన ఈ పరిశోధన పథకాలు నిర్వహించబడుతవి. డాక్టర్ నాయుడమ్మ సెన్సిల్వేనియాలోని లీహై యూనివర్సిటీలో రసాయన శాస్త్రంలో ఉన్నత శిక్షణ పొందారు. అక్కణ్ణే ఈయన ఎం. ఎస్సీ. పిహెచ్. డి. డిగ్రీలు పొందారు. ఈయన అనేక అంశాలపై నూటికి పైగా పరిశోధన పథకాలకు నాయకత్వం వహించారు. ఈయన రచించిన సుమారు 140 పరిశోధన పత్రాలు భారతీయ, విదేశీ సైంటిఫిక్ పత్రికలలో ప్రచురించబడినవి.

కేంద్ర చర్మ పరిశోధన సంస్థ (సెంట్రల్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్) సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ కౌన్సిల్ 1953లో నెలకొల్పింది. లెదర్ టెక్నాలజీకి సంబంధించిన ప్రాథమిక, అనువర్తనా విషయాల పరిశోధనకు దీన్ని స్థాపించారు. ఇంకా ఈ కేంద్రంలో ఏటా లెదర్ టెక్నాలజీలో 40 మందికి పైగా విద్యార్థులు ఉన్నత శిక్షణ పొందుతున్నారు.



అమెరికా నిధుల సహాయంతో కేంద్ర చర్మ పరిశోధన కేంద్రంలో డాక్టర్ డి. ఘోష్ (సీనియర్ సైంటిఫిక్ ఆఫీసరు) పెక్కుపరిశోధనలు చేస్తున్నారు.

ఉపన్యాసాల పద్ధతి నేర్పే యంత్రం

లండన్‌లోనూ, బ్రిటన్‌లోని రాష్ట్రాల లోనూకూడా "భాషపరిశోధనాలయాలు" ఎక్కువవుతున్నవి. తరగతులలో, విద్యార్థులలో ఒక్కొక్కరు ఒక్కొక్క ఇయర్ ఫోన్ ధరిస్తారు. ఎదుటి డస్క్‌మీద మైక్రోఫోన్ ఉంటుంది.

హాల్‌బారన్, లండన్‌లోని ఒక కళాశాలకు ఇటీవల వెళ్లాను. శబ్దనిరోధక సౌకర్యం గదులలో (తా) న్యాయశాస్త్ర విద్యార్థులతలా ఒక ఇయర్ ఫోన్ తగిలించుకుని టేప్ రికార్డర్లతో పని చేస్తున్నారు. అట్లా చూస్తున్నాను నేను. వారిలో వారే ఏమో మాట్లాడారు. ఆతరువాత ఏమిటో

శ్రీ నాన్సీ ఎల్లమ

విన్నారు. మళ్లీ మాట్లాడారు. టేప్‌లపై పనే పాఠాలు విని ప్రశ్నలకు తమ జవాబు అను టేప్‌లపై రికార్డు చేస్తున్నారు.

ఇదంతా ఎందుకూ ? న్యాయవాద వృత్తిలో ధారాళంగా ఉపన్యాసం చేయగలగడం అవసరం కదా ? తమ తమ స్వరం స్పష్టంగా ఉండేట్టు అభ్యాసం చేస్తున్నారు ఆ విద్యార్థులు.

వారందరూ ఐరేరియులే. కామన్‌వెల్త్ దేశాలనుంచీ, ఆసియా దేశాలనుంచీ వచ్చిన విద్యార్థులు కూడా కొంద రున్నారు. ఒక్కొక్కరి గొంతు ఒక్కో రకంగా ఉంటుంది. ఉచ్చారణలో తేడా లుంటవి. న్యాయశాస్త్రం కంటేది. అభ్యసించేటప్పుడు ఈ లోపాలు పెద్ద అవరోధములే కావచ్చు.

ఈ పద్ధతిలో మరో సౌకర్యం. ఏ విద్యార్థి ఉపన్యాసమునైనా కావాలంటే ఎప్పుడైనా అధ్యాపకుడు విని లోపములను సరిచేయవచ్చు. అంతేకాదు కావాలంటే టేప్‌ల పనిని ఆపివేసి తరగతి అంతటితోనూ మాట్లాడే వీలు అధ్యాపకునికి ఉంటుంది.

ఒకేక పద్ధాన్ని రకరకాలుగా విద్యార్థులు వల్లె వేసినారు—షి గేవ్ మి సమ్ పైన్సు—షి గేవ్ మి సమ్ పిన్స్ — షి గేవ్ మి సమ్ పాన్స్ వంటి వాక్యము లవి.

ఆ తరువాత చాలా క్లాజులు, ఫ్రేజ్‌లూ ఉన్న వాక్యాలను మళ్లీ మళ్లీ చెప్పడం ద్వారా సరయిన పద్ధతిలో మాట్లాడడం నేర్చుకొంటున్నారు.

"డోంట్ గో అవుట్ ఇన్ ది రెయిన్ అంటిల్ యు మేక్ కైట్ సూర్ దట్ ఆర్ ఆర్ నో హెల్ప్స్ ఇన్ యువర్ అంబ్రెల్లా' అంటున్నారు. వారుఅభ్యాసం చేస్తున్నవాక్యాలలో మరొకటి "సమ్ సెంటెన్సెస్ ఆర్ సో లాంగ్ దట్ ఉయ్ కాంట్ మేక్ ఆర్ వాయిసెస్ లో ఇనఫ్ ఎట్ ది ఎండ్ ఆఫ్ దెమ్" వాక్యం చివరిలో స్వరమును తగ్గించడానికని ఒక్కోసారి వారు కావాలని పాట పాడినట్టు పలుకుతున్నారు.

వింతగా వుంటుంది

ఈవిధంగా విద్యార్థులు తమంతట తామే నేర్చుకొంటున్న పద్ధతి కొంచెం ఆశ్చర్యం కలిగించినది. ప్రత్యేకం ఒక్కొక్కరికి పాటం చెప్పినట్టుంటుంది. కనుక వక్తృత్వం నేర్పడానికి, భాషలను నేర్పడానికి "భాషా పరిశోధనాలయం" పద్ధతి చాలా బాగా ఉపయోగ పడుతుంది. ఇంకొక విద్యార్థి బిగ్గరగా చదివేప్పుడు ఒక విద్యార్థి వింటూ కూర్చునే బదులు—ఇది ఎప్పుడూ వినుగునే ఉంటుంది—అధ్యాపకుని మాటలనో లేదా మాగ్నటిక్ టేప్‌లోంచి వచ్చే మాటలనో వింటూంటాడు లేదా తనే మాట్లాడుతాడు.

తరగతులలో టేప్ రికార్డ్ పాఠాలను ఉపయోగించుతారు. ఆ తరువాత పదిమంది విద్యార్థులూ ఉపన్యాసాలు చేస్తారు. మిగతా విద్యార్థులు, ఉపాధ్యాయుడూ విమర్శించుతారు. ఉపాధ్యాయులు కాబోయే విద్యార్థులకూ, న్యాయవాదులు కాబోయే విద్యార్థులకూ బాగా ఉపయోగపడుతవి ఈ పాటములు.

రిక్షాలు

(7 వ పేజీ తరువాయి)

మయ్యాం. మేం బంధువులం అన్నట్లు, భావించి రేపు ఉదయం 'చాయ్' (టీ) తాగి వెళ్లి చుట్టే అన్నారు. ఆ ఆమాయక హృదయాలను చూచి జాలిపడటం మినహాయించి మరేం చేయలేకపోయాం.

వాళ్లకు ఇష్టంలేకపోయినప్పటికీ ఆ రాత్రే బయలుదేరక తప్పలేదు మాకు.

పది రూపాయలనోటు తీసి, రిక్షావాలా చేతిలో పెట్టాను. ఎంత బ్రతిమలాడినా తీసికోలేదు. "అదేంటి బాబూ, మీబోటి మారాజులు మా ఇళ్లకు రమ్మన్నా రారు. ఏదో బుద్ధిపుట్టి వచ్చా రియ్యాల. దీనికి డబ్బులెందుకు ?" అంటూ మాకు ఇవ్వబోయారు. మహేశ్వర్ ఆ నోటును తీసుకొని చిన్న పిల్లాడి జేబులో పెట్టేసినప్పుడు.

వీధిలోకి వచ్చాం. సిద్ధంగా ఉంది మా స్కూటరు. వారి ఆదరణ, అభిమానాలను చూచి ఆనందిస్తూ, ఆ చల్లగాలిలో, నగరంవైపు దూసుకొని పోయాం, మా స్కూటరుమీద.

—ఫొటోలు : మహేశ్వర్.

అడ్వాన్సు పొందండి
300, 600 లేక 1200రూ॥, 50న.పై. 1రూ॥లేక2 రూ॥ చొప్పున ప్రతిరోజు, రెండు యేండ్లలో తిరిగి చెల్లించు పద్ధతిపై పొందండి. ఇంగ్లీషులోనే ఉత్తరాలను వ్రాయండి.
SUJATA (PRI) LTD.,
(40), Qutab Road, Delhi.

సుగంధముల రాణి
ప్రియ

మనోహరమైన ప్రియ సుగంధము మిమ్ము స్వప్నసౌధాల చేర్చును. మండుటెండల్లో కూడా మీరు ఎంతో ఉల్లాసంగా, సవకనుము సౌరభపముతో దినమంతా వుండగలరు.
బెంగాల్ కెమికల్
కలకత్తా, బొంబాయి, కాన్పూరు

దాదాపు 84 సం॥లు పేరు పొందిన
రాణిమార్కు పెంకులు

మాత్రమే వాడండి
మీ ఇంటికప్పు భద్రంగా ఉంటుంది
పూర్తివివరములకు
కాలికట్ టయిల్ కంపెనీ
ఫెరోక్ (దక్షిణమలబార్)

చర్మవ్యాధులను పోగొట్టి చర్మమును ఆరోగ్యంగాను పరిశుద్ధంగాను ఉంచడానికి ఎల్లప్పుడు
చంద్రికా ఆయుర్వేదిక్ టాయిలెట్ సబ్బు
వాడండి. ఇది అసలైన ఆయుర్వేద మూలికలతోను, ఉత్తమమైన శాకాహారనూనెలతోను తయారుచేయబడింది. 'చంద్రిక శరీర సౌందర్యమును, ముఖ వికాసమును పెంపొందించును.
S. V. PRODUCTS,
IRINJALAKUDA (KERALA)

JHUNJHUN
ISI మార్కు గల ఝున్ ఝున్ ఇన్‌సెక్టిసైడ్స్
బి.హెచ్.సి., డి.డి.టి., ఎన్‌డ్రిన్, మాలథియన్, పారాథాన్, క్లోర్‌డేన్, లిన్‌డేన్ మరియు జినెబ్‌ల పొందికలు
క్రమమైన పరిమాణములకు లభ్యము, శ్రేష్ఠమైన పద్ధతిలో తెలుపబడినవి.
సరసమైన ధరలకు అమ్మబడును.
ప్రతినిధులు లేనిచోట్ల డీలర్లు కావలెను
దరఖాస్తు చేయండి.
జియో ఇండస్ట్రీస్ & ఇన్‌సెక్టిసైడ్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్,
ఆఫీసు :— 308/9, లింగిచెట్టి వీధి, మద్రాసు-1 ఫోన్ : 24573 (ఆఫీసు)
ఫ్యాక్టరీ :— తిరువత్తియూరు, మద్రాసు-19 ఫోన్ : 51275 (ఫ్యాక్టరీ)
తంతి : "JHUNJHUN"
విజయవాడ బ్రాంచి : భారతి సినిమా, గాంధీనగర్
గుంటూరుకు డిస్ట్రిబ్యూటర్లు : శ్రీ గోపాలకృష్ణ మెన్యూర్ డిపో, పటం బజారు, గుంటూరు
తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలకు డిస్ట్రిబ్యూటరు మెసర్స్ భాస్కర కార్పొరేషన్, తాడేపల్లి గూడెం.
కర్నూలుజిల్లాకు డిస్ట్రిబ్యూటర్లు : మెసర్స్. కర్నూలు ఫెర్టిలైజర్ కంపెనీ, 17/32, పోర్టు, కర్నూలు.

ASP/T1-10 TEL.

పిల్లలకు తుషార్‌తో తయారైన వంటకాలు బాగా రుచించును
తుషార్ వనస్పతిలో పిల్లలకు యిష్టమయ్యే ప్రత్యేకమైన రుచి వుంది. తుషార్‌తో వండిన ఆహారం రుచికరమే గాక పుష్టికరం గూడా. ఎందుకంటే తుషార్‌లో ఎ,డి విటమినులు వున్నాయి. రుచికరమైన భోజనానికి తుషార్‌తో వంటచేయండి.
తుషార్ వనస్పతిలో ఎ,డి విటమినులు కలవు.
తుంగభద్రా ఇండస్ట్రీస్ లిమిటెడ్, కర్నూలు

చిత్రసమీక్ష

నర్తకి

సమాజంలో సాంఘిక దురాచారాలు, ఎక్కువ-తక్కువలు, సరిగ్గాలేనే సంస్కరణ ఉద్యమం ప్రారంభమయినదిమొదలు నేత్యంను, నర్తకీమణులను, ఉద్ధరించి వారిని వివాహం తుల గావించి గౌరవప్రదమయిన సాంఘిక జీవనం అలవరచేయాలన్నకృషి సాగుతూ వచ్చింది. దానికి సంబంధించిన సాహిత్యం, సినిమాలు, జోరుగా ప్రచారంలో కొచ్చాయి. ఫిలిం భారతివారు నిర్మించిన 'నర్తకి' చిత్రం కూడా ఆ కోవకే చెందినది. మద్రాసు ప్లాజాలో సెప్టెంబరు 6 న విడుదలయింది.

సేవ్ జ్ఞానదాస్ కాలేజీలో క్రొత్తగా లెక్చరరుగనే చేరిన విశ్వకుమార్ ఆదర్శవాది, అభ్యుదయవాది. ఇష్టమైనే ఒక నర్తకి విద్యకోసం పరితపిస్తూ ఒక లంజకిణి చిత్రహింసలకు గురికావడాన్ని చూసి సహించలేక అమెను విద్యాసంతురాలిగా చేసేప్రయత్నంలో వుంటాడు. ఇద్దరూ ప్రేమించుకుంటారు. ఆలంకిణి వీరిని విడదీసే ప్రయత్నాలుచేసి విఫలమవుతుంది. పైగా ప్రేమ జ్ఞానదాస్ గారాబు కూతురు రత్న ఇతనిని ప్రేమించి ఆసంగతి చెప్పలేకపోతుంది. చివరకు నర్తకితో సంబంధం అతని ఉద్యోగానికి ప్రమాదం తీస్తుతుంది. అతను ధైర్యంతో వాదించి నిజపెట్టుకుంటాడు. ఆత్మహత్య చేసుకోబోతున్న లక్ష్మిని కాపాడి పెళ్లిచేసుకుంటాడు.

నర్తకి లక్ష్మిగా ప్రేమ్‌బాల అచేటి ఇందులో అమోఘంగా నటించింది. పసందయిన నృత్యాలలో గంభీరమయిన భావ ప్రకటనతో చక్కని ఉచ్చారణతో, ఈమె ప్రేక్షకులను మైమరపించింది. రత్నగా నందా నటన సముచితంగాను హుందాగాను వున్నది. నిర్మల్‌కుమార్‌గా సునీల్‌దత్ ప్రశంసా పాత్రంగా నటించాడు. ఆగా, ఓం ప్రకాశ్ ప్రభృతులు హాస్యం ఆనందించదగినది. రెండుపాటలు విసాంపుగా వున్నాయి.

అలంకార్ చిత్ర విడుదలచేసిన 'నాగదేవత'లో అంజలి.

నితిన్‌బోస్ దర్శకత్వ ప్రతిభ మరోసారి వెల్లడయింది. కథాగమనం కొన్నిచోట్ల నిదుగు కలిగించింది. —డి. కె. ఎం.

పునర్జన్మ

ఆంధ్రప్రదేశ్‌లో విజయవంతముగా ప్రదర్శింపబడుతున్న ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి 'పునర్జన్మ' వెండితెర నవల మా కార్యాలయానికి చేరింది. ఈ వెండితెర నవల లయారు చేయుటలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొనబడింది. చిత్రతారలపై కేంద్రీకరించబడినకథ గనుక దీనిలో (లా చిత్రంలోని) ప్రముఖ నటీనటుల చిత్రములు చూడ ముచ్చటగా లయారు చేయించబడినవి. 1/4 క్రౌను సైజులో 136 పేజీలుగల యీ వెండితెర నవల మూల్యం రు. 1-00 ప్రతులు దొరుకు చోటు మధుబుక్స్, మొగల్‌రాజపురం, విజయవాడ-2. సంకలనం: మన్నెపట్ల నూతి.

జగపతివారి ప్రొడక్షన్ నెం. 3

శ్రీ వి. మధుసూధనరావు దర్శకత్వాన నిర్మాణమవుతున్న జగపతివారి మూడవచిత్రం 10 రీళ్ళు పూర్తయింది. నాగేశ్వరరావు, జోజాదేవి, జగ్గయ్య, రేలంగి, నాగయ్య, కన్నాంబ, గిరిజ నటిస్తున్నారు. గుమ్మడి తదితరులుడు. రచన: ఆత్రేయ, సంగీతం: మహదేవన్, నృత్యం: హీరాలాల్.

ఊడలు పాములుగా మారిన "నాగదేవత" విచిత్రం

అలంకార్ చిత్రవారు సెప్టెంబరు 12 న విడుదలచేసిన "నాగదేవత" చిత్రంలో ఒక నిచిత్రం ప్రేక్షకుల్ని ఆశ్చర్యపరుస్తుంది. నిన్ మహాయుడు హీరోయిన్ 'అంజలి'ని ఒక మర్రిచెట్టుకు కట్టివేసి కథానాయకుని రక వెంట తీసుకుపోతాడు. వెంటనే "నాగదేవత"ను ప్రార్థిస్తుంది అంజలి. క్షణంలో ఆ మర్రిచెట్టు ఊడలన్నీ భయంకరమయిన సర్పాలుగా మారి బుసలుకొట్టుతూ నిన్‌ను అంతు కనుక్కుంటాయి. కథానాయకుని, నాయకిని, రక్షిస్తాయి. త్రాళ్ళను ఆ పాములే విప్పుతాయి అంటేగా! పాములు రకరకాల వాయిద్యాలు మధురంగా వాయించడం, నృత్యాలు—విశేషాలు ఎన్నోవున్న ఈ చిత్రంలో ట్రిక్‌షాట్స్ కొల్లలు, చిత్రానికి మాటలు: మహారథి, పాటలు: వీటూరి, సంగీతం: కోదండపాణి.

నృత్య ప్రదర్శన

హనుమకొండలో గీతాభవన్ నిర్మాణం నుపయోగార్థం శ్రీమతి రాజసులోచన లక్ష్మీబరు 6 న పరంగల్లులో నృత్య ప్రదర్శన ఇస్తుందని గీతా ప్రచారసమితి కార్యదర్శి శ్రీ జి. గంగాధరశాస్త్రి తెలుపుతున్నారు.

శ్రీ బి. విఠలాచార్య

ప్రముఖ దర్శకుడు, నిర్మాత, శ్రీ బి. విఠలాచార్య గత 18 సంవత్సరాలలో తెలుగు, కన్నడ, భాషలలో 30 చిత్రాలు నిర్మించారు. ప్రస్తుతం రెండు రంగుల 'జంటిపోటు' (తెలుగు) నిరుకేసి (కన్నడం)తో నిర్విరామ ఇనుమడించింది.

జిగుసయిన కథ, రసవదగాని కలిగించే సన్నివేశాలు, పుంసుగొప్ప నటులు లేకపోయినా చిత్రం ఎప్పుడు విజయవంతం నుపుతుందని ఆయన విశ్వాసం. దర్శకుడికి ఎగుప్పేక్షనివ్వాలనుకూడా అంటారు. అందుకే ప్రస్తుతం స్వయంగా నిర్మించి దర్శకత్వం వహించాలని నిశ్చయించారు. చిత్రరంగంలో ప్రవేశానికి శ్రీ సుందరలాల్ సహితా ఆయనకు తోడ్పడ్డారు. తొలి చిత్రం 'కన్యాదానం'కు పెట్టుబడి పెట్టారు శ్రీ సహితా. అది బాక్సాఫీస్ అయింది. తరువాత చిత్రాలకు పంపిణీ బాధ్యత తీసుకున్న శ్రీ బి. కామరాజుకు (పూర్ణా పిక్చర్స్) వారు కృతజ్ఞతలెల్లడిస్తూంటారు.

శ్రీ విఠలాచార్య 'గురువును మించిన శిష్యుడు' చిత్రం నిర్మిస్తున్నారు. అక్టోబర్‌లో విడుదలకిస్తారు. సమాంతరంలో మరో తెలుగు చిత్రాన్ని నిర్మించనున్నారు. శ్రీ ఎన్. టి. రామారావు ప్రధానపాత్ర ధరిస్తారు. 1964 లో పూర్తి రంగు చిత్రాన్నికూడా నిర్మించదలిచారు.

ఫిలిం ఎగ్జిబిటర్ల కంబైన్ ప్రస్తుత పరిస్థితులలో పేర్పాటు కావడం

దర్శక-నిర్మాత

ఎంతవరకు ప్రయోజనకరమని ఆయనప్రశ్న? డిస్ట్రిబ్యూటరు చాలా ప్రముఖపాత్ర వహిస్తారని ఆయనకు తగిన రక్షణవుండాలని శ్రీ విఠలాచార్య భావం.

శ్రీ విఠలాచార్య 1920 జనవరి 28 న దక్షిణ కెనరాజిల్లా ఉయిడి గ్రామంలో జన్మించారు. స్వస్థలంలో 8 వ తరగతి దాకా చదివారు. నాటకాలలో మంచి అవకాశాలు చూపేవారు. ఆర్సికెరెలో వ్యాయామ శిక్షణ కేంద్రం ప్రారంభించారు. మంచి వస్తాదుగా స్టంట్‌మాస్టరుగా, పేరుగాంచారు. 1940 లో టూరింగు సినిమా ప్రారంభించారు. అంతకుముందు 1938 లో కల్లుగీత నిరోధ

కుమారి ఇందిర భరతనాట్య ప్రదర్శన

త్యాగరాయనగరంలోని వాణీ మహాలులో సెప్టెంబరు 8 సాయంత్రం కుమారి ఉమ్మెత్తల ఇందిర మనోరంజకమయిన భరతనాట్య ప్రదర్శన ఇచ్చింది. ప్రముఖ సినీనటుడు నిర్మాత అయిన శ్రీ చిత్తూరు వి. నాగయ్య కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు లింగమూర్తి, డి.ఎస్. శాస్త్రి, ప్రభృతిప్రముఖులు, కళాభిమానులు వచ్చారు.

కుమారి ఇందిర శ్రీ కె. ఎన్. దండాయుధపాణిపిళ్ళై శిష్యురాలు. నాట్య కళాలయంలో కొన్నాళ్లు నృత్యం అభ్యసించి బృంద ప్రదర్శనలలో పెక్కుసార్లు పాల్గొనడమేగాక స్వయంగా ఇరవైరోజు అన్నామలై మందిరంలోను, గణేశ్ గానసభలోను ప్రదర్శనలు ఇచ్చి ప్రశంసలు అందుకున్నది. ఈమెకుయస్సు సుమారు 16 సంవత్సరాలు. మద్రాసు ఆంధ్రాబ్యాంకు సబ్-మేనేజరు శ్రీ యు. వై. నారాయణరావుగారి మూడవ కుమార్తె.

ప్రదర్శన పూజతో ప్రారంభించింది. జతి స్వరం, సమయాయి, యాడి పార్తకొండె, ఉదగం, శ్రీ అండాల్ తిరుప్పావై, ముప్పగు వివిధ సమయాలను భావయుక్తంగా అభినయించింది. ఆమె అభినయములకు అనుగుణమయిన గాత్రం, సంగీతం, సమకూర్చబడడంతో ప్రదర్శన రక్తికట్టింది. మంచి చొరవను చురుకుదనాన్ని ప్రదర్శించింది. అయితే నృత్యరీతులు అభినయంలో అవసరమయిన సందర్భంలో ప్రేక్షకులను ఆకర్షించగల చిరునవ్వు వారించడం చాలా ముఖ్యమని, అప్పుడే భావప్రకటనకు పూర్తి న్యాయం చేకూర్చినట్లవుతుందని గుర్తించగలిగితే ఈమె నృత్యం ఇంకా ఎంతయినా రాణించగలదు. శరీరసౌష్ఠవం, పరిపూర్ణత కూడా నర్తకి హావభావ ప్రకటనకు మెరుగులు దిద్దుతుందన్న విషయాన్ని గమనించవలసి వుంటుంది.

ప్రదర్శన ముగింపులో శ్రీ నాగయ్య ఆమెను "ఆశీర్వదిస్తూ ఒక రజత పతకాన్ని బహూకరించారు. త్వరలో సినీ రంగంలో ప్రవేశించి మంచిస్థానం సాంధగలదన్న ఆశను వ్యక్తం చేశారు. యూనస్ ఇంజనీరింగు కంపెనీ కార్యదర్శి శ్రీరామకృష్ణన్ ఒక వెండిప్రెమిదను అందజేశారు. చివరకు శ్రీ లింగమూర్తి ఆమెను అభినందిస్తూ వృద్ధిలోకి రాగలదని ఆశిస్తున్నామన్నారు. మంచి శిక్షణ లో శాస్త్రీయమయిన నాట్యాన్ని ప్రదర్శించడం ముదావహ మన్నారు.

-డి. కె. ఎం.

సత్యాగ్రహంలో జైలుకెళ్ళారు. 1940 లో రెండవసారిపాటు మహాత్మాగాంధి వర్ధంతి బొంబాయిలోని బిర్లాభవన్‌లో వున్నారు. 1942 లో క్విట్ ఇండియా ఉద్యమంలో జైలుకెళ్ళి 1943 జూలైలో విడుదలయారు. 1945 లో మహాత్మా పిక్చర్సును శ్రీ శంకర్ సింగ్‌తో కలిసి ప్రారంభించారు. 1953 వరకు 18 కన్నడ చిత్రాలు తీశారు, జీలానతి ఉదయకుమార్ వంటి ప్రముఖనటులు ఆయన ద్వారానే పరిచయమైనారు. 1953 లో విఠల్ ప్రొడక్షన్సు ప్రారంభించి 8 తెలుగు 4 కన్నడచిత్రాలు నిర్మించారు.

ఆంధ్ర కర్నాటకాలు రెండూ తమ స్వస్థలాలుగానే భావించుకుంటారు. చిత్రాల విజయానికి ఏవో ఫార్ములా లున్నాయంటే నమ్మరు. కథ బిగువు ముఖ్యమంటారు. విషయము మర్యాద ఆయన లక్షణాలు ఎప్పుడూ ఉత్సాహంతో వుంటారు. ఆయనకు అండగా ప్రతిభావంతులయిన రచయిత శ్రీ జి. కృష్ణమూర్తి ఆయన చిత్రాలకే పనిచేస్తూంటారు. (ఒ. వి.)

ఆంధ్ర పత్రిక అభ్యుదయ కళా మండలి సహకారముతో
శ్రీ కృష్ణా టాకీస్ - (మింట్, మద్రాసు) లో
మహాళయ అమావాస్య 17-9-63 తేదీ మంగళవారం ఉ॥10 గం॥కు
విజయా వారి 'మాయాబజార్' (తెలుగు)
తారాగణం: ఎన్. టి రామారావు, ఎ. నాగేశ్వరరావు, రేలంగి, ఎస్. వి. రంగారావు, గుమ్మడి, సావిత్రి, సూర్యకాంతం మొదలగువారు.

ఋతుక్రమం ఆలస్యమైతే?
విచారపడవద్దు ప్రఖ్యాతగాంచిన "దేవిపిల్సు" వాడండి
ఫుల్‌క్రికోర్సు ప్యాకెట్టు 28 మాత్రలు రె॥ 5॥ సగం కోర్సు ప్యాకెట్టు 14 మాత్రలు రె॥ 3-00
దేవి పిల్సు ముఖ్యంగా అలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధితోకూడిన, లేక ఆగిపోయినబహిష్టును దేవిపిల్సు బాగుగ సుఖమిచ్చును
1 అత్యసందర్భములలోను శీఘ్రముగాను, దోషములు గానను పనిచేయును.
2 పక్షితరువాతను అస్వస్థతగాకు ఎటువంటి నష్టములేదు
MANUFACTURERS SEENU & CO., MADRAS-21
DEVI AGENCIES, MADRAS-21
స్టాకిస్టులు: మెసర్స్ ధరంవీర్ & కంపెనీ, ముద్దనూరువారి పిడి, గాంధీనగర్, విజయవాడ-3

రేటు కంట్రాక్టుమీద వరుసగ ఆరవ సంవత్సరము
రైతులకు, పంచాయత్ సమితులకు, తదితరులకు సలహా
శ్రేష్ఠమైనవాటినే ఎన్నుకోండి
(స్ప్రేయర్లు, డస్టర్లు వగైరా)
మీరు ఖరీదు పూర్తిగాగాని, 75% గాని చెల్లిస్తున్నారు. కాబట్టి మిక్కిలి శ్రేష్ఠమైన వాటినే ఎన్నుకోడానికి తక్కువ ప్రమాణంగలవాటిని తిరస్కరించడానికి మీకు హక్కు కలదు.
MARUT FASLI GATOR MARUTI Foot Sprayer ASPEE Power Sprayer ASPEE Power Duster
మీరే నిర్ణయించండి
గత అనుభవాన్నిబట్టి, స్ప్రేరు భాగాలు త్వరగాను, రూడిగాను సన్నయిలు కావడం, సర్వీస్ సౌకర్యాలు, పరికరాలు వెంటనే సన్నయిలు కావడం మొదలైన అంశాలదృష్ట్యా ఏవి శ్రేష్ఠమైనవో మీరే నిర్ణయించుకొనండి.
'మారుత్' 'ఫస్లి' 'గేటార్' 'మారుతి' 'ఆస్పి' నాన్‌శాక్ డస్టర్ రాకింగ్ ఫుట్ పవర్ స్ప్రేయర్ స్ప్రేయర్ స్ప్రేయర్ స్ప్రేయర్ అండ్ డస్టర్
గత సంవత్సరంవలనే ఈయేడుకూడ పైవాటిని ఆంధ్ర గవర్నమెంటు రేటు కంట్రాక్టులో చేర్చి వున్నారు.
మీకు శ్రేష్ఠమైనవి కావాలంటే వీటినే తీసుకొనండి.
ఆంధ్రలో 50,000 పైగా పరికరములు పనిచేస్తున్నవి!
తయారుచేసినవారు:
అమెరికన్ స్ప్రింగ్ అండ్ పెస్టిసైడ్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి.
ఆంధ్రలో ఏజంట్లు:
శ్రీ రామా కార్పొరేషన్
పి. బి. నెం. 31, రాజమండ్రి. ఫోన్: 9.
పి. బి. నెం. 303. విజయవాడ-2. ఫోన్: 598.
suvarna

CALCUTTA ELECTRIC LAMP WORKS LTD., CALCUTTA-I.

సంపూర్ణ రామేశ్వర యాత్ర
వివరాలకు: సీతారామ యాత్రా స్పెషల్ తిరుపతి, చిత్తూరు జిల్లా

సాహినీస్-(మద్రాస్) ఫోన్: 41310
రాజకుమారి థియేటర్
పాండిబజార్, టి. నగర్, మద్రాసు-17.
ఆదివారము 15-9-63 మ॥12 గం॥లకు
తగ్గింపు రేట్లలో
దొంగల్లో దొర (తెలుగు)
ఎ. నాగేశ్వరరావు, ఆర్. నాగేశ్వరరావు, జమున, జి. వరలక్ష్మి.



Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad: 42703.